నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం డిసెంబర్ 10, 2024
www.navatelangana.com



అయ్యప్ప శరణు ఘోషలతో పంబారట్టు ఉత్సవం

నవతెలంగాణ-నర్సంపేట

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప పంబారట్టు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ సారధ్యంలో ప్రధాన అర్చకులు వెంకటేష్ శర్మ ఆధ్వర్యంలో సాంప్రదాయ మంత్రోచ్ఛరణ నడుమ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పంబారట్టు విరాళ ధాత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయ్యప్ప స్వాములతో కలిసి దేవాలయం నుంచి అయ్యప్ప విగ్రహాన్ని పెద్ది తలపాగాపై నుంచి రథం వద్దకు తీసుకొచ్చారు. అయ్యప్ప స్వాములు అక్కడి నుంచి పలు నృత్య నాట్యాలు, వాయిద్యాలతో ఊరేగింపుగా ప్రధాన రహదారి నుంచి మాధన్నపేట పెద్ద చెరువు వద్దకు చేరుకున్నారు. వేలాది మంది అయ్యప్ప స్వాములు, సాధారణ భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. చెరువులో అయ్యప్ప స్వామి జలక్రీడలు పూజలతో పంబారట్టు ఉత్సవాల తదిపరి చెరువు కట్టపై సామూహిక సంపక్తి భోజన కార్యక్రమం చేపట్టారు.

భక్తులు సమర్పించిన గోవులు కోతకు పోవడం దారుణం..

గోశాల పేరుతో ఘరానా మోసం

60 గోవులలో 11 మిగిలాయి మిగతావి..

బీఆర్ఎస్ మండల నాయకులు



నవతెలంగాణ - గీసుగొండ

గోశాల పేరుతో భక్తులు సమర్పించినటువంటి గోవులను తీసుకొచ్చి కోతకు అమ్మడంలో అధికారులు నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందని, ఇలాంటి దారుణమైన ఘాతుకానికి పాల్పడిన సదరు మదాసి రాంబాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా, ఎమ్మెల్యే రివూరిలను బీఆర్ఎస్ మండల నాయకులు మురళి, ప్రకాశ్, వేణుగోపాల్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. గీసుకొండ మండలంలోని కోనయమాకులలోని పీడీఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి రైతుకు రెండు గోవులు మాత్రమే ఇస్తామని, 60 గోవులు ఇచ్చామనేది అవాస్తవమని అలాంటి దుష్ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి బెదిరించడం హితవు కాదన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మంత్రి వేములవాడ రాజన్న గోవుల విషయంలో ఎలాంటి తప్పు జరగలేదనడం సబబు కాదన్నారు. ఒక వ్యక్తికి 60 గోవులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. 60 గోవులలో ఇప్పుడు 11 గోవులు మాత్రమే ఉన్నాయన్నారు.. మిగతా 49 గోవులు ఎటుపోయాయో సొసైటీ నిజానిజాలపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. లేనిఎడల బీఆర్ఎస్ పార్టీ తరపున భారీ ఎత్తున రాస్తారోకోలు, ధర్నాలు చేపడతామమన్నారు. ఈకార్యక్రమంలో కొలుపుల కట్టయ్య, శిరీసే శ్రీకాంత్, కోట ప్రమోద్, ముంత రాజయ్య, కాయిత ప్రసాద్, గుర్రం రఘు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల యాప్ నిర్వహణకు సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ - పర్వతగిరి



ఇందిరమ్మ ఇండ్ల యాప్ నిర్వహణలో యాప్ సౌకర్యాలు కల్పించాలని అని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా పంచాయతి అధికారిని సోమవారం జిల్లా తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ అధ్యక్షుడు గుగులోత్ యాకుబ్ నాయక్, కార్యదర్శి దయ్యాల సదానందం, టీపీ ఎస్‌సీఎఫ్ అసోసియేట్ అధ్యక్షులు కల్లెపు సదానందం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ విషయంలో లోటుపాట్లు సాధారణ సెలవు రోజుల్లో యాప్ నిర్వహణ విషయంలో వెసులుబాటు కల్పించాలని కోరారు. అలాగే యాప్ నిర్వహణకు అవసరమైన ట్యాబ్‌లు మంజూరు చేయాలని, యాప్ విషయంలో టార్గెట్లు విధించకూడదని, పంచాయతీ సెక్రటరీల పని భారాన్ని తగ్గించాలని వరంగల్ జిల్లా పంచాయతీ సెక్రటరీల ఫోరం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పోలు రాజేంద్రప్రసాద్, కోశాధికారి ఆకుల పృథ్వీరాజ్ , వైస్ ప్రెసిడెంట్ పసునూరి కళ్యాణి, వైస్ ప్రెసిడెంట్ ఎస్‌కే. హుస్సేన్, టీఎన్‌జీవో వర్ధన్నపేట తాలూకా అధ్యక్షులు గునిగంటి దేవేందర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

గొల్లకురుమల సమస్యలు పరిష్కరించాలి

అడిషనల్ కలెక్టర్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారికి వినతి పత్రం

నవతెలంగాణ-వరంగల్

గొల్లకురుమల సమస్యలు పరిష్కరించాలని, డిసెంబర్ 12న ఇందిరాపార్క్ దగ్గర నిర్వహించే ధర్నాకు గొల్లకురుమలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ గొల్ల కురుమలకు పిలుపునిచ్చారు. సోమవారం రోజున వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారికి బాలకృష్ణకు పలు డిమాండ్లతో వినతి పత్రం అందించారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్లకురుమల ఖాతాల్లోకి రూ.రెండు లక్షల ం నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఎద్దేవా చేశారు. ఎన్నికల సందర్భంలో గొల్లకురుమల ఓట్లను ఉపయోగించుకోవడం కోసమేనా మీ హామీ అని మండిపడ్డారు. రాష్ట్రంలో, జిల్లాలో గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తదనే ఆశతో డీడీలు కట్టి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీడీలు కట్టిన వారికి గొర్రెల పంపిణీలో భాగంగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి రాగానే డీడీలను వాపస్ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. డిసెంబర్ 12న ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నాకు గొల్లకురుమలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా అధ్యక్షులు నగర బోయిన సారంగం, జిల్లా కమిటీ సభ్యులు ఆబర్ల రాజు, జక్క రవి, తోట కుమార్, జక్క వెంకటేశ్వర్లు, కుక్కల సతీష్, పులిపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మేకల కరుణాకర్‌కు డాక్టర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు ప్రధానం..

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా దేశాయిపేటకు చెందిన మేకల కరుణాకర్‌కు ఢిల్లీలో జరిగిన 40వ జాతీయ దళిత సాహిత్య అకాడమీ వార్షికోత్సవం పురస్కరించుకొని దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు ఎస్.సుమనాచార్, దక్షిణ రాష్ట్రాల ఇన్‌ఛార్జ్ జితేందర్‌ల చేతుల మీదుగా బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా నుండి అవార్డు మేకల కరుణాకర్‌కు దక్కడం గర్వకారణమన్నారు. అనంతరం మేకల కరుణాకర్ మాట్లాడుతూ అవార్డు భవన నిర్మాణ కార్మికులకు చేస్తున్న సేవలను గుర్తించి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ అవార్డుతో సేవా కార్యక్రమాలు చేయుటలో మరింత ముందుకు వెళ్తానన్నారు.

సమస్యల పరిష్కారంపై అధికారులు చొరవ చూపాలి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

ప్రజావాణికి బారులు తీరిన బాధితులు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి తమ సమస్యలు పరిష్కరించడం కోసం బల్దియా కమిషనర్‌కు విన్నవించేందుకు బారులు తీరుతున్నారు. పలుమార్లు విన్నవించిన సమస్యలు పరిష్కారం కావట్లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేసున్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా పోయేసరికి వచ్చిన వినతిదారులే వస్తున్నారు. తమ సమస్యలు పరిష్కారం కావట్లేదని, కమిషనర్ దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లినా అప్పటికప్పుడు సంబంధిత అధికారులకు పరిష్కరించాలని చెప్పినప్పటికీ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా ఉంటున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలు పరిష్క రించాలని వినతిదారులు కోరుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు చొరవ చూపాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీవాకడే అన్నారు. సోమవారం



గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరిం చిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈసందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజినీరింగ్-21,హెల్త్, సానిటేషన్-8, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)-2, టౌన్ ప్లానింగ్-42, మంచినీటి సరఫరా-5, సాధారణ విభాగం-5, హార్టికల్చర్-1, మొత్తం 84 వినతులను లను స్వీకరించారు. ఈకార్యక్రమంలోఅదనపు కమిషనర్ జోనా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర,



సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, హెచ్ఓ రమేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్‌ఛార్జ్ సీపీ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్‌లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, ఎంహెచ్ఓ డా.రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో.. ప్రజావాణి.. 104 వినతులు

వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వ హించిన ప్రజావాణిలో మొత్తం 104 వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డీఆర్‌వో విజయలక్ష్మి వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణిలు, డీఆర్‌డీవో కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి పాల్గొని ప్రజల సమస్యలపైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలపై 53 దరఖాస్తులు రాగా, మిగతా శాఖల వారీగా డీఆర్‌డీవో-2, జీడబ్ల్యూ ఎం సీ-1, సివిల్‌సప్లై-7, పోలీస్ డిపార్టుమెంట్-1, డీఎంఅండ్‌హెచ్‌వో-3, డీ డబ్ల్యూ-1, రీజినల్ కోఆర్డినేటర్ టీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్-2, జిల్లా వ్యవసాయ శాఖ-7, జిల్లా పంచాయతీరాజ్-3 జిల్లా విద్యాశాఖ అధికారి-4, జిల్లా ఉపాధి కల్పన శాఖ-3, జిల్లా పశుసంవర్ధక శాఖ-1, ఇరిగేషన్-3, జడ్పీ సీఈవో-5, ఎల్డీఎం-2, డీటీడబ్ల్యూఓ-1, ఆర్‌టీఏ-3 శాఖలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధా, డీసీవో నీరజ, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, కలెక్టరేట్ సూపరిండెంట్ విశ్వప్రసాద్, విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అలంఖానిపేట రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలి

కలెక్టరేట్‌కు తరలిన 40 మంది రైతులు

నవతెలంగాణ-నెక్కొండ

అర్హతలన్ని ఉన్నప్పటికి రైతులందరికి రుణమాఫీ వర్తింపు కాలేదని, తమ పంట రుణాలకు రుణమాఫీ వర్తింపజేయాలని మండలంలోని అలంఖానిపేట రైతులు వరంగల్ కలెక్టరేట్‌కు సోమవారం తరలివెళ్లారు. నెక్కొండ మండలం అలంఖానిపేటలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు పరిధిలోని గ్రామాల రైతులు ఐవోబీ బ్యాంకులో పంట రుణాలు తీసుకున్నప్పటికి ఆబ్యాంకు పరిధిలోని రైతులకు రుణమాఫీ వర్తించలేదని ఆవేదనతో కలెక్టరేట్‌కు 40మంది రైతులు వాహనాల్లో తరలివెళ్లారు.



బ్యాంకు పరిధిలోని అలంఖానిపేట, తోపనపల్లి, బొల్లికొండ, పెద్దకొర్పోలు, రెడ్యానాయక్, వెంకటతండాల్లోని రైతులు సుమారుగా 900 మంది ఖాతాదారులకు రుణమాఫీ వర్తించలేదని, తక్షణమే రైతులకు రుణమాఫీ అయ్యేవిధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మాజీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, రైతులు డిమాండ్ చేశారు. రైతులు సముద్రాల మురళి, అనిల్, మల్లికార్జున్, నాగభూషణం, సతీష్, సుజాత, కుమారస్వామి, సురేష్, రాజేశ్వర్, వెంకటేశ్వర్లు, వీరేశ్ తదితరులు మాట్లాడుతూ అన్ని అర్హతలున్నప్పటికి బ్యాంకు నుండి ప్రభుత్వానికి రైతు రుణాలపై నివేదికలు అందకపోవడంతో రుణమాఫీ కాకుండా నష్టపో యామన్నారు. బ్యాంకు చుట్టూ, అధికారులకు సమస్య తీవ్రతను తెలియజేసినప్పటికి పరిష్కారం కావడం లేదన్నారు. కలెక్టర్ ప్రత్యేకచొరవ తీసుకుని ఐవోబీ బ్యాంకు పరిధిలోని రైతులకు రుణమాఫీ సమస్యను పరిష్కరించాలని రైతులు కోరారు.

వంద శాతం లక్ష్యంగా పన్నుల సేకరణ

అధికారుల సమీక్షలో మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

పన్నుల సేకరణలో వేగంపెంచి 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని మేయర్ గుండు సుధారాణి రెవెన్యూ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో కమిషనర్ అశ్వినీ తానాజీ వాకాడేతో కలసి సర్కిళ్ల వారిగా ఆస్తి, నల్లా, ట్రేడ్ లైసెన్స్ పన్నుల సేకరణ, ఎల్ఆర్ఎస్, దస్త్రాల పరిష్కరణ, భువన్, మ్యుటేషన్, తదితర అంశాలలపై పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్, పన్నుల విభాగం అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.113 కోట్ల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం రూ. 40 కోట్లు వసూలు చేశారని, మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక బద్దంగా సమష్టిగా కృషి చేయాలన్నారు. ఆస్తి పన్నుతో పాటు వాటర్ టాక్స్‌పై శ్రద్ధ వహించాలన్నారు. వార్డ్ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ల వారిగా రోజువారీ పన్నుల సేకరణ లక్ష్యాన్ని విధించడం జరిగిందని, పక్షం రోజుల్లో పన్నుల వసూళ్లలో 60 శాతం పురోగతి సాధిం చని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. రెవెన్యూ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పన్ను సేకరించేలా ప్రతి రోజు రెవెన్యూ



ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈసమీక్షలో ఆదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఇన్‌ఛార్జ సీపీ రవీంద్ర, ఉప కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, ప్రసన్నారాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలి..

స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ



నవతెలంగాణ-చెన్నారావుపేట

విద్యార్థులు భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ అన్నారు. సోమవారం తెలంగాణ బయలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హైస్కూల్‌లో మండల స్థాయి బయోలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన బయలాజికల్ టాలెంట్ టెస్ట్‌లో ఉప్పరపల్లి పదవతరగతి విద్యార్థి కల్లెపు శ్రీజ ప్రథమ స్థానాన్ని, కల్లెపు సాత్విక్ ద్వితీయ స్థానాన్ని పొందారు. ఈసందర్భంగా హెచ్ఎం పాపమ్మ మాట్లాడుతూ విద్యార్థులు టాలెంట్ టెస్టులలో పాల్గొని, తమ విజ్ఞానాన్ని పెంపొందించుకొని, భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. ఉప్పరపల్లి విద్యార్థులు ఈనెల 18న వరంగల్‌లో నిర్వహించే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యారని తెలిపారు. ఈకార్యక్రమంలో రాగి, శశిధర్, గజవెల్లి సుందర్, చిప్ప పరమేశ్వర్, కిషోర్ రవి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ గుడి మరమ్మతులపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్తా

నవతెలంగాణ - పర్వతగిరి



మండలంలోని రోల్లోకల్, నారాయణపురం గ్రామాలకు చెందిన పోచమ్మ గుడి మరమ్మత్తు కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లి అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. రెండు గ్రామాలకు సంబంధించిన పోచమ్మ గుడిని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గుడి మరమ్మత్తుల కోసం స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకువెళ్లి గుడికి కావలసిన రోడ్డు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసేందుకు నా వంతుగా సాయం చేస్తానని శ్రీనివాస్‌నాయక్ అన్నారు. ఈకార్యక్రమంలో రెండు గ్రామాలకుల పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి...

మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు వికాస్ గౌడ్..

నవతెలంగాణ - చెన్నారావుపేట



పంచాయితీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు వికాస్ అన్నారు. సోమవారం టీపీ ఎస్ఎఫ్ రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు పంచాయితీ కార్యదర్శులు ఎంపిడిఓకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గౌడిశాల వికాస్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే నుండి మినహాయింపు చేయాలన్నారు. పంచాయితీ కార్యదర్శుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినప్పటికీ పంచాయితీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారం చేసే విధంగా ప్రయత్నం చేయకపోవడం శోచనీయమన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బాధావత్ నిట్టు, ఉపాధ్యక్షురాలు ప్రమీల, గౌరవ అధ్యక్షుడు చేరాలు, కార్యవర్గ సభ్యులు అవినాష్, శ్యామ్, శ్యాంప్రసాద్, రంజిత్ కుమార్, వీరన్న, రవి, నరసింహారావులు, శ్రీనాథ్, మమత, జ్యోతి అనిత ఉష, స్వరాజ్యంలు పాల్గొన్నారు.

సీఎం మండల స్థాయి పోటీలపై సమీక్ష

నవతెలంగాణ - పర్వతగిరి



మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం సీఎం కప్ మండల స్థాయి పోటీల నిర్వహణపై స్థానిక ఎంపీడీవో శంకర్ నాయక్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి సమీక్ష నిర్వహించారు. సీఎం కప్ పోటీల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్ పోటీలు షెడ్యూల్ ప్రకారం మండల స్థాయిలో డిసెంబర్ 10 నుండి 12 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు, టీం లకు మండల స్థాయిలో మంగళవారం నుండి పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. మంగళవారం ఉదయం 10.30 గంటలకు పర్వతగిరి మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ లో అథ్లెటిక్స్, ఫుట్ బాల్, కబడ్డీ, ఖ ఖో, వాలీబాల్, యోగా తదితర ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పోటీలను పూర్తి స్థాయిలో విజయవంతం చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని వారికి సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, కార్యాలయ సూపరింటెండెంట్ రూపేష్, మండల విద్యాశాఖ అధికారి జి.లింగారెడ్డి, పీడీ లు, పీఈటీలు, పంచాయతీకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించి పని భారం తగ్గించాలి

ఎంపీడీవో, ఎంపీఓలకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-ఖానాపురం



తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతోపాటు ప్రభుత్వం కార్యదర్శులపై మోపుతున్న పని భారాన్ని తగ్గించాలని రాష్ట్ర పంచాయతీ కార్యదర్శులు ఫోరం సూచన మేరకు మండలంలో పనిచేస్తున్న కార్యదర్శులు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఈగల భారతి, ఎంపీఓ సునీల్‌రాజులకు సోమవారం వినతిపత్రం అందించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు సర్వేలు చేపట్టామని దానిలో ముఖ్యంగా ప్రజాపాలన, మిషన్ భగీరథ ఇంటింటి కి నల్ల కలెక్షన్, సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణనసర్వేలో ముఖ్యపాత్ర పోషించి విజయవంతం చేశామన్నారు. ఇతర శాఖలకు సంబంధించిన సర్వేలు సైతం గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులతో పూర్తి చేపించారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల జాబ్ చార్ట్ ప్రకారం గ్రామపంచాయతీలో సక్రమంగా విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా గ్రామాలకు నిధులు మంజూరు కాకపోయినా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా గ్రామపంచాయతీలో విధులు నిర్వర్తిస్తున్నామన్నారు. కాగా కొత్త ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ పథకంలో నిరుపేదలకు ఇండ్లు నిర్మించడానికి ప్రత్యేక సర్వే చేపట్టారు. అట్టి సర్వేను పూర్తి చేయుటకు కార్యదర్శులకు తగినంత సమయం కేటాయించడంతోపాటు వారికి రక్షణ కూడా కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. పనులు మాత్రమే చూడకుండా ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల కృషిని కూడా గుర్తించి వారికి ప్రమోషన్లతో పాటు పలు డిమాండ్లను పరిష్కరించాలని లేఖలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు దోమల రజిత, సట్ల సుప్రజ, నరహరి అనిత, స్రవంతి, శ్యామల, మాలతి, యుగేందర్, సుధాకర్, బాలు, వరుణ్, సురేష్, హుస్సేన్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోవర్ధన్ నియామకం..

నవతెలంగాణ-కాశిబుగ్గ



తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యని ర్వాహక అధ్యక్షునిగా ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన ప్రతాపగిరి గోవర్ధన్ నియమితులయ్యారు. ఈమే రకు సోమవారం గోవర్ధన్‌కు బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్ నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బీసీలను చైతన్య పరుస్తూ వారి హక్కుల సాధన కోసం గోవర్ధన్ చేస్తున్న కృషిని గుర్తించి పదవీ అప్పగించడం జరిగిందన్నారు. గోవర్ధన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించిన ప్రతాపగిరి విజయ్‌కుమార్, ఆకారపు మోహన్, యాదగిరిగౌడ్, తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎంఎంనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎస్ఎస్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం 37వ డివిజన్ పరిధిలోని ఎంఎంనగర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రైవేట్ హాస్పిటల్ అయిన ఎస్ఎస్ఆర్ పేదలు ఎక్కువగా నివసించే ఎంఎం నగర్ లాంటి ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం వల్ల పేదలకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సింగారపు ఏలియా స్థానికులు జగన్, రాజు, రవి, సంతోష్, సంధ్య, రామ, సాంబయ్య, సాంబరాజు, తదిత రులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దాలి

- ఎల్కతుర్తి సీఐ పులి రమేష్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



డ్రగ్స్‌రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలని ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ అన్నారు. తమవంతు ప్రమత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై గోదరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి బస్టాండ్‌లో సోమవారం కాలేజీ విద్యార్థులకు, మత్తుపదార్థాలతో వచ్చే అనర్థాలపై విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై సీఐ పులి రమేష్ మాట్లాడుతూ డ్రగ్స్ సమాజానికి పట్టిన చీడపురుగుఅని, దానిని ఆదిలోనే నిర్మూలించాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. మత్తుకు బానిసై ఎంతోమంది యువత, విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు మత్తు,మద్యం తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగించినట్లు, విక్రయించినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. తల్లిదండ్రులు విద్యార్థులను ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బుచ్చి లింగం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దగ్ధమైన ఏడీఎంఎస్ ఎలక్ట్రిక్ స్కూటీ

నవతెలంగాణ-భీమదేవరపల్లి



చార్జింగ్ పెట్టగా ఏడీఎంఎస్ ఎలక్ట్రిక్ స్కూటీ పేలి పూర్తిగా దగ్ధమైంది. మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన కాశిరెడ్డి ఆదిరెడ్డి ఏడీఎంఎస్ కంపెనీకి చెందిన ఎలక్ట్రిక్ స్కూటీ మోటర్ సైకిల్‌ను కొద్ది రోజుల కిందట కొనుగోలు చేశారు. రోజువారి లాగా ఇంటి ముందట చార్జింగ్ పెట్టగా పేలి పూర్తిగా దగ్ధమైంది. ఇంటి ముందట పేలడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్కూటీ కొనుగోలు చేసినప్పుడు లిథియంతో చేసిన బ్యాటరీ అని, ఎలాంటి ముప్పు ఉండదని నిర్వాహకులు చెప్పినట్లు బాధితుడు ఆదిరెడ్డి తెలిపారు. ఏడీఎంఎస్ బైకులను చైన్‌సిస్టంగా ఏర్పడి అమ్మకాలు కొనసాగించడం మోసపూరితమన్నారు. ప్రజలు మోసపూరిత మాటలు నమ్మవద్దని తెలిపారు.

చదువే అన్నింటికీ మూలం

నవతెలంగాణ-హసన్‌పర్తి

చదువే అన్నింటికీ మూలం అని, చదువుకున్న వ్యక్తికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని లయన్స్ క్లబ్ చైర్మన్ శ్రీవాణి అన్నారు. సోమవారం మండలం మడిపల్లి గ్రామ జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆల్‌ఇన్‌వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీవాణి మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను ఉపయోగించుకొని మంచి మార్కులు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ హనుమకొండ జిల్లా చైర్మన్ హరికిషన్‌రెడ్డి, హెచ్‌ఎం శ్రీదేవి, మాజీసర్పంచ్ చిర్ర సుమలత, చిర్ర విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకోసం హన్మకొండ జిల్లా కేంద్రంలో ఏకశిలా పార్క్ వద్ద వరంగల్ హన్మకొండ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సయుక్త రిలే నిరహార దీక్ష శిబిరంలో టీపీటీఎఫ్ మాజీ రాష్ట్రకార్యదర్శి కడారి భోగేశ్వర్, వరంగల్ జిల్లాఅధ్యక్షుడు యు.అశోక్‌లు సంఘీభావంగా హాజరై మాట్లాడుతూ ఈనెల 10 నుండి చేపట్టబోతున్న నిరవధిక సమ్మెకు టీపీటీఎఫ్ సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బెల్లంకొండ పూర్ణచందర్, పూజారిమనోజ్ పాల్గొన్నారు.

అక్రమ శాంపిల్స్ మందుల స్వాధీనం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రోగులకు ఉచితంగా పంపిణీ చేయాల్సిన ఫిజీషియన్ శాంపిల్స్ మందులను నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా విక్రయిస్తున్న మెడికల్ షాపును సీజ్‌చేసి మందులను హనుమకొండ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు స్వాధీన పరుచుకున్నారు. వివరాల్లోకి వెళితే వేలేరు మండల కేంద్రంలోని క్రాంతి మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ పైన శనివారం సాయంత్రం హనుమకొండ డ్రగ్ ఇన్స్పెక్టర్ జన్ను కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు ఆకస్మికతనిఖీలు చేశారు. ఈ దాడుల్లో మెడికల్ స్టోర్‌లో అక్రమంగా నిల్వఉంచి అమ్ముతున్న రూ.1లక్ష రూపాయల విలువైనఫిజీషియన్ శాంపిల్స్ మందులను స్వాధీనపరుచుకున్నారు. రోగులకు ఉచితంగా ఇవ్వాల్సి ఉంటుంది వీటిని అమ్మడం నిబంధన ప్రకారం నిషేధం ఉంది. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డీజీ కమలూ హసన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించి 65రకాల ఈ ఫిజిషన్స్ శాంపిల్స్ తో పాటు మరికొన్ని కాలంచెల్లిన మందులను సైతం స్వాధీనం చేసుకుని మెడికల్ షాప్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుతెలిపారు.

హనుమకొండ పట్టణంలోనూ పలు ఆస్పత్రుల్లోని మెడికల్ షాపుల్లో ఈ రకంగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా అమ్మకాలు కొనసాగుతున్నాయని వాటిపైన డ్రగ్‌కంట్రోల్ అధికారులు దృష్టిసారించి తగినచర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవు

- మడికొండ పోలీస్ ఇన్‌స్పెక్టర్ మల్యాల కిషన్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



హోటల్, బార్‌షాపుల యజమానులు సమయపాలన పాటించి నిబంధనల మేరకు రాత్రి10.30 గంటల వరకే మూసివేయాలని మడికొండ ఎస్‌హెచ్‌ఓ మల్యాల కిషన్ పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం మడికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హోటళ్లు,బార్,రెస్టారెంట్ యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి 10.30 గంటల్లోపు హోటళ్లు, బార్, రెస్టారెంట్‌లను మూసివేయాలని సూచించారు. నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

పట్టణ ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ డీహెచ్‌ఎంవో డాక్టర్ అప్పయ్య సోమవారం పెద్దమ్మ గడ్డలోని పట్టణఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూపీహెచ్సీ ఓపీ, ఫార్మసీ, ల్యాబ్లను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేయాలన్నారు. క్యాన్సర్ పట్ల అవగాహన కలిగించి స్క్రీనింగ్ నిర్వహించాలన్నారు.

నేటి నుండి మండల స్థాయి సీఎంకప్ పోటీలు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం నుండి సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఫణీచంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10న వాలీబాల్, కబడ్డీ, యోగ పోటీలు, 11న లాంగ్ జంప్ పోటీలు నిర్వహిస్తామని ఎంపీడీవో తెలిపారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-సుబేదారి



వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీల సత్వర పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 88 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిఆర్డీవో మేన శ్రీను, హన్మకొండ, పరకాల ఆర్డీఓ లు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ ఇతర జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో 'అవినాష్' కళాశాల చెలగాటం



- కొత్త దందాకు తెరలేపిన ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు
- కేయూలో అనుమతి లేకుండానే నడుస్తున్న డిగ్రీ కాలేజీ
- అనుమతి లేకున్నా యథేచ్ఛగా అడ్మిషన్లు
- సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమైనా రాని హాల్ టికెట్లు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు కొత్త దందాకు తెరలేపాయి. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తామని. మీ పిల్లల బంగారు భవిష్యత్‌కు బాటలువేస్తామని నమ్మబలికి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులను నట్టేట ముంచుతున్నారు. యూనివర్సిటీ, ప్రభుత్వ అనుమతులు ఏమీ లేకుండానే కార్పొరేట్ స్థాయిలో విద్యా సంస్థలను ఏర్పాటుచేసి అక్రమంగా అడ్మిషన్లు తీసుకుంటున్నారు. తీరాపరీక్షల సమయానికి ఏదో ఒక కాలేజీ నుంచి హాల్ టికెట్లు ఇచ్చి పరీక్షలు రాయిస్తూ విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు కొత్త దందాకు తెరలేపాయి. కార్పొరేట్ కాలేజీల పేరుతో విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

హనుమకొండలోని 'అవినాష్' కళాశాల యాజమాన్యం ఎలాంటి ప్రభుత్వ, యూనివర్సిటీ అనుమతులు లేకుండానే అడ్మిషన్లు తీసుకుని విద్యార్థుల జీవితాలతోచెలగాట మాడుతోంది.

'అవినాష్' కాలేజీలో అక్రమంగా అడ్మిషన్లు ...

హనుమకొండలో ఎంతో హంగు ఆర్భాటంగా ఏర్పాటు చేసిన అవినాష్ కార్పొరేట్ కాలేజీకి యూనివర్సిటీ నుంచి ఎలాంటి అనుమతులు పొందలేదు. కానీ యాజమాన్యం మాత్రం అనుమతులు లేకుండా అడ్మిషన్లు తీసుకున్నారు. ఆ తర్వాత అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి గత సెప్టెంబర్‌లో అనుమతులు వచ్చాయి. ఆ అనుమతి పత్రాలను జత చేస్తూ కాకతీయ యూనివర్సిటీలో కాలేజీలో అడ్మిషన్లు తీసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే యూనివర్సిటీ ఈ సంవత్సరం దరఖాస్తు చేసుకుంటే వచ్చే అకాడమిక్ ఈయర్‌లో అడ్మిషన్లు పొందేందుకు అనుమతులు ఇచ్చే అవకాశం ఉంటుందని యూనివర్సిటీ అధికారులు అంటున్నారు. ఎట్టకేలకు విద్యార్థులకు హాల్ టికెట్లు పరీక్షా ఇంకా గంటకు ప్రారంభమవుతుందనగాకేయూ అధికారులు కోర్టు డైరెక్షన్ తో విద్యార్థులకు హాల్ టికెట్లు ఇచ్చారు.

అవినాష్ కాలేజీకి ఎలాంటి అనుమతి లేదు : కేయూ రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి



అవినాష్ కళాశాల యాజమాన్యం అక్రమంగా హనుమకొండలో నడిపిస్తున్నారు. ఆ యాజమాన్యం గతంలో భద్రుకా కళాశాల పేరుతో అనుమతి తీసుకున్నారు. కానీ ఆ కాలేజీని రద్దు చేసుకుని అవినాష్ కాలేజీగా మార్చాలని ఈ మధ్య కాలంలో యూనివర్శిటీకి దరఖాస్తు చేసుకున్నారు. కానీ అంతకు ముందు ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా విద్యార్థుల అడ్మిషన్లు తీసుకుని అవినాష్ కాలేజీని నడుపుతున్నారు. భద్రుకా కళాశాలకు అనుమతి ఒకచోట ఇస్తే అవినాష్ కాలేజీని మరో చోట నడుపుతున్నారు.

విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే దరఖాస్తు చేసుకోవాలే.. కానీ విద్యాసంవత్సరం ప్రారంభమయ్యాక కొద్ది రోజులకు దరఖాస్తు చేసుకోవడం వల్ల వచ్చే విద్యా సంవత్సరంలో అనుమతులు ఇస్తామని చెప్పాం. కానీ కోర్టు ఆదేశాలతో విద్యార్థుల జీవితాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతానికి హాల్‌టికెట్‌లు ఇచ్చి విద్యార్థులను పరీక్షలు రాయిస్తున్నాం. దీనిపై కోర్టులో కౌంటర్ దాఖలు చే స్తాం. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

అనుమతులేని కాలేజీలను వెంటనే రద్దుచేయాలి : మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి



విద్యార్థుల జీవితాలతో అధికారులు, అవినాష్ కామర్స్ కళాశాల యాజమాన్యం నాశనం చేయవద్దని విద్యార్థి సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు కళాశాలకు పరిమిషన్ లేకుండా అధికారులు ఎలా నడిపిస్తారని ప్రశ్నించారు.

కాకతీయ యూనివర్శిటీ అధికారులు, కళాశాల యాజమాన్యం వల్ల నిర్లక్ష్యంతో కోర్టుకు వెళ్లి హాల్ టికెట్ తీసుకరావడం విద్యావ్యవస్థకై మాయని మచ్చలాంటిది.

ప్రభుత్వాలు మారినా అపరిష్కృతంగానే ప్రజా సమస్యలు



నవతెలంగాణ-నయీంనగర్

- ప్రజాస్వామ్య కోణానికి విరుద్ధంగా పాలన
- శ్రీలంక తరహాలో కమ్యూనిస్టులకు పూర్వవైభం తథ్యం

ప్రభుత్వాలు మారినా ప్రజా సమస్యలు అపరిష్కృతంగానే ఉంటున్నాయని, ప్రజాస్వామ్య కోణానికి విరుద్ధంగా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.చుక్కయ్య అన్నారు. హనుమకొండలోని సుందరయ్యభవన్‌లో తౌటం పెద్ద వెంకటయ్య అధ్యక్షతన పార్టీ హనుమకొండ పశ్చిమ మండల కమిటీ 3వ మహాసభ జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా హాజరైన బోట్ల చక్రపాణి, చుక్కయ్య మాట్లాడుతూ శ్రీలంక తరహాలో మనదేశంలోనూ కమ్యూనిస్టుల పాలన తథ్యమనే విశ్వాసంతో ప్రజాసమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక కేసీఆర్ పదేళ్ల ప్రజాస్వామ్య కోణానికి విరుద్ధంగా పాలించారన్నారు. ప్రజల బతుకులు బాగుపడాలంటే ఏపార్టీ చెప్పినా సమస్యలు ఒకే విధంగా ఉంటాయన్నారు. విద్య, వైద్యం, భూమి, ఉద్యోగం, ఉపాధి, సరైన వేతనం, సామాజిక న్యాయం ఉన్నప్పుడు ప్రతి కుటుంబం హాయిగా సోషలిజం తరహాలో జీవిస్తాయని వివరించారు. ఏ పార్టీ చెప్పినా ఈ ఏడు అంశాల గురించే చెబుతుంటాయని, కమ్యూనిస్టులు వీటన్నింటినీ ప్రభుత్వమే సమకూర్చాలంటే బూర్జువా పార్టీలు వీటిని ప్రైవేట్ చేతిలో పెడతాయని తెలిపారు. కమ్యూనిస్టు రాజ్యంలోనే విద్య, వైద్యం ఉచితంగా లభిస్తాయని చెప్పారు.

పరిశ్రమలు రావాలన్నా, ఉద్యోగ కల్పన జరగాలన్నా, ప్రజల కొనుగోలు శక్తి పెరగాలన్నా, ఎర్రజెండా రాజ్యంలోనే సాధ్యమని వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్పా, మిగిలిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటీ సంపూర్ణంగా అమలు కాలేదన్నారు. రైతుబంధు కింద ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు వస్తాయని ఓటు వేస్తే ఉన్న రూ.10 వేలు పోయాయని అన్నారు. ఏడాది కాలంగా రైతు భరోసా పంట పెట్టుబడి పథకాన్ని అమలు చేయడం లేదని మండిపడ్డారు. వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు, మహిళలకు నెలకు రూ.2,500లు, నిరుద్యోగులకు భృతి ఇవేవీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. కమ్యూనిస్టుల పోరాటఫలితంగా గత కెసిఆర్ ప్రభుత్వం 5లక్షల ఎకరాలకు పోడు పట్టాలిస్తే, రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చాక మిగిలిన మూడు లక్షల ఎకరాలకు పట్టాలిస్తామన్న హామీ, హామీగానే మిగిలిందన్నారు. పట్టాలు ఇవ్వకపోగా భూములు లాక్కోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేసిందని ఆరోపించారు.

రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్ లో ఫార్మసిటీ పేరుతో లగచర్లలో 3000 ఎకరాల గిరిజనుల భూములను బలవంతంగా లాక్కునేందుకు యత్నించారని గుర్తు చేశారు. సీపీఐ (ఎం) బృందం లగచర్ల పర్యటనకు తొలుత అనుమతి నిరాకరించిన సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఎర్రజెండాలు ఉద్యమిస్తాయని హెచ్చరించడంతో అనుమతించారని తెలిపారు. ఆ తర్వాత ఫార్మాసిటీ ఏర్పాటును విరమించుకోవడం కమ్యూనిస్టుల విజయంగా పేర్కొన్నారు. ఓట్లు సీట్లు లేకున్నా ఎర్రజెండా గుండె బలంతోనే ఇదీ సాధ్యమైందన్నారు. గుడిసెవాసులకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇచ్చి, పక్క గృహాలు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. అతిథులుగా జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, కాడబోయిన లింగయ్య లు హాజరై ప్రసంగించారు.

మహా సభకు ముందు భారీ ర్యాలీ ....

మహాసభల ప్రారంభోత్సవానికి ముందు హనుమకొండ జిల్లాలోని అంబేద్కర్ భవన్ నుండి హనుమకొండ జిల్లా పార్టీ ఆఫీసు సుందరయ్య భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎరుపు రంగు చీరలు ధరించి మహిళలు, పురుషులు150 మీటర్ల రెడ్ ఫ్లాగ్ ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. పార్టీ సీనియర్ నాయకులు తౌటం పెద్ద వెంకన్న పార్టీ ఆఫీస్ లో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అధ్యక్షవర్గం మహాసభను కొనసాగించింది. కామ్రేడ్ సీతారం ఏచూరి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు, సంతప కార్యక్రమానికి టి ఉప్పలయ్య అధ్యక్షత వహించారు. 14 మందితో హన్మకొండ పశ్చిమ మండల కమిటీ ఏర్పాటు చేశారు. కార్యదర్శిగా వి.వీరన్న నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభకు బోట్ల స్వామిదాస్, వల్లేపు లింగమూర్తి, కడియాల ప్రసాద్, వల్లెపు రాజు, జీడిమెట్ల అరుణ, బొంత కొమురెల్లి, కుక్కమూడి రవీందర్, టి.ఉప్పలయ్య, బొట్ల లత, నాగలి అనిత, ఎల్.దీప, ఒల్లెపు సప్నతదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-సుబేదారి



అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి టీఎస్‌యూటీఎఫ్ అంకితభావంతో కృషి చేస్తుందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు సీహెచ్.రవీందర్‌రాజు, ప్రధానకార్యదర్శి పెండెం రాజులు పేర్కొన్నారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నికైన అనంతరం వారు మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ...

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన హనుమకొండ జిల్లా మహాసభలో ఈ మేరకు నూతన కార్యవర్గాన్నిఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కమిటీ సభ్యులు, ఖమ్మం జిల్లా టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు వ్యవహరించారు.ఎన్నికైన నూతన కమిటీని నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్ అభినందించారు. హనుమకొండ జిల్లా నూతన అధ్యక్షునిగా సిహెచ్.రవీందర్‌రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెండెం రాజు, ఉపాధ్యక్షులుగా ఏ.రాజారాం, ఎస్.జ్యోతి, కోశాధికారిగా డి.కిరణ్‌కుమార్, జిల్లా కార్యదర్శులుగా సీఎస్‌ఆర్.మల్లిక్, కే.శశిధర్‌రెడ్డి, పి.చంద్రయ్య, కే.మోజెస్, సీహెచ్.లింగారావు, మెరుగు ప్రసన్న, కే.ఆదిలక్ష్మి, కే.సదానందం, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులుగా కన్వీనర్‌గా జి.భాస్కర్‌రావు, సభ్యులుగా గిరిధరాచార్యులు, బ్రహ్మచారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.

కలుషిత నీటిని పొలాల్లోకి పంపిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-సుబేదారి

పరకాల శివారులోని హన్మకొండ- పరకాల ప్రధాన రహదారి పక్కన ఉన్న లలిత రెస్టారెంట్ లో వాడిన మురికి నీరు పొలాల్లోకి కలుస్తున్నాయి, దీంతో ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని దీనికి కారకులైన వారి మీద చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, కమిటీ సభ్యులు శివరాత్రి కరుణాకర్, హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పరకాల పట్టణ ప్రజలు తాగునీరు వాడే నీరు, రెస్టారెంట్లో ఉన్నటువంటి మురుగు నీరు, పొలాల్లో వాగులో, కలవడం వల్ల, ప్రజలు, పంటలు పశువులు అనారోగ్యాలకు గురవుతున్నారు. ప్రధాన రహదారిపై ఇంత వ్యవహారం నడుస్తున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదని,అధికారుల అండతోనే ఈ వ్యవహారం చేస్తున్నారని తెలిపారు.

గంతలో జిల్లా వైద్య అధికారిగా ఉన్న వారి సొంత రెస్టారెంట్ లోనే, ప్రజలకు హానికరం చేసే విధంగా చేయడమేంటని ఈ విధంగా జరిగితే ప్రజల ప్రాణాలకుగురించి ఆలోచించే వారు ఎవ్వరనీ అన్నారు .తక్షణమే అధికారులు స్పందించి లలిత రెస్టారెంట్ యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

కేయూ పరిపాలన భవనాన్ని ముట్టడించిన విద్యార్థులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ పీజీ ద్వితీయ సంవత్సరం మూడవసెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు కేయూపరిపాలన భవనాన్ని సోమవారం ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ నుండి పరీక్షలు నిర్వహిస్తామని అధికారులు టైం టేబుల్ విడుదల చేశారన్నారు. ఒక్క సంవత్సరంలోనే సిలబస్ పూర్తికాక ముందే మూడు సెమిస్టర్‌లు యూనివర్సిటీ అధికారులు నిర్వహిస్తున్నారని సిలబస్ పూర్తికాలేదని విన్నవించిన ప్పటికీ యూనివర్సిటీ అధికారులు వారి ఇష్టానుసారంగా టైం టేబుల్ విడుదల చేశారన్నారు. వారి టైం టేబుల్ షెడ్యూల్లో ఇదేయూనివర్సిటీ విద్యార్థులకు గ్రూప్, టెట్ తదితర పరీక్షలు ఉన్నాయన్నారు.

ఈ తేదీల్లో యూనివర్సిటీ అధికారులు పరీక్షలు పెడితే విద్యార్థులు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులకు చదువుకునే అవకాశం ఇచ్చి వచ్చేనెల జనవరి 20 తర్వాత పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాకతీయ యూనివర్సిటీ మొత్తం బంద్‌కు పిలుపునిచ్చి పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు యూనివర్సిటీ అధికారులను మంద శ్రీకాంత్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలోయూనివర్సిటీ విద్యార్థులు నరేందర్, చరణ్, కార్తీక్, టింకు, అఖిల్, నరేష్, శ్రీనాథ్, ప్రదీప్, శ్రీకాంత్, రాజకుమార్, వంశీ, జస్వంత్, విష్ణు, మధు, గౌతమ్, రాకేష్, చంటి, కార్తీక్, మౌనిక, అనూష, శిరీష, శ్రావణి, వైష్ణవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-సుబేదారి

గొర్రెలు, మేకల పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన ధర్నా చేసి అదనపు కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పెంపకందార్ల సంక్షేమానికి కావాల్సిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అవినీతి సాకుతో రెండో విడత గొర్రెల పంపిణీ చేయకుండా రెండేండ్ల తర్వాత డిడిలువాపస్ఇచ్చిందని దీంతో గొల్లకురుమలు ఆర్థికంగా నష్టపోయారన్నారు. గొర్రెల పెంపకం దార్ల సంహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నిర్వీర్యం చేస్తున్నారు. మహబూబ్‌నగర్‌లోని డక్కని జాతిగొర్రెల పరిశోధనా కేంద్రాన్ని క్రమంగా ఎత్తివేస్తు గొర్లకాపర్ల వృత్తిపై దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి పోటురాజకుమార్,గంద్రకోటి కుమార్, నల్ల బట్ట చిన్నరాజు, తొట్టె భీమన్న, ప్రేమ్‌కుమార్,కొడాలి నర్సయ్య, రమేష్, నారాయణ, పవన్, రాజు, శ్రీకాంత్, చేరాలు, సమ్మయ్య, సాంబ రాజు, జి రాజు రవీందర్, పర్శరాములు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్ భూపాలపల్లి-ములుగు

మంగళవారం డిసెంబర్ 10, 2024

శిథిలావస్థలో ఉన్న పురాతన భవనం తొలగించాలి



నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ముందు ప్రమాదకరంగా శిథిలావస్థ ఉన్న పురాతన రెండంతస్తుల భవనాన్ని తొలగించాలని మాజీ సర్పంచ్ కొక్కుల సదానందం ప్రభుత్వ అధికారులను కోరారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల అతి సమీపంలో ఉన్న భవనంను ఆయన సోమవారం పరిశీలించి మాట్లాడారు. నిత్యం విద్యార్థులు అటు ఇటు తిరుగుతూ ఉంటారని, అలాంటి చోట పురాతన భవనం శిథిలావస్థకు ఉందని, వెంటనే తొలగించాలని అన్నారు. గతంలో జిల్లా కలెక్టర్లకు, ప్రభుత్వ అధికారులకు తెలిపినట్టు చెప్పారు. ఇప్పటివరకు పట్టించుకునే వారు లేరన్నారు. సంబంధిత అధికారులు భవనాన్ని తొలగించి విద్యార్థులు ప్రమాదం బారిన పడకుండా కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

మహాదేవపూర్ ఇన్‌చార్జి ఎంఈఓగా బి ప్రకాష్‌బాబు



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ ఇన్‌చార్జి ఎంఈఓగా బి ప్రకాష్‌బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ఆయనను పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్కటి శరత్, కురుసం అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో సన్మానించారు. విద్యాభివృద్ధిలో ఎక్కడ సమస్యలున్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయ సంఘాలను ఆయన కోరారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాచర్ల శ్రీనివాస్, పసుల శంకర్, జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ మహాదేవపూర్ పాఠశాలల సముదాయ ప్రధానోపాధ్యాయులు బి రాజిరెడ్డి, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల గర్ల్స్ ప్రధానోపాధ్యాయురాలు సరిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి జిల్లా, మండలశాఖ బాధ్యులు కుమారస్వామి, అంజుమ్ సిద్ధికి, సరావత్ సుల్తానా, మల్లేశం, రాజకుమార్, పూర్ణిమ, స్రవంతి, ఎంఆర్‌సి సిబ్బంది శ్రీనివాస్, మహేష్, అఖిలేష్, దేవేందర్ పాల్గొన్నారు.

దళారుల దందాకు అడ్డుకట్టేదీ ?

ట్రక్ షీట్ లేకుండానే ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లర్లు
క్వింటాల్ ధాన్యం రూ.1900కే కొనుగోలు !

నవతెలంగాణ-గణపురం

వాతావరణంలో మార్పుల కారణంగా రైతులు భయాందోళనకు గురై ధాన్యం ఎలాగైనా అమ్ముకోవాలనే ఆరాటానికి దళారులు, రైస్ మిల్లర్లు క్యాచ్ చేసుకుంటున్నారు. రైతుల అవసరాలు ఆసరా చేసుకున్న పలువురు రైస్ మిల్లర్లు నేరుగా ధాన్యం కొనుగోలు చేసుకుని మిల్లుల వద్దకు ధాన్యాన్ని చేర్చుకుంటు న్నారు. ఎలాంటి షరతులు లేకుండా క్వింటాల్‌కు రూ.1900 చొప్పున కొనుగోలు చేసుకుని రైతులను నిలువ దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

గణపురం మండలంలో ప్రభుత్వం ద్వారా 18 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. గ్రేడ్-ఏ సన్న రకంకు రూ.2320తోపాటు అదనంగా రూ.500 బోనస్ చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కామన్ రకం ధాన్యంకు రూ.2300 చొప్పున ధర నిర్ణయించింది. మ్యాచర్ 17శాతం రాగానే కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఆ ధాన్యాన్ని నేరుగా వారికి కేటాయించిన రైస్ మిల్లర్లకు పంపించి రైతుకు ట్రక్ షీట్ ఇస్తారు. దాని ఆధారంగా రైతుల ఖాతాలో డబ్బులు జమవుతాయి. కానీ, గణపురంలో కొందరు రైస్ మిల్ నిర్వాహకులు ట్రక్ షీట్ లేకుండానే రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాల్‌కు రూ.800నుండి రూ.1000 వరకు నిలువు దోపిడీ చేస్తున్నట్టు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా వర్షం పడితే పంట తడిచి నష్టపోతామనే ఉద్దేశంతో మిల్లర్లు చెప్పిన రేటుకు ధాన్యాన్ని విక్రయిస్తున్నారని తెలిసింది. రైస్ మిల్లర్ ఇచ్చిన ట్రక్ షీట్ ఆధారంగా ఆన్‌లైన్‌లో ట్యాబ్ ద్వారా ఎంట్రీ చేయాల్సి ఉంటుంది. దీంతో నేరుగా రైతు అకౌంట్‌లో డబ్బులు జమవుతాయి. కానీ, ఎలాంటి ట్రక్ షీట్ లేకుండానే రైతు ఖాతాలో డబ్బులు ఎలా జమతున్నాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొన్ని కొనుగోలు కేంద్రాలతో రైస్ మిల్లర్లు ఒప్పందం కుదుర్చుకొని జీరో దందాను కొనసాగిస్తున్నట్లు సమాచారం. రైతుల వద్ద కొన్న ధాన్యంను మిల్లర్లు తిరిగి కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో కలిసి రహస్యంగా ట్యాబ్‌లో ఎంటర్ చేసి ఈతంగాన్ని నడిపిస్తున్నారని పులువురు రైతులు చెబుతున్నారు.



అక్రమాలకు అడ్డుకట్టు వేయాలి : మాదాసు మొగిలిగౌడ్, రైతు



రైతులను నిలువు దోపిడీ చేస్తు అక్రమాలకు పాల్పడుతున్న రైస్ మిల్లర్లు. కొనుగోలు కేంద్రం నిర్వాహకుల అక్రమాలకు అడ్డుకట్టు వేయాలి. జిల్లా అధికారులు స్పందించి ఈ తతంగంపై క్షుణ్ణంగా పరిశీలించి రైస్ మిల్లర్లపై తగిన చర్యలు తీసుకోవాలి. రైస్ మిల్లర్లు మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని కూడా వాపస్ పంపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలి.

జిల్లాస్థాయి విద్యా,వైజ్ఞానిక ప్రదర్శనలో బిట్స్ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్-భూపాలపల్లి జిల్లాలోని విద్యాశాఖ ఆధ్వర్యంలో రెండు రో జులపాటు నిర్వహించిన జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో బిట్స్ వి ద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠ శాలల నుండి దాదాపు 400వరకు వైజ్ఞానిక ప్రదర్శనలు వచ్చాయని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ భూపాలపల్లి నుండి నాలుగు ప్రాజెక్టులకు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కమిటీ, జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఆధ్వ ర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ నుండి మూడు ప్రాజెక్టులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన విద్యార్థులను బాలాజీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మెన్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్‌రెడ్డి అ భినందనలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ రాజేష్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. గైడ్ టీచర్‌లు భార్గవి, రమాదేవి, రాజ్ కుమార్‌ను అభినందించారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రతిభ చాటిన రుద్రారం విద్యార్థులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సైన్స్‌ఫేర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మం డలంలో రుద్రారం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యా ర్థులు అంజన్ కుమార్, హరీష్ గైడ్ టీచర్ సమ్మయ్య పాల్గొని డిస్ట్రిక్ట్ లెవెల్ థర్డ్ ప్రైజ్ గెలుపొందారు. ఇందుకుగాను విద్యార్థులు, గైడ్ టీచర్‌ను మండల విద్యాధికారి లక్ష్మణ్‌బాబు అభినందించారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంజీఎం హైస్కూల్ ఎగ్జిబిట్ ఎంపిక



నవతెలంగాణ-గణపురం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాంతి నికేతన్ హై స్కూల్‌లో డిసెం బర్ 7,8వ తేదీలలో జిల్లాస్థాయి విద్యా,వైజ్ఞానిక ప్రదర్శన-2024 ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సుస్థిర అభివృద్ధిలో శాస్త్ర సాంకేతిక పాత్ర, ఉపఅంశం వ్యవసాయం సేంద్రీయ పద్ధతులు జూనియర్ విభాగంలో ఎంజీఎం హైస్కూల్ ఆరోతరగతి విద్యార్థులు పి రుత్విక్, జి రిత్విక్ ప్రద ర్శించిన ప్రాజెక్టుకు మొదటి బహుమతి రాగా రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలు పెంపొందించడం వల్ల భవిష్యత్ శాస్త్రవేత్తలు గా ఎదుగుతారని అన్నారు. అనంతరం సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు చిర్ర యాకేష్‌గౌడ్, శిరీష, కావ్యను అభినందించారు. డైరెక్టర్లు గ్యాదంగి తిరు పతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రాబెల్ హై స్కూల్ విద్యార్థులకు జిల్లా స్థాయి అవార్డు



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్. విద్యార్థినిలు సిహెచ్ శ్రీనిధి అండ్ ఎస్ అక్షయ జిల్లా స్థాయి సెకండ్ ప్రైస్ బెస్ట్ మేనేజ్మెంట్ మేకింగ్ బ్రిక్స్ విత్ ప్లాస్టిక్ వేస్టేజ్ అవార్డు డిఈ ఓ రాజేందర్ చేతులు మీదుగా సోమవారం అందుకున్నారు జిల్లా స్థాయిలో రెండవ ఉత్తమ అవార్డ్ గ్రహీతలుగా ఎంపికయ్యారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఎక్స్పరిమెంట్స్ చేస్తే విద్యార్థుల యొక్క జీవితాలు బంగారు భవిష్యత్తుగా మారుతుందన్నారు. విద్యార్థులందరూ కూడా వాళ్ళ యొక్క కళా నైపుణ్యాన్ని ఉపయోగించి వివిధ రకాల ఎక్స్పరిమెంట్స్ చేస్తూ వాళ్ళ యొక్క కలల్ని నిజం చేసుకోవాలన్నారు . అలా చేసుకుంటే వాళ్లకి అద్భుతమైన ఫలితాలు వస్తాయని ప్రతి విద్యార్థికి ఒక కల ఉంటుందని ఆ కలను నిజం చేసుకోవాలని కోరారు .వివిధ రకాల ప్రయోగాల వల్ల ఇలాంటి సత్ఫలితాలు పొందుతారని విద్యార్థులకు సూచించారు.

రాష్ట్రస్థాయికి విద్యార్థిని ఎంపిక



నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాంతినికేతన్ పాఠశాలలో నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనల్లో జూకల్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని కొరండ్ల సిరి చందన జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయికి ఎంపికైంది. సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు, జూకల్ గ్రామస్తులు ఆ విద్యార్థినిని అభినందించి సన్మానించారు. కష్టపడి చదివి ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని సైన్సు ఉపాధ్యాయురాలు ఉమాదేవి అన్నారు. మాజీ ఎంపీటీసీ జంబుల తిరుపతి, ఎస్ఎంసీ మాజీ చైర్మన్లు దొంతి రాంరెడ్డి, పోలోజు సంతోష్, సాయి సేవా సమితి సాయిరెడ్డి, సుర నరేందర్, రవి, ప్రధానోపాధ్యాయురాలు సునీత, తదితరులు పాల్గొన్నారు.

చాయ్ తాగండి... సమస్యలు పరిష్కరించండి

- టీ గ్లాస్‌లతో సమగ్ర శిక్షా' కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాయ్ తాగి తమ సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు టీ కప్పుల తో నిరసన తెలిపారు. సోమవారం 3వ రోజు నిరసన దీక్షలు కొనసాగాయి. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్, ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ దీక్షలకు సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్లుగా శ్రమదోపిడికి గురైన సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కంకల రాజయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎండీ చాంద్ పాషా, తోకల వేణు, మహిళా అధ్యక్షురాలు చల్ల సునిత మాట్లాడుతూ గత ఏడాది వరంగల్లో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళనకు అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సంఘీభావం ప్రకటించారని గుర్తుచేశారు. టీ తాగే సమయంలో తమ సమస్యలు పరిష్కరించవచ్చని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. గత 18 సంవత్సరాలుగా సేవలందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోపు తమ సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం స్పందించకుంటే ఈనెల 10 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ప్రకటించారు. అందరికీ జీవిత, ఆరోగ్య బీమా సదుపాయాలు కల్పించాలన్నారు. ఉద్యోగ విరమణ చేసేవారికి రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం బాధ్యులు మారం మహేందర్ రెడ్డి, సుదర్శన్, హేమ, నరేష్ కుమార్, రాజు, తిరుపతి, మల్లికార్జున్, శ్రీనివాస్, హరీష్, కుమార్, శశికల, శ్రీవాణి, సృజన తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఘనంగా సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించారు. సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. టిపిసిసి సభ్యులు చల్లూ రు మధు, కౌన్సిలర్‌లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్, సజ్జనరపు స్వామి, సిరుప అనిల్, చల్ల రేణుక, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్య దర్శి కోమల, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మాలతి, పద్మ, పుష్ప, నాయకులు క్యాథరాజు సాంబమూర్తి, బౌత్ విజయ్, శ్రీను, పాల్గొన్నారు.

పెద్దాపూర్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు .సోమవారం తెలంగాణా రాష్ట్ర పంచాయ తీరాజ్,గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా అధ్యక్షులు-పైడాకుల అశోక్ సూచనలమేరకు భూపాలపల్లి మండలం పెద్దా పూర్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మామిండ్ల రాజు ఆధ్వ ర్యంలో వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని సీనియర్ నాయకులు, కార్యకర్త లు, మండల నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.

గణపురం, చెల్పూర్ గ్రామాల్లో...



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని గణపురం, చేల్పూర్ గ్రామాలలో సోమవారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వ హించారు. భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మాట్లా డుతూ సోనియాగాంధీకి భారత ప్రధాని చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ త ణప్రా యంగా భావించి త్యాగం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని ఆమె సేవలు కొనియాడారు. మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటమియా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రాజయ్య మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ, మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్, చెల్పూర్ మాజీ సర్పంచ్ కొత్త పద్మ వెంకన్న, మాజీ ఎంపీటీసీ సుధర్మ మలహలరావు, సుదర్శన్, గంగాధర్‌రావు, నేరెళ్ల రాజు, మైనార్టీ సెల్ నాయకులు జానీ, యూత్ నాయకులు పాష, సమీర్,ఆదిల్,ప్రశాంత్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో...

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి ఆధ్వర్యంలో సోమవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహా నేతా సోనియాగాంధీ అని కొనియాడారు. సోనియమ్మ మాటకు కట్టుబడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరం జన్మదినం సందర్భంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారని అన్నారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, ఓబీసీ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మటిక రవీందర్ మండల నాయకులు పర్లపెల్లి కుమార్, యూత్ నాయకులు గోల్కొండ నాగరాజు, ఆరేపెల్లి రమణ, శివ, అల్లం రాజు, చిరంజీవి, నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ లక్ష్మీనర్సు మృతి తీరని లోటు

- తాడ్వాయి అటవీశాఖ అధికారి కోట సత్తయ్య

నవతెలంగాణ -తాడ్వాయి

ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వజ్జ లక్ష్మీనర్సు మృతి తీరని లోటు అని తాడ్వాయి అటవీశాఖ అధికారి కోట సత్తయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వజ్జ లక్ష్మీనర్సు సంతాప సభ ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ కోట సత్తయ్య మాట్లాడుతూ అటవీశాఖలో ఎఫ్ఎస్ఓగా లక్ష్మీనర్సు ఆరు సంవత్సరాల క్రితం జూలై 2018లో తాడ్వాయి అటవీ శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అనేక సేవలందించారన్నారు. అడవులను కాపాడి, పర్యావరణం పరిరక్షించడంలో ఆయనకు సాటి ఎవరూ లేరని కొనియాడారు. వారి కుటుంబానికి అటవీశాఖ తరపున ఎలాంటి సహాయ సహకారాలైన అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, తాడ్వాయి అటవీశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సక్రు నాయక్, ఎఫ్ ఎస్ ఓ కుమారస్వామి, బీట్ ఆఫీసర్లు కుడుముల బక్కయ్య, వెంకటేశ్వర్లు, చందా రాంప్రసాద్, నరేష్ శోభన్ తిరుపతి అనూష సురేష్ రెడ్డి బేస్ క్యాంప్ సిబ్బంది, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు మోకాళ్ళ వెంకటేష్, ఆదివాసి నాయకులు, గ్రామ పెద్దలు తాటి రామచందర్, మోకాళ్ళ పెద్ద నారాయణ, రాజేశ్వరరావు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను సన్మానించిన ఎస్సై తాజుద్దీన్



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఏటూరునాగారం మండలం రామన్నగూడెం జడ్‌పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల నుండి రక్షిత మైథిలి ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయి సైన్స్ ఫేర్‌కు ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన 51వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శిని సైన్స్ ఫేర్‌లో వారు ప్రదర్శించిన ఎగ్జిబిట్ జాతీయస్థాయికి ఎంపికైంది. ఈనెల 25 నుండి 31వరకు హర్యానాలో నిర్వహించబడే జాతీయ సైన్స్ ఫేర్ కు విద్యార్థులు హాజరుకానున్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై తాజుద్దీన్ సోమవారం ఆ పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడి పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులను సన్మానించారు. కాగా జిల్లా విద్యాశాఖ అధికారి పాని బయోసైన్స్ ఉపాధ్యాయుడు శ్యాంసుందర్ రెడ్డి, ఎంఈఓ కొయ్యడమల్లయ్యను అభినందించారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో సోమవారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ హాజరై కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. తెలంగాణ ప్రజల అరవై యేండ్ల ఆకాంక్షను నెరవేర్చిన సోనియగాంధీ అని కొనియాడారు. 2004, 2009 ఎన్నికల్లో ఒంటిచేత్తో కాంగ్రెస్ పార్టీని గెలిపించి అనేక సంక్షేమ పథాకాలు, బృహత్తర కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుతం ఆరు గ్యారెంటీ పథకా లను పక్కాగా అమలు చేస్తున్నారని అన్నారు. సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్ మరియు గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లపై ప్రభుత్వ దాడి అమానుషం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

కనీస వేతనం కోసం నిరసన వ్యక్తం చేస్తున్న ఆశ వర్కర్లపై ప్రభుత్వ దాడి అమానుషం అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు. సోమ వారం మండల పరిధి పస్రాలోని పార్టీ కార్యాలయంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మల్లారెడ్డి మాట్లా డారు. ఆశా కార్యకర్తలకు తమ భవిష్యత్తు కోసం కనీస వేతనం అమలు పరచా లని హైదరాబాద్ కోటి లో నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలపై ప్రభుత్వం దాడి చేయించడాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. అధికారంలో రాకముందు పలు సభలలో సమావేశాలలో ఆశ వర్కర్ల గురించి గొప్పగా చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు అమలు పరచడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ఆశాలపట్ల నిర్లక్ష్యం వహిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ కాంట్రాక్ట్ ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ -తాడ్వాయి

సమగ్ర శిక్ష విద్య విభాగంలో కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట సోమవారం మధ్యాహ్నం విరామ సమ యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేజీబీవీ కాంట్రాక్టు ఉపాధ్యాయు రాలు సుజాత మాట్లాడుతూ.. తాము ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్నామని, విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. సమగ్ర శిక్ష విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులతో పాటు మండల కేంద్రా లలో విధులు నిర్వర్తిస్తున్న ఎంఆర్సి సిబ్బందిని, పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైం ఇన్స్పెక్టర్లు, స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిఆర్పిలను రెగ్యు లరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు నేటి(మంగళవారం) నుంచి జిల్లా కేంద్రంలో నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఆమె వెంట కేజీబీవీ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఎంఆర్సిసి సిబ్బంది తదితరులున్నారు.

కనీస వసతుల్లేని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-వాజేడు

కనీస వసతుల్లేని వాజేడు మండలం చెరుకూరు హర్శిని విద్యాలయంలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ వాజేడు మండల కమిటీ ఆధ్వ ర్యంలో మండల విద్యాశాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ మాట్లాడుతూ చేరుకూర్ హర్షిణి విద్యాలయంకు కాంపౌండ్ లేదని, ఫ్యాన్లు, బాత్ రూములు, సరైన తాగునీటి వసతి లేదని, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రేకుల షెడ్లు ఉండటం వల్ల గాలికి,వర్షానికి ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితిలో పాఠశాల భవనం ఉందని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాలం నితిన్, రవీందర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

పరికరాలు పంపిణీ చేయాలని వినతి



నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

గిరిజన మత్స్యకారులకు ఐటీడీఏ ద్వారా చేపలు పట్టే పరికరాలను పంపిణీ చేయాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు ఐటిడిఏపీఓ చిత్ర మిశ్రాకు సోమవారం వినతిపత్రాన్ని అందించారు. ములుగు జిల్లాలోని తొమ్మిది ఏజెన్సీ మండలాల్లో 27గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారుగా 700మంది సభ్యులు ఆయా చెరువుల్లో చేపలు పట్టుకుని జీవనం కొనసాగిస్తున్నారని, ఐటీడీఏ ద్వారా వలలు తెప్పలు శీతల యంత్రాలు, నావలు, ద్విచక్ర వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని కో రారు. ఈ కార్యక్రమంలో బంధాల సొసైటీ అధ్యక్షుడు గుమ్మడి ఎర్రయ్య ఆలం శ్రీను, వీసా కార్యదర్శులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందే సోనియాగాంధీ

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్‌ముదిరాజ్



నవతెలంగాణ -తాడ్వాయి

తెలంగాణ ప్రజల సెంటిమెంట్ గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందే సోనియాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, మేడారం ట్రస్ట్ రోడ్ మాజీ చైర్మన్ అరేం లచ్చు పటేల్, పీఏసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వరావు, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు భూషబోయిన రవి మాజీ సర్పంచులు బెజ్జూరి శ్రీనివాస్, ఇరుప సునీల్ దొర, మంకిడి నరసింహస్వామి, లంజ పెల్లి నరసయ్య, ముజాఫర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు, నాయకులు శ్రీను, మహిళా నాయకులు రాజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 27, 28 తేదీల్లో జనగామ జిల్లా మూడవ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని ఈ మా సభలకు, వివిధ ప్రజాసంఘాలు , ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న కోరారు. సోమవారం పాలకుర్తి మండలంలోని తిరుమలగిరిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మహాసభల కరపత్రం పంచుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమాఖ్యత, సమగ్రత, సార్వభౌమత్యం కాపాడటం కోసం అనేక త్యాగాలు చేసిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఎం పార్టీ అని పేర్కొన్నారు. దేశంలో అస మానతలు దోపిడి లేని సమాజం కోసం పోరాడుతుందని క్షేత్రస్థాయి నుండి ప్రజల పక్షాన నిలబడి ప్రజా గొంతుకగా అనేక పోరాటాలు నడుపుతున్న పార్టీ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన రైతులు,కార్మికులు, ఉద్యోగులు., మహిళలు. మైనార్టీలు ,దళితులు, గిరిజనులు, విద్యార్థులు, నిరుద్యోగులు, వృత్తిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు మోపారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు కు పోరాడుతుందని అన్నారు.

వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట పురిటి గడ్డ జనగామ జిల్లాలో అమరుల త్యాగాల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని వారి స్ఫూర్తితో నాటి నుండి ప్రజా ఉద్యమాలను నడుపుతూ ప్రజలకు అండగా నిలిచిందని చెప్పారు. మహాసభల్లో జిల్లా సమగ్రామాభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేయనున్నామని వివరించారు. మొదటిరోజు భారీ బహిరంగ సభ నిర్వహించబడునని కావున ఈ బహిరంగ సభకు వేలాది మంది ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదర్, నాయకులు కౌడగాని మల్లేష్, హైమ, నక్క సోమల్లు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్**

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై క్రైస్తవపాస్టర్లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల కోసం తగిన ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాలన్నారు. ఈక్రమంలో ప్రతినియోజకవర్గానికి మండల స్థాయి ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. క్రిస్మస్ పండుగను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని, పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా అనుసరించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, అన్ని మండలాల తహసీల్దార్ లు, క్రైస్తవ పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, సమ్మెకు దిగుతామని మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల విద్యాశాఖాధికారి కొమురయ్య, స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి పాఠశాలల సముదాయాల ప్రధానోపాధ్యాయులు కుసుమ రమేష్, బి. శ్రీకాంత్ సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు గోరంట్ల యాదగిరి, ప్రజ్ఞాపురం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వివిధ హోదాల్లో 21వేలకు పైగా ఉద్యోగులు 20ఏండ్లుగా పనిచేస్తున్నామని, విద్యాశాఖలో కీలకంగా ఉంటూ రాష్ట్రంలో విద్యాభివద్ధికి తమ వంతు కృషిచేస్తున్న తమను గుర్తించక పోవడం బాధాకరమన్నారు. నేడు జరగబోయే జిల్లా నిరసన కార్యక్రమంలో అధిక సంఖ్యలో సమగ్ర శిక్ష ఉద్యోగ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్సీలు శివరాత్రి సునీత, లవన్, జ్యోతి, తాటికొండ రమేష్, శ్రావణ్, రవి, రామతులసి, శ్రీలత, వెంకటస్వామి, సువర్ణరాణి, సంధ్య, రమేష్‌లు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు మల్లంపల్లి విద్యార్థి

నవతెలంగాణ-పాలకుర్తి



టెన్నిస్, వాలీబాల్ జాతీయ స్థాయి పోటీలకు మండలంలోని మల్లంపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న గుగులోతు శోభన్ ఎంపికైనట్లు ఇన్చార్జి హెచ్ఎం కుల్ల ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 31, జనవరి 1, 2 తేదీలలో ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో జరిగే జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన శోభను జనగామ జిల్లా టెన్నిస్ వాలీబాల్ సెక్రటరీ తేజావత్ మోహన్ నాయక్ అభినందించారు. మల్లంపల్లి ఉన్నత పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయుడు లేకపోయిన, శోభన్ పట్టుదలతో రాష్ట్రస్థాయి టెన్నిస్, వాలీబాల్ క్రీడల్లో ప్రతిభను కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావడం పాలకుర్తి మండలానికి గర్వకారణమని పలువురు క్రీడాకారులు అభిప్రాయపడ్డారు. క్రీడాస్ఫూర్తితో శోభన్ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ప్రజలెవ్వరూ ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని రాష్ట్ర రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు, రూరల్ జిల్లా అధ్యక్షులు బెలిదే వెంకన్న, మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శిరీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం పెద్ద ఎత్తున కేక్‌కట్ చేసి, ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మాట ఇస్తే తప్పరని, అందుకు నిదర్శనమే తెలంగాణ ఏర్పాటని అన్నారు. తెలంగాణ ఎన్నికలవేళ ఇచ్చిన ప్రతీహామీని అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నారని అన్నారు. సోనియా గాంధీ పుట్టిన రోజు నాడే సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డీసీసీ డైరెక్టర్ చింత ఎల్లయ్య, మాజీ ఎంపిటిసి గన్ను నర్సింహులు, ఏఎంసి డైరెక్టర్ మారపాక వసంత్, నాయకులు తోట వెంకన్న, గట్టు రమేష్, గట్టు కోటేశ్వర్, కొలిపాక సతీష్, రాజు, మారేడుపాక రమేష్, యూత్ నాయకులు ఐలపాక శ్రీనివాస్, మహిళా నాయకులు బొల్లు లక్ష్మీ, చిగురు సరిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల్ని పరిష్కరించాలని నిరసన

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని సాంఘీక సంక్షేమ గురుకుల వసతి గృహం ఎదుట బైఠాయించి విద్యార్థుల సమస్యల్ని పరిష్కరించాలని సోమవారం బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగురుకులాల్లో విద్యార్థుల సమస్యలు పరి ష్కారం అయ్యేవరకు కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరిం చారు. విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపకుండా ప్రభుత్వం నిర్బంధాలకు పాల్పడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వరుసగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవుతున్నా రేవంత్ సర్కారు ఏమాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. అధికారుల పర్యవేక్షణ కరువవడంతో ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఉడికి ఉడకని అన్నం,నీళ్లచారు అందిస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే సమస్యల్ని పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, తాటికొండ సురేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, కనకం గణేష్, కుంభం కుమార్, మారేపల్లి ప్రసాద్, గోవిందు అశోక్, గుండె మల్లేష్, పగిడిపల్లి వెంకటేష్, గాదె రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టి : అదనపు కలెక్టర్లు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లు అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 65 అర్జీలను వారు స్వీకరించారు. ప్రజావాణికి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల తహసీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగిన చర్యలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డీఆర్‌డీఓ వసంత, డీపీవో స్వరూప, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఏఓ రామారావు నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి సైన్స్ ప్రధాన ఆధారం : అదనపు కలెక్టర్





- **మొదటి రోజు ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన**

నవతెలంగాణ-జనగామ

సైన్స్ పైనే దేశ అభివృద్ధి ఆధారపడి ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. సోమవారం, జిల్లాకేంద్రంలోని సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను (ఇన్ స్పైర్ 2024-25) మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఇన్‌స్పైర్ పరిశీలకులు పింటు హతి, పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్ మారియా, విద్యాశాఖ అధికారి రమేష్‌లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తరగతి గదిలోనే భావి భారత శాస్త్రవేత్తలు తయారవుతారన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయాలని కోరారు. విద్యార్థుల్లోని జిజ్ఞాసను గుర్తించి వారిలోని సజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు పట్టుదలతో సాధన చేస్తే ఏదైనా సాధించవచ్చు అన్నారు. రానున్న రోజుల్లో జనగామ ప్రాంతం శాస్త్రవేత్తల నిలయంగా మారాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాంక్షించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పిల్లలను ప్రోత్సహించడం, వారు బాధ్యతాయుతమైన పౌరులుగా మారడంలో సహాయపడటం మన అందరి కర్తవ్యమని తెలిపారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి, విద్యార్థులకు గుణాత్మక విద్య అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా మార్చేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందని డీఈవో రమేష్ తెలిపారు.ఈ వైజ్ఞానిక ప్రదర్శన వీక్షకులనుఎంతగానో ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసిన 265 ప్రయోగాలను ప్రదర్శించారు. విద్యార్థిని, విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యం పెంపొందించడంతో పాటు సమాజానికి ఉపయోగపడే ఎన్నో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఉపేందర్, డీసీఈబీ కార్యదర్శి చంద్రభాను, ఏసీజీఈ టి. రవికుమార్, జిల్లా సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్లు బొమ్మనబోయిన శ్రీనివాస్, తోటరాజు, నరసింహరావు, స్థానిక మండల విద్యాశాఖ అధికారి వంగాల రాజేందర్, రఘునందన్ రెడ్డి, కళావతి, పి. రమేష్, ఎం.మల్లికార్జున్, రాజేందర్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతశ్రేణి ఆసుపత్రులుగా తీర్చిదిద్దాలని మంత్రిని కోరిన ఎమ్మెల్యే

- **స్పందించిన మంత్రి, ఆదేశాలు జారీ**



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పాలకుర్తి, తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రులను ఉన్నత శ్రేణి ఆసుపత్రులుగా తీర్చి దిద్దాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజా నరసింహను కోరారు. సోమవారం మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి 50పడకల ఆసుపత్రిగా పాలకుర్తిని, వంద పడకల ఆసుపత్రిగా తొర్రూరును ఉన్నత శ్రేణి ఆసుపత్రులుగా తీర్చిదిద్దాలని కోరుతూ సచివాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లగా పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైనవైద్యం అందలేదన్నారు. అరకొర వసతులతో కాలయాపన చేశారని, వైద్యరంగంపై దృష్టి సాధించలేదని తెలిపారు. తొర్రూరును వంద పడకల ఆసుపత్రిగా, పాలకుర్తిని 50 పడకల ఉన్నత శ్రేణి ఆసుపత్రులుగా అభివృద్ధి చేస్తున్నామని గతంలో అనేకమార్లు చెప్పినప్పటికీ ఆచరణలో సాధ్యం కాలేదని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందకపోవడంతో మహబూబాబాద్, వరంగల్‌కు వెళ్లేవారని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సకల సౌకర్యాలతో మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాలకుర్తి, తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రులను ఉన్నత శ్రేణి ఆసుపత్రులుగా తీర్చి దిద్దేందుకు దష్టి పెట్టాలని కోరారని తెలిపారు. ఆసుపత్రుల అభివద్ధి హామీలకు పరిమితం కాకూడదని ఉద్దేశంతో ప్రభుత్వ ఆసుపత్రులను ఉన్నతశ్రేణి ఆసుపత్రులుగా తీర్చి దిద్దాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరడంతో స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ పాలకుర్తి, తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రులను ఉన్నత శ్రేణి ఆసుపత్రులుగా అభివృద్ధి చేసేందుకు స్పందించి అనుమతులను మంజూరు చేస్తూ వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఉన్నత శ్రేణి ఆసుపత్రులుగా తీర్చిదిద్దేందుకు స్పందించిన మంత్రికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి స్పందించడంతో పాలకుర్తి, తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రులకు మహర్దశ వచ్చిందని తెలిపారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం : ఎస్ఎఫ్ఐ

పాఠశాలలు సందర్శించిన విద్యార్థి సంఘ నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

విద్యారంగ సమస్యలనుకాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగులా మురళీకృష్ణ, కేవీపీఎస్ మండల కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం రాష్ట్రంలో ఉన్నఅనేక పాఠశాలలో అందించడం లేదన్నారు. అన్నంలో సరైన నాణ్యత లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. అనేక గ్రామాల నుంచి విద్యార్థులు బచ్చన పేట మోడల్ స్కూల్‌కి వస్తున్నారని వారికి బస్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, బస్సు సౌకర్యం ఉన్న గ్రామాలకు సరైన సమయానికి బస్సులు రాకపోవడంతో విద్యార్థులు , ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్ చదివే విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.



గత ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.8,300 కోట్ల స్కాలర్షిప్, రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ విషయం మీద రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డికి విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే విద్యార్థుల సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలోఅఖిల్ ,సూర్య, ఆనంద్,శ్రీధర్‌పాల్గొన్నారు.

12న ఛలో ఇందిరపార్క్‌ను జయప్రదం చేయండి : జీఎంపీఎస్



నవతెలంగాణ-జనగామ

ఈనెల 12 న జిఎంపిఎస్ ఆధ్వర్యంలో ఛలో ఇందిరపార్క్ (అసెంబ్లీ)ముట్టడిని జయప్రదం చేయాలని జిఎంపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోటే దేవేందర్, సాదంరమేష్‌లు పిలుపునిచ్చారు. సోమవారం జనగామజిల్లా గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమిటి ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా రెవున్యూ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడునెలల్లో గొల్ల కురుమలకు రూ.2లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది ఉన్నారు.కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ప్రభుత్వం హామీని నెరవేర్చకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. మూడేండ్ల క్రితం గొర్రెల కోసం 80 వేల మంది లబ్ధిదారులు ఒక్కొక్కరు రూ.43,750 ల చొప్పున డీ.డీ.లు తీశారని తెలిపారు. గొర్రెలివ్వకుండా గత ప్రభుత్వం మోసం చేసినట్టే, నేటి ప్రభుత్వం కూడా డిడిల డబ్బులు రిటర్న్ ఇస్తూ మొండి చేయి చూపుతుంది అన్నారు. డి.డి.లు కట్టిన గొల్లకు రుమలకు గొర్రెలు రాకపోగా అప్పుల పాలయ్యారు అని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేండ్లనుండి గొర్రె లకు కనీసం నట్టల మందులు కూడా అందటంలేదు అన్నారు.

పశువైద్యశాలల్లో ఎలాంటి మందులు అందుబాటులో ఉండటంలేదన్నారు. రోజు రోజుకు మేత వనరులు తగ్గిపోతున్నాయన్నారు. మరోవైపు ఫారెస్టు అధికారుల దాడులు పెరుగుతున్నాయి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీరోజుకుక్కల దాడులు, రకరకాల ప్రమాదాల్లో వందలాది గొర్రెలు చనిపోతున్నాయి తెలిపారు. రైతు భీమా ఉందనే కారణం చూపి ప్రమాదవశాత్తు మరణిస్తున్న గొర్రెల కాపరులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలేదన్నారు. గొర్రెల దొంగతనాలు పెరిగిపోతున్నాయన్నారు. మహబూబ్‌నగర్‌లో ఉన్న దక్కనిజాతి గొర్రెల పరిశోధన కేంద్రానికి చెందిన 353 ఎకరాల భూములను ఇతర ప్రభుత్వ సంస్థలకు కేటాయిస్తూ నేడు 22ఎకరాలకు తీసుకొచ్చారు అన్నారు. క్రమంగా దాన్ని మూసివేసే కుట్రలు చేస్తున్నారు అని తెలిపారు. నేటికీ ఈ ప్రభుత్వానికి గొల్ల కురుమల సంక్షేమం పట్ల ఒక స్పష్టమైన విధానం లేదన్నారు. ఇప్పటికీ పశుసంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రి లేరన్నారు. ముఖ్యమంత్రి దగ్గరే పశుసంవర్ధక శాఖ ఉండటంతో సమస్యలపై కలిసే అవకాశం ఇవ్వటం లేదన్నారు. శాఖకు శాశ్వత డైరెక్టర్‌ను, ఇతర అధికారులను నియమించడంలేదని తెలిపారు. సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని స్థితిలో గొర్లకాపరులు ఉన్నారన్నారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సంవత్సరం గడిచిందని ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. కానీ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందిఉన్నారు. ఇప్పటికే మన సమస్యల పరిష్కరించాలని ఎమ్మెల్యేల దృష్టికి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదు అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గొల్ల కురుమల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ సాధన సాధన కోసం ఈనెల 12న గురువారం హైదరాబాద్ ఇందిరాపార్కు వద్దధర్నాచౌక్‌లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ ధర్నాకు రాష్ట్రంలోని కురుమ యాదవులు, గొర్రెల పెంపకందారులు అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

తాటిచెట్లు నరికినవారిపై చర్యలు తీసుకోవాలి

కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల పరిధిలోని అంకుశాపురం గ్రామంలో కల్లు గీత కార్మికులకు చెందిన సుమారు 10 తాటి చెట్లను నక్క లింగయ్య అనే వ్యక్తి నరికివేయడం జరిగిందని కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య సోమవారం అన్నారు. జనగామ జిల్లా కేజీకేఎస్ కమిటీ సభ్యులు అంకుశాపురంలో చెట్లు నరికిన ప్రదేశాన్ని పరిశీలించారు. వారు మా ట్లాడుతూ కల్లు పరే చెట్లను నరకివేయడం వల్ల కల్లు గీత కార్మికులు నష్ట పోయారని, తాటిచెట్లు నరికిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని,వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇచ్చి వాటిలో తాటి, ఈత, కర్జూర, గిరక చెట్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. జిల్లాఉపాధ్యక్షులు జొన్నగోని శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటివి మళ్లీ పునరావృత్తం కాకుండా చూడాలని ఎక్సైజ్ అధికారులను కోరారు. వెంటనే బాధిత కల్లు గీత కార్మికులకు నష్ట పరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి శంక రయ్య, జిల్లా కమిటీ సభ్యులు బస్వగని మహేందర్, బుసిగంపల సమ్మయ్య, బైరాగొని వెంకటయ్య, వడ్లకొండ వెంకటేష్, గొల్లపల్లి మురళీ, మండల అధ్యక్షుడు తాళ్ళపల్లి పోచయ్య, నాగపూరి భాస్కర్, నాగపురి సతీష్, డొంకన సత్యనారాయణ, నాగపూరిఅంజయ్య, నాగపురి మల్లయ్య, నాగపురి సదానందం, నాగపురి సాయిలు, నాగపురి చంద్రమౌళి, నాగపురి శ్రీనివాస్, తాళ్లపల్లి రాములు, కొయ్యడ శ్రీనివాస్, చెప్యాల శేఖర్, మాటూరి రామస్వామి, గోనపెల్లి యాదగిరి, అంబల రాజు, నాగపురి సాయిలు, రాజేష్, రమేష్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి



మతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవల్లి సోమల్లయ్య చేయూతనందిస్తూ అండగా నిలుస్తున్నారు. పాలకుర్తి గ్రామానికి చెందిన గుంటుక అనసూర్య ఇటీవలే మతి చెందడంతో సోమవారం ఎడవెల్లి సోమల్లయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, 50 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా సోమల్లయ్య మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిల సేవా కార్యక్రమాల స్ఫూర్తితో నిరుపేద కుటుంబాలకు చేయూతనందిస్తూ అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ కార్యకమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కమ్మగాని నాగన్నగౌడ్, పద్మశాలి సంఘం మండల కార్యదర్శి పెనుగొండ రమేష్, గూడూరు లెనిన్, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, మామిండ్ల యాకయ్య సలేంద్ర సంపత్ యాదవ్, పసులాది ప్రశాంత్, గాదేపాక రామచందర్, జంపాల రాజు, జంపాల కృష్ణ, గాదేపాక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ఈనెల 27, 28న స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గ కేంద్రంలో జరగబోయే జనగామ జిల్లా సీపీఐ(ఎం) మూడవ మహా సభలను జయప్రదం చేయాలని సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు పిలుపునిచ్చారు. రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌లో నాయకులు గొలనుకొండ చక్ర పాణి అధ్యక్షతన జరిగిన శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ప్రయోజనాలు మరిచాయని అన్నారు.ఆరు గ్యారంటీల పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తయినా, ఏ ఒక్క గ్యారంటీని పూర్తిగా అమలు చేయట్లేదని అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల ముం దు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో సీపీఐ(ఎం)పార్టీ ప్రజలను ఏకం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, శాఖా కార్యదర్శి శాగ యాదగిరి, నాయకులు భీమగోని చంద్రయ్య, సులిగల రవి, బక్క ఎల్లయ్య, రవి కుమార్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తీసుకున్న ప్లాట్లు తిరిగిచ్చేయాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని ముత్తిరెడ్డి కాలనీలో అక్రమంగా ప్లాట్లు తీసుకున్న వారు తిరిగి ఇచ్చేయాలని బీఆర్ఎస్ మండల కో-ఆర్డినేటర్ ఎండి.ఫిరోజ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో జనగామ రోడ్డుకు ఉన్న ముత్తిరెడ్డి కాలనీలో బిఆర్ఎస్ పార్టీ చెప్పుకుని సామాన్యుల వద్ద నుండి అక్రమంగా రెండు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న ఇద్దరు బడా నాయకులు ఆ ప్లాట్లను తిరిగి వారికి అప్పగించాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుని అక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదని అన్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి ఈ బడా నాయకుల గురించి తీసుకువెళ్లి పక్క ఆధారాలతో వారికి చూపించివారిని నుండిసస్పెండ్ చేయించే వరకు ఊరుకునేది లేదన్నారు. ఆ బడా నాయకుల వల్లనే మండలంలో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. వారి అక్రమాల చిట్టా ఆధారాలతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వారిని సస్పెండ్ చేపిస్తామని అన్నారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జనగామ



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యా ఫెడరేషన్ జనగామ జిల్లా 2024-26 రెండు సంవత్సరాలకు గాను నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏకశిలా పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన టిఎస్‌యుటిఎఫ్ జిల్లాకమిటీ సమావేశంలో ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర నాయకులు మానికొరెడ్డి, ఎన్నికల అధికారిగా రంజిత్ కుమార్ వ్యవహరించి జిల్లా కమిటీకి ఎన్నికలు నిర్వహించారు. జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా పి.చంద్రశేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా మదూరి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా మంగు జయప్రకాష్, ఉపాధ్యక్షులుగా తాళ్ళపెల్లి హేమలత, కోశాధికారిగా చిక్కుడు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులుగా కందుల శ్రీనివాస్, ఏలేటి యాదవరెడ్డి,తోట వెంకటేశ్వర్లు, గూడెళ్ళి కృష్ణ, పత్తి వెంకటాద్రి, జి.నిరంజని, బానోతు వసంత్‌నాయక్, మాడిశెట్టి కృష్ణమూర్తిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఆడిట్ కమిటీ కి ఆకుల శ్రీనివాసరావు, తాళ్ళపెల్లి నీలకంఠం, కటకం సుధీర్ రెడ్డి, ఎఫ్‌డబ్ల్యుఎఫ్ కమిటీకి గూడెళ్ళి కృష్ణ, యండి. సలావుద్దీన్, టి.బాలకిషన్, వివిధ కమిటీ కన్వీనర్లుగా అకడమిక్ కమిటీకి కేఎల్.మల్లారెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జిగా సిహెచ్. నాగరాజం, స్టడీ సర్కిల్‌కు శ్రీనివాస్, వివిధ కమిటీలకు ఇన్చార్జిలుగా కన్వీనర్లుగా శ్రీహరి, జె.దేవ్ సింగ్, జి.లలిత, బాలకృష్ణ, బి.స్లీవరాజు, సైదబాబు, ఎం.చైతన్య, ఎల్.హరిసింగ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
5
మంగళవారం డిసెంబర్ 10, 2024 www.navatelangana.com

సమస్యలపై సర్వే చేపట్టి పోరాటాలు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస్

నవతెలంగాణ-గార్ల:



ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే చేపట్టి పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతిలు పిలుపునిచ్చారు. స్థానిక మంగపతిరావు భవనంలో చింత ఎల్లయ్య అధ్యక్షతన సోమవారం జరిగిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఇంటి స్థలాలు, ఇండ్లు, రేషన్ కార్డు, జాబ్ కార్డులు లేని వారు, నిరుద్యోగులు, చేతివృత్తులు వారు, వ్యవసాయ భూమి లేని పేదలు, రుణమాఫీలు కాని రైతులు, పెన్షన్ రాని లబ్ధిదారులు, కౌలు రైతుల సమస్యలు, కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములు తదితర అంశాలపై సర్వే చేపట్టాలన్నారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అరు గ్యారెంటీల హామీలను అమలు చేయడంలో విఫలమైందని, కేవలం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే అమలు అవుతుందని, మిగతా హామీలను పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని విమర్శించారు. హామీలను అమలు చేయకుండా లోటు బడ్జెట్ సాకుతో ప్రజలను సంవత్సరకాలంగా మభ్యపెడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తి ఉద్యమాలు, ఆందోళన రూపంలో తీవ్ర రూపం దాల్చక ముందే ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో మండల కమిటీ సభ్యులు వంగూరి వెంకటేశ్వర్లు, అంబటి వీరాస్వామి, మల్లెల నాగమణి, తాళ్లపల్లి రమా, బొబ్బా ఉపేందర్, భాగం లోకేశ్వరావు, ఎస్.కె మౌలానా, డిక్రై బాబు, కుంట ఉపేందర్, చింత బాబు తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం స్టేషన్ కిష్టాపురం, ఎస్సీ కాలనీల్లో సీపీఐ(ఎం) పార్టీ టౌన్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న, సీపీఐ(ఎం) పార్టీ టౌన్ శాఖ కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన, పాలకులు మారినా పేదల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదని, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా ఉందన్నారు. ఇప్పటికీ కొన్ని కాలనీల్లో నిరుపేదలకు ఇల్లు లేని దుస్థితి ఉందన్నారు. మూడు నాలుగు రోజులకు ఒకసారి కుళాయి వాటర్ రావడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, గ్రామాలలో కూలి పనులు లేక కుటుంబ పోషణ బరువై వలస వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం రోజురోజుకు నిత్యవసర సరుకులపై ధరలు పెంచి పేద మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తుందన్నారు. తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా ఎన్నికల హామీలను పూర్తిగా అమలు చేయలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనైనా ఇంటి స్థలం లేని పేదలందరికీ ఇందిరమ్మ కాలనీలు నిర్మించి ఇవ్వాలని , ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలని, మహిళలకు నెలకు రూ.2500లు తక్షణమే అమలు చేసి, రేషన్ కార్డు లేని కుటుంబాలకు తక్షణమే రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో సర్వే నిర్వహించిన అనంతరం అట్టి సమస్యలపై రాబోయే కాలంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు అల్లుగొండ సావిత్రి, సోమారపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే పార్టీ సీపీఐ(ఎం)

జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ టౌన్ శాఖ కార్యదర్శి ఆవుల వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం సీపీఐ(ఎం) పార్టీ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పాల్గొని మాట్లాడుతూ మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు సర్వే ద్వారా చేపడుతున్నామని తెలిపారు. 10 సంవత్సరాల నుండి రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెన్షన్, ఉపాధి హామీ జాబ్ కార్డులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సర్వేలో ప్రజలు తెలిపారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారానికి ఆందోళన పోరాటాలు రూపొందిస్తామని, ప్రజలకు ప్రజా సమస్యలపై పోరాడుతున్న పార్టీ సీపీఐ(ఎం) పార్టీ అని చెప్పారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కావటి నరసయ్య, నిరుటి జలంధర్, బండి సత్యం, గంజి సంజీవరెడ్డి, తోట యాకమ్మ ఎస్.కే.అమీర్, ఆవుల ఉప్పలయ్య, సుంకరి జన్నయ్య, అరేపల్లి రాజు, మల్లెపాక యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మహిళలకు భద్రత కల్పించాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండల కేంద్రం హరిహర గార్డెన్‌లో పొన్నాల జ్యోతి అధ్యక్షతన జరిగిన అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం(ఐద్వా)మండల కమిటీ సోమవారం సమావేశం జరిగింది. ఈసందర్భంగా మండల కార్యదర్శి అల్లుగొండ సావిత్రి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మహిళలపై దౌర్జన్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వాలు మహిళల భద్రతకు చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం రాయపోలు గ్రామంలో కానిస్టేబుల్ నాగమణిని తన సోదరుడు, కేసముద్రం మండల కేంద్రంలో అనూషను అనుమానంతో భర్త హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాబోయారని, వీరి మరణాలకు కారణమైన వారిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు, గుడుంబా నివారించాలని. ఆందోళన పోరాటాలు చేయాలన్నారు. ఈసమావేశంలో మండల కమిటీ నాయకులు తోట

ప్రభుత్వ పాఠశాలలల్లో డీఈవో ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ- నెల్లికుదురు



మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ.రవీందర్‌రెడ్డి సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా నెల్లికుదురు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి, పదవ తరగతి విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.. అదేవిధంగా పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని, వంటవారు కూడా పరిశుభ్రత పాటించి రుచికరమైన భోజనం అందించాలని, పదవ తరగతి విద్యార్థులకు దాతల సహాయంతో స్టడీ మెటీరియల్స్ స్నాక్స్ అందించాలన్నారు. ఆయనవెంట ప్రధానోపాధ్యాయులు సిహెచ్.జీవన్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మునిగలవీడు ప్రభుత్వ పాఠశాలలో..

మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి సోమవారం జెడ్పిహెచ్ఎస్ మునిగల వీడు హైస్కూల్‌ను ను సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు తొలుత పదవ తరగతిని సందర్శించి విద్యార్థులను ఆంగ్ల సబ్జెక్టు సబంధించి పలు ప్రశ్నలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు రామస్వామి, మురళీకృష్ణ, సుదర్శన్, భవాని, మోహనాచారి, వెంకటేశ్వర్లు, యాకయ్య, రంజిత్ కుమార్, విజయ సాగర్, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికై సీపీఐ(ఎం) ఇంటింటి సర్వే..

నవతెలంగాణ-కురవి



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నార్థులకు నేనున్నానంటూ వెన్ను తట్టే పార్టీ మన సీపీఐ(ఎం)పార్టీ. రాజోలు గ్రామంలో సమస్యల అధ్యయనానికై ప్రజా బాట పట్టింది. ఇందులో భాగంగా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని సమస్యల సాధనకై పోరాడేందుకు సిద్ధమవుతుంది. దశాబ్ద కాలంగా పేరుకుపోయిన సమస్యలను తెలుసుకొని పాలక ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వాటి సాధనకై కృషి చేయడమే లక్ష్యంగా ఇంటింటి సర్వే ప్రారంభించింది. ఈసర్వే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకునేందుకు సోమవారం ఎస్సీ కాలనీ నుండి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి నాళం వెంకన్న, గొల్లపల్లి భిక్షపతి, బస్వ అనిల్, రాయల మనోహర్, నల్ల వరదయ్య, కొమ్ము రవి, యాట పుల్లయ్య, గోపి రామ్మూర్తి, షేక్ సైదులు, నల్ల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

విభజన చట్టంలో ఇచ్చిన హామీని అమలు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-బయ్యారం:



కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక వేజెల్ల సైదులు రావు భవనంలో వెంకన్న అధ్యక్షతన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రాల పునర్విభజన చట్టంలోని 13 క్లాసులలో రూ.32 వేల కోట్లతో ప్రభుత్వ రంగ సంస్థ సెల్ ఆధ్వర్యంలో బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని స్పష్టంగా ప్రకటించిందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం అయినా నేటికీ బయ్యార ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్నికైన ప్రజా ప్రతినిధులు కూడా పరిశ్రమ ఏర్పాటుకు ప్రయత్నం చేయకుండా కేవలం సర్వేలు, కమిటీల పేరుతో రాజకీయ స్వార్థం కోసం బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటును వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. పరిశ్రమ ఏర్పాటులో గత పది సంవత్సరాలు బీఆర్ఎస్‌ను విమర్శించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలమైనా పరిశ్రమ ఏర్పాటుపై నోరు మెదపడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని, ఆకాంక్షలు గుర్తించి పరిశ్రమను ఏర్పాటు చేసి ఈప్రాంత ప్రజల నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సీతారామ ఎత్తిపోతల పథకం కూడా బయ్యారం ప్రజలకు అందని ద్రాక్షగానే మిగిలి పోయిందని, పాత డిజైన్ ప్రకారం సీతారామ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలని కోరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని లేనిఎడల సీపీఐ(ఎం) అనుబంధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈసమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మాండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు, బల్లెం ఆనందరావు, విజయ, అంగరేకుల నాగేశ్వర్‌రావు, వల్లాల వెంకన్న, చంటి, తిరుపతిరావు, యాకూబ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఇన్‌ఛార్జ్ కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమాల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిశీలించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలలో వారికి కేటాయించిన పనులు షెడ్యూల్ ప్రకారం ధాన్యం కొనుగోలు, వసతి గృహాలు తనిఖీ, తదితర అభివృద్ధి పనులపై నిత్యం తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆయన సూచించారు. ఈసోమవారం వివిధ సమస్యలపై అన్ని విభాగాలకు కలిపి మొత్తం దరఖాస్తులు (136) వచ్చాయని తెలిపారు. ఈప్రజావాణి కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి ఎం.నరసింహస్వామి, జెడ్పి సీఈఓ పురుషోత్తం, డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, డీపీవో హరిప్రసాద్, ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లా నాయక్, డీఈవో విజయనిర్మల, డీపీహెచ్ఓ డాక్టర్ బి.కిరణ్ కుమార్, మెప్మా పీడీ బి.విజయ, సీపీవో సుబ్బారావు, డీహెచ్‌వో జినుగు మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారంలో.. ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి..



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య

నవతెలంగాణ-మరిపెడ

ఆంధ్ర, తెలంగాణ పునర్విభజన చట్టంలో భాగంగా బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ మేరకు నేటికీ అమలు చేయలేదని వెంటనే బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించి ఈప్రాంత యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సీపీఐ(ఎం) మండల విస్తృత స్థాయి సమావేశం పార్టీ మండల కమిటీ సభ్యులు కందాల రమేష్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈసమావేశంలో వీరయ్య మాట్లాడుతూ విభజన చట్టంలోని క్లాస్ 13లో ప్రభుత్వ రంగ సంస్థ ఆధ్వర్యంలో రూ.30 వేల కోట్లతో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని స్పష్టంగా ప్రకటించారని కాని దీనికి సంబంధించిన ప్రక్రియ ఆరు నెలల్లో ప్రారంభిస్తామని టాస్క్‌ఫోర్స్ విజిలెన్స్ కమిటీలు వేస్తూ సర్వే చేస్తూ 10 సంవత్సరాలు గడిచినా బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టలేమని బిజెపి ప్రకటించిన విధానం ప్రజల్ని మోసం చేసిందని విమర్శించారు. మహబూబాబాద్ జిల్లాలో బయ్యారం, మహబూబాబాద్, గూడూరు, కొత్తగూడ గార్ల ప్రాంతాల్లో 1,50,000 ఎకరాలలో విలువైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని, బయ్యారానికి పది కిలోమీటర్ల దూరంలో ఉక్కు పరిశ్రమకు అవసరమైన డోలమైట్ గనులున్నాయని, బయ్యారం పెద్ద చెరువును గోదావరి జలాలతో అనుసంధానం చేసుకొని ఉపయోగించుకోవచ్చు. పుష్కలమైన అవకాశాలు ఉన్నా పాలకులు మేనామీసాలు లెక్కట్టడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వెనకబడ్డ మహబూబాబాద్ జిల్లాలో వెంటనే బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డిసెంబర్ 10 నుండి 20 వరకు ఇంటింటికి సీపీఐ(ఎం)పేరుతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల నాయకులు బాణాల రాజన్న, కొండ ఉప్పలయ్య, దొంతు మమత, నందిపాటి వెంకన్న, శాఖ కార్యదర్శి షేక్.షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల హామీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

డిసెంబర్ 12న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

జీఎంపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం

నవతెలంగాణ-మహబూబాబాద్/ఇనుగుర్తి



రూ.రెండు లక్షలతో గొర్రెల కోసం నగదు బదిలీ చేస్తామని చెప్పి గొల్ల కురుమల ఓట్లతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సంవత్సరం గడిచినా రెండో విడత పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదని తక్షణమే గొల్ల కురుమలకు ఎన్నికల అప్పుడు హామీనిచ్చిన రూ.2 లక్షల నగదు బదిలీ ద్వారా లబ్ధిదారుల వ్యక్తిగత ఖాతాల్లోకి బదిలీ చేయాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్‌లు డిమాండ్ చేశారు. సోమవారం జీఎంపీఎస్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం గొల్ల,కురుమల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఒక విడత పూర్తి చేసి రెండో విడత పంపిణీ చేయకుండా గొల్లకురుమలను మోసం చేయడంతో గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గొల్లకురుమలంతా ఓట్లు వేసి గెలిపించుకొని సంవత్సరం గడుస్తున్నప్పటికీ రెండో విడత పంపిణీ చేస్తానని చెప్పిన మాట మరిచిపోయిందని విమర్శించారు. రెండో విడత పంపిణీ చేస్తానని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వం మొదటి విడతలో రూ.లక్షల కోట్ల అవినీతి జరిగేలా గొర్లను పంపిణీ చేసిందని, ఎలాంటి అవినీతికి తావు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమల వ్యక్తిగత ఖాతాల్లోకి రూ.2 లక్షల నగదును బదిలీ చేయాలని, సొసైటీ ఎన్నికలు నిర్వహించకుండా గత ప్రభుత్వం కాలయాపన చేసిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమల సమస్యలను పరిష్కరించడంతోపాటు సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనియెడల జీఎంపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డిసెంబర్ 12న రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనిలోని ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని, గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు చిన్నాల కట్టమల్లు, దేవనబోయిన మల్లేష్, గుడే రమేష్, ఉగ్గల అశోక్, నామాల మహేష్, బొబ్బల ముత్తయ్య, అమడగాని రఘు, నవనీత్, అశోక్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ క్యాంపు కార్యాలయంలో.. సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ క్యాంపు కార్యాలయంలో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను మన్నించి, దశాబ్దాల కలని సాకారం చేసిన అమృత మూర్తి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ రియాజ్ అన్సారి తెలిపారు. ఈ సందర్భంగా బయ్యారం పీఏసీఎస్ డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ రియాజ్ అన్సారీ, షేక్ ముజ్జు, మాలోత్ అరుణ్ నాయక్, షేక్,.ఫరూక్, ఇంతియాజ్, అరీఫ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా.. సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కురవి

కొత్తూరు(సి) గ్రామంలో సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా సోమవారం మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు, పగడాల క్రిష్ణారెడ్డి, దయ్యాల బాబు, రాయభారపు వినయ్, జాటోతు సుజాత, శంకర్, సూడి సందీప్‌రెడ్డి, సొదం కర్ణ, చిప్పరపల్లి వెంకన్న, కర్ణ, చిప్పరపల్లి వెంకన్నలు పాల్గొన్నారు.



హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం..

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండీ యాకూబ్

నవతెలంగాణ-తొర్రూరు



అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు స్తానని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా నేటికి హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎం) తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ.యాకూబ్ విమర్శించారు. సోమవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు మండల కమిటీ సభ్యుడు జన్నపురెడ్డి సోమిరెడ్డి అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ మండల కమిటీలో స్థానిక సమస్యలు, ప్రభుత్వ హామీలు అనే అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా ఎండీ. మాట్లాడుతూ 6 గ్యారంటీలలోని అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని గద్దెనెక్కిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం గడిచినప్పటికీ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, అంతేకాకుండా ఇచ్చిన హామీలను సైతం మేము ఎప్పుడు అన్నామని మాట మారుస్తుందని ఎద్దేవా చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దొందుదొందే అన్న తీరుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వ పది సంవత్సరాల పాలనలో అనేక కష్టనష్టాలు ఎదుర్కొన్నామని, గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెడితే, ప్రతిపక్ష పార్టీలను తిట్టడంలో చూపించే శ్రద్ధ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో చూపించడం లేదన్నారు. గత ప్రభుత్వం నియంత పోకడలను అవలంభించినందుకే ప్రజలు బుద్ధి చెప్పారని ఈప్రభుత్వం కూడా ప్రజా ప్రభుత్వమని చెప్పుకోవడం కాకుండా నియంత పోకడలను అవలంభిస్తే ఈప్రభుత్వానికి కూడా అదే గతి తప్పదని హెచ్చరించారు. మంగళవారం నుండి తొర్రూరు మండలంలోని గ్రామాలలో ఇంటింటికి సీపీఐ(ఎం) పార్టీ వెళుతుందని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకెళుందన్నారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మర్క సాంబయ్య, గుద్దేటి సాయిమల్లు, ఉమ్మగాని యాకయ్య, జమ్ముల శ్రీను, బోర స్వామి, గజ్జి రామ్మూర్తి, ఎండీ.నజీర్, సోమయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

సీపీఐ(ఎం)-2 టౌన్ కార్యదర్శి అల్లి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



స్థానిక సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ(ఎం) టూ టౌన్ కార్యదర్శి అల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో సీపీఐ(ఎం)-2 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో హేమ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇంటింటికి సీపీఐ(ఎం) పార్టీ బృందం సమస్యలను అడిగి తెలుసుకుంది. ఈసందర్భంగా సీపీఐ(ఎం)-2 టౌన్ కార్యదర్శి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పట్టణం లోని పాలు వార్డులలో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, మున్సిపాలిటీలోని 36వార్డుల్లో ఉపాధి హామీ పథకం లేక ప్రజలకు పనులు దొరకక వేలాది మంది పని చేసుకోవడానికి పనులు దొరకక హైదరాబాద్, విజయవాడ, వరంగల్, ఖమ్మం, లాంటి నాగరాలకు వలసవెళున్నారన్నారు. ప్రజలు ఏఏ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారో అన్నింటిని మా ప్రతినిధి బృందం వార్డుల్లోని ప్రజలతో సమస్యలు పరిష్కారానికై సంబంధించిన అధికారుల కార్యాలయం ముందు సమస్యల పరిష్కారానికై ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం)-2 టౌన్ కమిటీ సభ్యులు మందుల మహేందర్, నక్క సైదులు, లాలయ్య, భూక్యా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై సీపీఐ(ఎం) సర్వే

నవతెలంగాణ- నెల్లికుదురు



నెల్లికుదురు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని రామన్నగూడెం, నైనాల గ్రామాల్లో సోమవారం గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలపై గ్రామ ప్రజలను అడిగి తెలుసుకుని సోమవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడిగంటి రాజన్న మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించి భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, మండల నాయకులు బాబుగౌడ్, బాణాల యాకయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి..

నవతెలంగాణ-పెద్దవంగర:

ఇంటి మరమ్మత్తులు చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓ రైతు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కొరిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బీనబోయిన భిక్షం (46) గొర్రెల కాపరి వృత్తిని కొనసాగిస్తూ, తనకున్న కొద్దిపాటి పొలం సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం తన ఇంటికి మరమ్మత్తులు చేపట్టారు. ఈక్రమంలో సాయంత్రం ఇంటి గోడకు వాటర్ కొట్టి, విద్యుత్ లైట్ మారుస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మతుడికి భార్య భాగ్యమ్మ, ఇద్దరు కూతుర్లు సమత, మమతలు ఉన్నారు. కళ్ళముందే కన్న తండ్రి విగతజీవిగా పడి ఉండడం చూసి కూతుర్లు, భార్య గుండెలవిసేలా రోది ,స్తున్నారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలు ముకున్నాయి..

సీఎం కప్ దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలి

నవతెలంగాణ-గార్ల:

సీఎం కప్ క్రీడలలో భాగంగా మండలంలోని మండల పరిది లో క్రీడలు ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ క్రీడాలకు దరఖాస్తు చేసుకున్న క్రీడాకారులు ఆన్‌లైన్ దరఖాస్తు లను మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నేడు (మంగళవారం) అంద జేయాలని ఎంపీడీవో మంగమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మూత పడే పరిస్థితిలో వసతిగృహం



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని (సోషల్ వెల్ఫేర్) గిరిజన ఎస్సీ,ఎస్టీ,బిసి సంక్షేమ వసతి గృహంపై ఏటూర్‌నాగారం ఐటిడిఏ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, వసతి గృహం వార్డెన్ చుట్టం చూపులా రావడంతో విద్యార్థుల సంఖ్య పడిపోయి మూత పడే పరిస్థితి దాపురించింది. వసతిగృహంలో మౌలిక వసతులైన తాగునీరు, విద్యార్థులు స్నానాలు చేసే గ్లిజర్స్, ఆర్వో ప్లాంట్ చెడిపోయి ఏండ్లు గడుస్తున్న పట్టించుకున్న నాథులు కరువయ్యారు. సోమవారం ఐటిడిఏ అధికారులు తూతుమంత్రంగా రహస్యంగా పరిశీలన చేపట్టి హడావిడి చేయడం కనిపించింది. అధికారులు తనిఖీలతో వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య పెరిగి, సకల వసతులు కలిగేనా ? లేదా వసతిగృహం మూత పడేనా అనే సందేహాలు పలువురు నుంచి వెలువడుతున్నాయి.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో సో మవారం మండలంలోని రుద్రారం, కొయ్యూర్, పెద్దతూండ్ల గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ వల్లనే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందన్నారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, డైరెక్టర్ సంగ్గెం రమేష్, కాంగ్రెస్ నాయకులు చిగురు సదయ్య, బోగే మల్లయ్య, చంద్రగిరి సంపత్, అశోక్, చంద్ర మోహన్, గట్టయ్య, మహేష్, సురేష్ పాల్గొన్నారు.



కేటీకే ఓసీ-3 ప్రాజెక్ట్‌లో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బసవరాజుపల్లి గ్రామంలో ఉన్న కెటికె ఓసి త్రీ ప్రాజెక్టులో సోమవారం 55వ వార్షిక భద్రత పక్షోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మేనేజర్‌లు భాను ప్రసాద్, రాంబాబు, శ్రీనివాస్, హాజరయ్యారు. ఈ సందర్భంగా మేనేజర్ భాను ప్రసాద్ మాట్లాడుతూ భద్రత అనేది మన జీవితంలో అత్యంత ప్రాముఖ్యమైన అంశం. ఉద్యోగులు మైనింగ్ ప్రదేశంలో ప్రతి సమయంలో భద్రతా నిబంధనలను పాటించాలన్నారు. ఆచరణ ఇంటి నుంచే ప్రారంభమవుతుందన్నారు. భద్రతా పక్షోత్సవం కార్యక్రమాలు ఉద్యోగుల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు. యూనియన్ నాయకులు మరియు అధికారులు కూడా భద్రతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసి, ఉద్యోగులను ప్రోత్సహించారు.



శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు : ఎస్సై అశోక్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

రౌడీ షీటర్లు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై అశోక్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రౌడీ షీటర్‌లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ రౌడీ షీటర్లపై ఎప్పటికప్పుడు పోలీసు నిఘా ఉంటుందని దందాలు వసూళ్లకు, దౌర్జన్యాలకు తెగబడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే సహించేది లేదన్నారు. ప్రజాప్రతినిధుల సంఘాల పేర్లతో అధికారులను ప్రజాప్రతినిధులను ఇబ్బందులకు గురి చేస్తూ నూతన సంవత్సర వేడుకల పేరుతో అక్రమ డబ్బులు వసూలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఎవరైనా రౌడీషీటర్లు అధికారులను డబ్బులు అడిగితే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ ప్రతి సోమవారం జరిగే కౌన్సిలింగ్‌కు తప్పకుండా హాజరు కావాలన్నారు.



కంపెనీ అభివృద్ధికి పాటుపడాలి

రిపోర్ట్ చేసిన 20 మంది మేనేజ్మెంట్ ట్రైనీ ఉద్యోగులు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి కంపెనీ లో మేనేజ్మెంట్ ట్రైనీ(మైనింగ్)గా ఎంపిక అయి ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. భూపాలపల్లి ఏరియాకి పోస్టింగ్ ఇవ్వబడిన 20మంది మేనేజ్మెంట్ ట్రైనీ (మైనింగ్) ఉద్యోగులు సోమవారం జీఎం రాజేశ్వర్ రెడ్డిని కలిసి రిపోర్టు చేయడం జరిగింది. ఇటీవల సింగరేణిలో మేనేజ్మెంట్ ట్రైని (మైనింగ్) ఉద్యోగులను కంపెనీ వ్యాప్తంగా ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా 20 మందిని భూపాలపల్లి ఏరియాకి కేటాయించారు. కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం కవీంద్ర, ఏజీఎం జ్యోతి, చీటికే ఓసి టు ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట రామరెడ్డి, పర్సనల్ మేనేజర్ మారుతి, ఎస్టేట్ ఆఫీసర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం ఆఫీసు కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం జరిగింది. ఏరియాలోని అన్ని గనుల హెచ్‌ఓడిలతో జీఎం రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కంపెనీ స్థితి గతులు ,ఉత్పత్తి, ఉత్పాదకత తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం కవీంద్ర, ఏజీఎం ఎస్. జోతి, కేటికే ఓసి టు ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట రామరెడ్డి, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఏసీఎంఓ డాక్టర్ పద్మజ, అధికారులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నూతన జిల్లా అధ్యక్షులు కర్ణాకర్‌కు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్



భూపాలపల్లిలో ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో భూపాల పల్లి జిల్లా అధ్యక్షుడిగా బట్టు కరుణాకర్ ఎన్నికైన విషయం విధితమే. సోమవారం సాయంత్రం ఆయనను ఎన్ఎస్‌యుఐ మహాదేవపూర్ మండల అధ్యక్షులు పిప్పి రెడ్డి రంజిత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అన్ని శాఖల జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై దృష్టి సారించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన 25 దరఖాస్తులను స్వీకరించి పరిష్కరానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం చాలా ముఖ్యమని, ప్రతి శాఖలో ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, సమస్యల పరిష్కారానికి సమయానుకూలంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారం తర్వాత దరఖాస్తుదారునికి సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తులు పరిష్కరించిన వెంటనే ప్రజావాణి వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో టెన్షన్ టెన్షన్

- మావోయిస్టుల బంద్ నేపథ్యంలో మూతపడ్డ దుకాణాలు
- పోలీసుల విస్తృత తనిఖీలు



నవతెలంగాణ-వెంకటాపురం

పిఎల్‌జిఏ వారోత్సవాల చివరి రోజు కావడం, ములుగు జిల్లా ఎటునాగారం మండలం చెల్పాకలో జరిగిన ఎన్కౌంటర్‌కు నిరసనగా మావోయిస్టులు సోమవారం తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మావోయిస్టులు ఎటువంటి చర్యలకు పాల్పడకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. అర్ధరాత్రి నుండి ప్రత్యేక బలగాలు ఏజెన్సీ సరిహద్దు ప్రాంతంలో జల్లెడ పడుతున్నాయి. ప్రధాన రహదారులపై ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేపట్టడంతో ఏజెన్సీలో టెన్షన్ వాతావరణం నెలకొంది.

డిసెంబర్ 1న చెల్పాక గ్రామపంచాయతీ అడవుల్లో పోల్ కన్నవాగు వద్ద గ్రేహౌండ్స్, పోలీసుల కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు ఎన్కౌంటర్లో మృత్యువాత పడ్డారు. పోలీసులకు అప్రూవరుగా మారిన ఇన్ ఫార్మర్ ద్వారా భోజనంలో విషమిచ్చి అతి దగ్గర నుంచి కాల్చి చంపారని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేక విడుదల చేశారు. పథకం ప్రకారం జరిపిన కాల్పుల్లో రాష్ట్ర కమిటీ సభ్యులు పాపన్న అలియాస్ భద్రు, తోపాటు మరో ఆరుగురు ఎన్కౌంటర్లో మృతి చెందారని. ఈ ఎన్ కౌంటర్‌కు నిరసనగా తెలంగాణ బందుకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో మండల కేంద్రంలో పెట్రోల్ పంపుతో పాటు, వ్యాపార దుకాణాలన్ని మూసివేశారు. పోలీసులు దగ్గరుండి తిరిగి దుకాణాలను తెరిపించే ప్రయత్నం చేశారు. మావోయిస్టులు తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో తెలంగాణ - ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం, ములుగు, మాదాపూర్ జిల్లాల సరిహద్దు ప్రాంతం నుంచి చతిస్గడ్ రాష్ట్రం నుంచి తెలంగాణలోకి మావోయిస్టులు వచ్చే ప్రమాదం ఉందని పసిగట్టిన పోలీసులు గోదావరి పరివాహక ప్రాంతాల పైడేగ కన్ను వేశారు. డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టారు. తెలంగాణ బందుకు మావోయిస్టులు పిలుపునిచ్చిన నేపథ్యంలో భద్రాచలం, ములుగు జిల్లాల పోలీసులు అప్రమత్తమయ్యారు సరిహద్దు ప్రాంతాల్లోని గిరిజన గ్రామాల్లో సిఆర్పిఎఫ్, తెలంగాణ రాష్ట్ర అదనాబలగాలు, పోలీసులు క్షుణ?ంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. నూతన వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. వెంకటాపురం సర్కిల్ పరిధిలో సీఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో వెంకటాపురం, పేరూరు ఎస్ఐలు ఎస్సైలు కె తిరుపతిరావు, గుర్రం ప్రసాద్ ప్రధాన రహదారులపై వాహనా తనిఖీ చేపట్టారు. వాహనదారుల వివరాలు, వాటి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తు న్నారు. అలాగే మావోయిస్టుల బంద్ సందర్భంగా నైట్ బస్సు సర్వీసులను రద్దు చేశా రు. దాంతో భద్రాచలం నుండి వెంకటాపురం, పేరూరు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంద్ నేపథ్యంలో టార్గెట్లను పోలీసులు అప్రమత్తం చేశారు. రాజకీయ నాయకులు గ్రామాల్లోకి వెళ్లొద్దని వెళ్లిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. మండలంలో పెట్రోల్ బంకు తోపాటు, వ్యాపార దుకాణాలన్నీ మూసి వేయడంతో పోలీసులు దుకాణాలను తెరిపించే ప్రయత్నం చేశారు. దీంతో ఏజెన్సీ గ్రామాల్లో ఏ క్షణంలో ఏం జరుగు తుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు.

మహిళల అభ్యున్నతే లక్ష్యం

రెడ్డి మహిళా సంక్షేమ సంఘం మండల అధ్యక్షురాలు గోలి వినోద



నవతెలంగాణ-గోవిందరావుపేట

మహిళల అభ్యున్నతే లక్ష్యంగా రెడ్డి మహిళా సంక్షేమ సంఘం అభివద్ధికి పాటుపడతానని సంఘం అధ్యక్షురాలు గోలి వినోద అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయంలో నూతన అధ్యక్షురాలు గోలి వినోద విలేకర్లతో మాట్లాడారు. తనను సంఘం మండల అధ్యక్షురాలిగా ఎన్నుకున్నందుకు అందరికి కతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా, సామాజికంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని అన్నారు. ఆమెవెంట మహిళల కమిటీ గౌరవ అధ్యక్షురాలు బొమ్మినేని లలిత, ఉపాధ్యక్షురాలు యాస పూలమ్మ, ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి రమాదేవి, కోశాధికారి రెండేడ్ల భారతమ్మ, ప్రచార కార్యదర్శి సూదిని లావణ్య, కార్యదర్శులు సామ కవిత, పుల్యాల రజిని, చాపల ఉమాదేవి, ఆవాల నాగమణి, కందాల పద్మ, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టీఎస్ఎస్‌పీ రిజర్వు ఇన్‌స్పెక్టర్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీభవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో సోమవారం రేగొండ టీఎస్ఎస్‌పి రిజర్వు ఇన్‌స్పెక్టర్ కుమ్మరి చంద్రన్న ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గోశాల గోమాతలకు దానా బస్తాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగరాజు, కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. గోశాలకు దానా బస్తాలు అందజేసిన చంద్రన్నకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

పట్టాభి రామలయానికి చెక్కు అందజేత



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయం రేకుల షెడ్డు కోసం సోమవారం సూర్యదేవర స్రవంతి కార్తీక్ దంపతులు చెక్కు అం దజేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. సూర్యదేవర ప్రకాష్ గుప్తా జ్ఞాపకార్థం రూ.51,000 విలువైన చెక్కును ఆలయ కమిటీకి అందజేశారు. ఆలయ అర్చకులు ముసునూరి నరేష్, ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన గౌడ్, రౌతు వెంకన్న, పోశాల కిషోర్, మార్క రమేష్ పాల్గొన్నారు.

అడిషనల్ ఎస్పీకి నాయకుల సన్మానం



నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్‌ను సోమవారం మాజీ ఎంపీపీ కావటి రజిత రవీందర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. చెల్పూర్ గ్రామానికి చెందిన రాందాస్ సంపత్, రాందాస్ ప్రభాకర్ రాందాస్ రవీందర్, అన్నం సాంబమూర్తి, సాగర్ల కళ్యాణ్, అడపా చిన్న రాజు కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

'బండ కిషోర్'కు శుభాకాంక్షలు : శశిధర్ రావు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన బండ కిషోర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా ఇదే గ్రామానికి చెందిన బ్రిలియంట్ గ్రామర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ వాలా శశిధర్ రావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- టీపీఎస్ఏప్ మండల అధ్యక్షుడిగా రాజుయాదవ్



నవతెలంగాణ-మల్హర్‌రావు

తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలం గాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ (టీపీఎస్ఎ)మండల నూతన అధ్యక్షుడు చెలకల రాజుయాదవ్ కోరారు. సోమవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో కలిసి ఎంపీడీఓ కె శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. వివిధ శాఖలకు సంబంధించిన పనులను కూడా సర్వేల రూపంలో అవి శ్రాంతిగా కార్యదర్శులతో పనులు చేయించడం సరికాదన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. కార్యదర్శుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో. మండలలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు మల్లికార్జున్, సతీష్, సాయి చరణ్, భాస్కర్‌రెడ్డి, శివకుమార్, దేవేందర్ రెడ్డి, శరత్చంద్ర, సునీత, రజిత పాల్గొన్నారు.



టాలెంట్ టెస్ట్ విజేతలకు అభినందనలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్‌లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల(బాలుర)లో జరిగిన మండలస్థాయి బయాలజీ టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని 8ఉన్నత పాఠశాలలు పాల్గొన్నాయి. కాగా ఇంగ్లిష్ మీడియంలో ఏ విగ్నేష్(జెడ్పిఎస్ఎస్-బాలికలు, మహాదేవపూర్) ప్రథమస్థానం, పి అభినేశ్వర్ మణి(జెడ్పిఎస్ఎస్-సూరారం) ద్వితీయస్థానం సాధించారు. తెలుగు మీడియంలో కె అలేఖ్య (జెడ్పిహెచ్ఎస్ కాళేశ్వరం) ప్రథమ స్థానం, కె వంశీకష్ణ(జెడ్‌పిఎస్ఎస్-బాలురు-మహాదేవపూర్) ద్వితీయ స్థానం సాదించారు. ఇక్కడ ప్రథమ ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులు ఈనెల 18న భూపాలపల్లిలో జరగబోయే జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈఓ ప్రకాష్ బాబు ప్రశ్న పత్రాలు ఓపెన్ చేసి పరీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ బాబు మాట్లాడుతూ... ఇలాంటి టాలెంట్ టెస్ట్ వల్ల విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయొచ్చన్నారు. తెలంగాణా బయాలజీకల్ సైన్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. స్కూల్ కాంప్లెక్స్ జెడ్పిఎస్ఎస్ బాయ్స్ మహాదేవ పూర్ ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, భాస్కర్, సువర్ణ, మేరీబాయి, పద్మ పాల్గొన్నారు. కాగా టీబీఎస్ఎఫ్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బి ప్రభాకర్ రెడ్డి హాజరై విజేతలకు జ్ఞాపికలు అందించి అభినందించారు.

కాళేశ్వరం ఆలయంను సందర్శన



నవతెలంగాణ-మహాదేవపూర్

శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వరస్వామిని సోమవారం తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్ గౌడ్ సతీసమేతంగా దర్శించుకున్నారు. శుభనంద దేవి ఆలయంలో ఆలయ అర్చకులు వారిని సన్మానించారు. అనంతరం శంకర్ గౌడ్ మాట్లాడుతూ... కాళేశ్వరం నుండి భూపాలపల్లి వరకు నేషనల్ హైవే శంకుస్థాపన చేసినప్పటికీ పనులు జరగడం లేదని, నేషనల్ హైవేని త్వరగా పూర్తిచేయాలని కోరారు. స్థానిక జనసేన నాయకులు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దష్టికి తీసుకెళ్తారాని అన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ చూపి త్వరగా నేషనల్ హైవే పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఆయన వెంట జర్రిపోతుల సనత్ కాల్వ రాజశేఖర్, షేక్ దీన్ మహ్మద్, శేషజ్వల రాజేష్,పాలోజు అవినాష్,నార రవికాంత్,బుర్రి రాకేష్,బిరెళ్ళి సుమన్, రాజు,ప్రశాంత్, సాగర్ ,సురేష్,తదితరులు ఉన్నారు.



మినీ మేడారానికి 'భగీరథ' నీరు

ఈఈ మాణిక్యారావు

నవతెలంగాణ -తాడ్వాయి

వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 12వ తేదీ నుండి 15వ తేదీ వరకు నాలుగు రోజులు జరిగే మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులకు తాగు నీటి సౌకర్యార్థం రూ.24.70లక్షలతో తాగునీరు ఏర్పాటు చేస్తున్నట్లు మిషన్ భగీరథ ఈఈ మాణిక్యారావు తెలిపారు. సోమవారం మేడారం సందర్శించి వనదేవతలను దర్శించుకున్నారు. పరిసరాలను, మిషన్ భగీరథ ట్యాంకులను పరిశీలించారు. మినీ జాతరకు ప్రధాన ప్రాంతాల్లో పైప్ లైన్ ద్వారా నీటిని అందించినట్లు తెలిపారు. మినీ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తాగునీటిని అందించనున్నట్లు తెలిపారు. ఎక్కువ రద్దీ ఉండే ప్రాంతాలు క్యూలైన్లు, చిలకలగుట్ట, ఆర్టిసి బస్టాండ్, జంపన్న వాగు వంటి ప్రాంతాల్లో నల్లాల ద్వారా సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆలయం లోపల క్యూలైన్లో కూడా డ్రమ్ముల ద్వారా దాహార్తిని తీర్చనున్నట్లు తెలిపారు. మినీ మేడారం జాతరకు వచ్చే వారికి ఎలాంటి మంచినీటి కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు తీసుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట డీఈ సునీత, సతీష్ కుమార్, ఏఈ నవీన్ ఉన్నారు.



ముందస్తు అరెస్ట్ హేయమైన చర్య

- సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు గడ్డం అరుణ

నవతెలంగాణ -తాడ్వాయి

ప్రజాపాలన చెప్పుకుంటున్న కాంగ్రెస్, రేవంత్ సర్కార్ ఉదయం నాలుగు గంటలకే మాజీ సర్పంచులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో బంధించడం హేయమైన చర్య అని సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు గడ్డం అరుణ అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ సర్పంచుల అక్రమ అరెస్టులను బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. 10 నెలల కింద అప్పులు తెచ్చి పనులు చేసిన వాటికి బిల్లులు అడిగితే అక్రమంగా అరెస్టు చేస్తున్నారని అన్నారు. చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు డబ్బులు ఉండవు.. పెద్ద పెద్ద బడా కాంట్రాక్టర్లకు కమిషన్ల కోసం బిల్లులు చెల్లించేందుకు డబ్బులు ఉంటాయా అని ప్రశ్నించారు. ఇప్పటికే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని పారిశుద్ధ్యం పడకేసిందన్నారు. అరెస్టు చేసిన మాజీ సర్పంచులను వెంటనే విడుదల చేసి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జాజ చంద్రం, గుర్రం రమా సమ్మిరెడ్డి, గొంది శ్రీధర్, చిడం బాబురావు, పుల్లూరి గౌరమ్మ, గౌరవమైన నాగేశ్వరరావు, నూశెట్టి సరితా రమేష్, వట్టం సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



రాంబాబుకు అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామానికి చెందిన గోస్కుల రాంబాబు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు అందుకున్నాడు. ఈ నెల 8న ఢిల్లీలోని అంబేద్కర్ పంచాక్షరి క్షేత్రంలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానం జరిగింది. భారతీయ దళిత సాహిలి అకాడమీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎస్ పి సుమనాక్ష ర్ చేతుల మీదుగా రాంబాబు అవార్డు అందుకున్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసు కెళ్లడంతోపాటు సామాజిక సేవలో పాల్గొనడం ఇలాంటి అనేక సేవలను గుర్తించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రామ్మూర్తి రాంబాబు సేవలను గుర్తించి ఎంపిక చేశారు. దీంతో సోమవారం ములుగు జిల్లా వ్యాప్తంగా రాంబాబుకు అవకాశం దక్కడం పట్ల మాల మహానాడు సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. అనంతరం రాంబాబు తన సేవలను గుర్తించినందుకు పసుల రామ్మూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.



ఇన్‌చార్జి ఎంఈఓకు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల ఇన్‌చార్జి ఎంఈఓగా ప్రకాష్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు మహాదేవపూర్ ఉర్దూ మీడియం హైస్కూల్‌లో హెచ్‌ఎంగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు.

వసతిగృహం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల కేంద్రంలో వసతి గృహం ఏర్పాటు చేయాలని ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎంఈఓకు వినతిపత్రం అందజేసి వారు మాట్లాడారు. టేకుమట్ల మండలంలో పేద విద్యార్థుల కోసం వసతి గృహం లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇతర గ్రామాల నుంచి టేకుమట్ల మండల కేంద్రానికి వచ్చి చదువుకొని తిరిగి ఇంటికి వెళ్లే పరిస్థితి ఉన్నదని అన్నారు. టేకుమట్ల మండలంగా ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్నా హాస్టల్ సౌకర్యం లేదని అన్నారు. సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లానని హామీనిచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్‌కుమార్, ఎంఎస్ఎఫ్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్, ఎంఎస్పీ జిల్లా నాయకుడు నాయకులు రామచందం, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు శంకర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
మంగళవారం డిసెంబర్ 10, 2024

సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-టేకుమట్ల

స్వరాష్ట్ర కలను సాకారం చేసి సకల జనుల జీవితాల్లో వెలుగులు నింపి బంగారు తెలంగాణకు బాటలు వేసిన తల్లి సోనియమ్మ జన్మదినం సం దర్భంగా సోమవారం మండలంలో కేక్ కట్ చేసి సోనియా గాంధీ చిత్రపటా నికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, జిల్లా నాయకుడు దొంతుల శ్రీను మండల నాయకులతో కలిసి స్థానిక జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, ఓబీసీ నియోజకవర్గ చైర్మెన్ ఓరుగంటి శేఖర్, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నాంపల్లి వీరేశం, బొల్లికొండ రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ మాదం కొమరయ్య, కోశాధికారి శాస్త్రాల కిరణ్, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు బండ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కనుమర్లల సంపత్, కిరణ్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల యశ్వంత్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోలుగూరి అనిల్, టేకుమట్ల టౌన్ అధ్యక్షులు క్రాంతిగౌడ్, యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు నూనెటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎస్ఎ ఉద్యోగులను
క్రమబద్దీరణ చేయాలి

టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు వి దిలీప్

నవతెలంగాణ - ములుగు

ఎస్ఎస్ఎ ఉద్యోగులను క్రమబద్ధీరణ చెయ్యాలని టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు వి దిలీప్ డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలను సోమ వారం సందర్శించి టిపిటిఎఫ్ సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగస్తుల దీక్షలకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ సంద ర్భంగా దిలీప్ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో ఎస్ఎస్ఎ ఉద్యో గులు లేకుంటే విద్యా కార్యాలయాలు నడవలేని స్థితిలో ఉన్నవి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఎన్నికల హామీగా ఎస్ఎస్ఎ ఉద్యోగులకు యిచ్చినటువంటి హా మీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అసలు అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగుల నియామకం అనేదే రాజ్యాంగ హక్కుల సూర్తికి విరుద్ధమని అన్నారు. ఒప్పంద ప్రాతిపదిక పేరుమీద ఉద్యోగుల శ్రమ దోపిడీకి ప్రభుత్వాలే పాల్పడటం సిగ్గు చేటని అన్నారు. గత ప్రభుత్వాలు లెక్చరర్ పోస్టులను క్రమబద్ధీక రించడం జరిగిందని, కానీ ఎస్ఎస్ఏ ఉద్యోగుల న్యాయమైన డి మాండ్ల పట్ల మీనమేషాలు లెక్కించడం సరైంది కాదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును ప్రభుత్వం అమలుపర్చకుండా కాంట్రాక్టు ,అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించా లని అన్నారు. ఈ ప్రాంతానికి చెందిన మంత్రి సీతక్క కూడా గతంలో వారి సమ్మెకు మద్దతు తెలిపిందన్నారు. వారి ప్రభుత్వం వస్తే క్రమబద్ధీకరణ చేస్తామని హామీనిచ్చిందని, ప్రత్యేక చొరవ తీసుకుని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అందరికి టైం స్కేల్ ఇప్పించేలా కృషి చేయాలని దిలీప్ డిమాండ్ చేశారు.



మాజీ జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన దూడపాక శ్రీనివాస్ తాత లింగయ్య ఇటీవల మతిచెం దారు. సోమవారం బాధిత కుటుంబాన్ని మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రాంబాబు, మిట్టపల్లి బాలు రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జయంతి







నవతెలంగాణ-మహదేవపూర్

సోనియా గాంధీ పుట్టినరోజును పురస్కరించుకొని మహదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీపాదచౌక్ వద్ద సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, ప్యాక్స్ చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ రాణిబాయి, యూత్ పట్టణ అధ్యక్షులు ఎండీ నయీమొద్దీన్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు రంజిత్ రెడ్డి, మహిళ నాయకురాలు కుంభం పద్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వామన్ రావు,వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆకుతోట సుధాకర్ రామారావు, కోట సమ్మయ్య చక్రం, చెకుర్తి శంకర్, అక్రం, నాగరాజు, ధర్మయ్య, యూత్ నాయకులు మొహమ్మద్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

రాపెల్లికోట గ్రామంలో...

మహాదేవపూర్ మండలంలోని రాపల్లి కోట గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాపెల్లికోటలో గ్రామశాఖ, సీనియర్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

మహాముత్తారం మండలకేంద్రంలో...

తెలంగాణ ప్రధాత, త్యాగశీలి, 4 కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం సహకారం చేసిన సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని మహాముత్తారం మండల కేంద్రంలో సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిలో పూడికతీతకు స్వస్తి !

కొత్తగా 21 పనులకే ఉపాధి పరిమితం

గ్రామాల్లో పనులు గుర్తిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసింది. గ్రామాల్లో పేదలకు దండిగా ఉపాధి లభించే చెరువుల్లో పూడిక తీత పనులకు స్వస్తి పలికింది. ఇక మీదట చెరువులు, కెనాల్స్ లో ఎలాంటి పనులు చేపట్టవద్దని గ్రామీ ణాభివృద్ధి శాఖకు సూచించింది. దీంతో కూలీలు ఉపాధికి దూరమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అయితే ఆరు కేటగిరీల్లో కొత్తగా 21 రకాల పనులతో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని నిర్ణ యం తీసుకుంది. ఈ పనుల్లో కూలీలకు పని చేసేందుకు ఎంత వరకు అవకాశం లభిస్తుందో తెలియదు. ఇటు ఈ నెలా ఖరు నాటికి పనులు గుర్తించి వాటి అం చనాలను సిద్ధం చేసి పంపించాలని అధి కారులకు ఆదేశాలు వచ్చాయి. గ్రామ స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామసభలు నిర్వహించి పనులు గుర్తించే పని లో నిమగ్నం అయ్యారు. గుర్తించిన పనుల ను 2025 మార్చిలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు కూడా విధించింది.

కాగా మల్హర్‌రావు మండలవ్యాప్తంగా 15 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో 8441 జాబ్ కార్డులు ఉండగా 18,752 కూలీలు ఉన్నారు. ఇప్పటి వరకు వంద రోజులు పూర్తి చేసిన కూలీలు 35మంది ఉన్నారు. వారందరు ఉపాధికి దూరమవుతామనే అపోహలో ఉన్నారు.

> **గడువులోగా పనులు పూర్తి చేస్తాం**
>
> ఉపాధి హామీలో ఇచ్చిన పనులు ఈ నెలాఖరు నాటికి గుర్తిస్తాం. ప్రభుత్వం విధించిన గడువులోగా పనులను పూర్తి చేయడానికి ప్రణాళిక రూపొందిస్తాం. కూలీలకు ఉపాధి లభించేలా పనులు కల్పిస్తాం.
>
> -ఏపీఓ హరీష్,
> ఉపాధిహామీ చట్టం

మహిళా శక్తికి భరోసా..

మహిళా సంఘాల సభ్యులందరికీ ఉపాధి భరోసా కల్పించేలా ఉపాధిహా మీలో భాగస్వాములను చేసింది ప్రభుత్వం. వీరిని స్వయం ఉపాధి వైపు మళ్లించేలా రుణాలిచ్చి ఆవులు, మేకలు, చేపల పెంపకం చేపట్టేలా చేస్తారు. పశు వుల షెడ్లు, వర్మి కంపెస్టు, ఆజోల మొక్కల పెంపకం, బీడు భూముల ఆ భివ ద్ధి చేయనున్నారు. పశువుల షెడ్లు, వర్మి కంపో స్టు షెడ్లు మండలానికి పది చొప్పున, అలాగే పౌల్ట్రి షెడ్లు మండ లానికి ఒకటి చొప్పున నిర్మించనున్నారు.

పొలం బాటలు..

పల్లెల్లో పంట ఉత్పత్తులు ఇంటికి చేర్చడానికి మట్టిదారుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ప్రతీ నియోజకవర్గంలో 20 కిలో మీటర్లు మట్టిరోడ్లు వేసుకోవచ్చు. గతంలో ఎక్కువ సంఖ్యలో ఉండే మట్టి రోడ్ల సం ఖ్యను కేంద్ర తగ్గించింది.

మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం...

గ్రామాల్లో ఇంటింటి వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపట్టను న్నారు. కనీసం మండలానికి పది చొప్పున నిర్మించాలని లక్ష్యాన్ని పెట్టుకు న్నారు. అలాగే పాఠశాలల్లో మండలానికి ఒకచోట టాయిలె ట్ల నిర్మాణం, మండ లానికి కిలోమీటరు చొప్పున సీసీ రోడ్డు వేయాలని నిర?యించారు. ఈ ఏడాది సీసీ రోడ్ల నిర్మాణాలను కేంద్రం తగ్గిం చింది. అలాగే అంగన్వాడీ భవనాలు మండలానికి ఒకటి చొప్పున, గ్రామ పంచాయతీ భవనాలను మం డలానికి రెండు చొప్పున నిర్మించనున్నారు.

జలనిది.....

జలసంరక్షణలో ప్రజలను భాగస్వామ్యం చేయడం.ఇంటింటా ఇంకుడు గుంతలు పారం పాండ్లు,ఇంటి పైకప్పు భాగంలో కురిసిన నీటిని భూగర్భంలోకి ఇంకించేలా (రూఫ్ ట్యాప్ హార్వెస్టింగ్ స్ట్రక్షర్) చేతిపంపుల వద్ద ఇంకుడు గుంతలు, కందకాలు తవ్వడం, చెక్ డ్యామ్‌లు కట్టేలా చర్యలు తీసుకో నున్నారు. చెక్ డ్యామ్ లు మండలానికి ఒకటి, పారం పాండ్లు మండలానికి ఐదు కట్టనున్నారు.

పండ్ల తోటలు..

ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పండ్ల తోటల ద్వారా రైతులను ప్రోత్సహించ డం, వారికి రాయితీపై బిందు సేద్యం పరికరాలు ఇచ్చేలా చేస్తారు. మండలం లో 50 వేలఈత, తాటి వనా లను పెం చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పండ్ల తోటలను మండలానికి ఐదెకరాల్లో పెంచేలా. లక్ష్యాన్ని పెట్టుకున్నారు. ఇం దుకు అవసరమైన నర్సరీలను సిద్ధం చేయనున్నారు.

పెరిగిన వేతనాల ప్రకారం జీతాలు చెల్లించాలి

తెలంగాణ విద్యుత్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పెరిగిన వేతనాల ప్రకారం అన్ మ్యాన్ కార్మికులకు జీతాలు చెల్లించాలని తెలంగాణ విద్యుత్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు కోసరి భాస్కర్ అన్నారు. సోమవారం భూపాలపల్లి సబ్ డివిజనల్ సూపరింటెండెంట్ మల్చూర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ప్రస్తుతానికి అన్ మ్యాన్ వర్కర్లకు పెరిగిన వేతనాలకు అనుగుణంగా స్కిల్డ్ వేతనం రూ. 15660 ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ, కాటారం భూపాలపల్లి, చిట్యాల సబ్ డివిజన్ పరిధి కాంట్రాక్టర్లు రూ. 14వేలు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. ఇదేమిటి అని ప్రశ్నిస్తే మేం ఇంతే ఇస్తాం దిక్కు వున్నా చోట చెప్పుకోమంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. అన్‌మాన్డ్ కార్మికులకు తగిన న్యాయం చేయాలని కోరారు. లేదంటే రాబోవు రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



సైన్స్ పై ఆసక్తిని పెంచుకోవాలి: ఎంఈవో

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో సోమవారం బయోసైన్స్ టీచర్స్ ఫోరం మండల స్థాయి టాలెంట్ టెస్టులను ఇనుగుర్తి కన్వీనర్ కె.యాకయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈపోటీలలో ఇనుగుర్తి, చెట్లముప్పారం, మేచరాజుపల్లి, కోమటిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ జె.రూపారాణి పాల్గొని మాట్లాడుతూ ఇలాంటి పోటీల వల్ల విద్యార్థులలో సైన్స్‌పై ఆసక్తి కలిగించడానికి, సృజనాత్మకతను పింబోదించుకోవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈపోటీలలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు. ప్రథమ బహుమతి మేచరాజుపల్లి హై స్కూల్ ఎస్.ప్రశాంతి, ద్వితీయ బహుమతి ఇనుగుర్తి హైస్కూల్ పి.వర్షిత, బి.అనూష, బి.కళ్యాణిలను జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండలంలోని బయోసైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేసిన డబ్బులతో కలిపి బోనస్ వేయాలి



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో కో-ఆపరేటివ్ బ్యాంకు వారు ధాన్యం కొనుగోలు చేస్తున్న సెంటర్‌ను ఎంసీపీఐయూ, ఏఐసీటీయూ ఆధ్వర్యంలో సోమ వారం సందర్శించారు. ఈసం దర్భంగా ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ రైతుల వద్దనుండి కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు రూ.2320 మాత్రమే ఖాతాల్లో జమ అవుతున్నాయని, బోనస్ డబ్బులు 2,3 రోజుల తరువాత ఖాతాల్లో పడుతున్నాయని అక్కడి రైతులు మా దృష్టికి తీసుకువచ్చినారని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కొనుగోలు చేసిన డబ్బులతో పాటు బోనస్ డబ్బులను కూడా కలిపి వేయాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎంసీపీఐయూ నాయకులు దారావత్ రమేష్, ఏఐసీటియూ నాయకులు కె.శ్రీనివాస్, ఎస్.యాకయ్య, జి.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలపై పోరాడాలి

నవతెలంగాణ-గార్ల:

కేంద్రంలో బిజెపి పార్టీ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై రైతాంగం పోరాటాలను ఉధృతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఎస్.మనోహర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీ సరిహద్దుల్లో గిట్టుబాటు ధర కావాలని, పండించిన పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, మూడు నల్ల చట్టాలను ఎత్తివేయాలని, పంటలకు భీమా సౌకర్యం కల్పించాలని, అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని గత నాలుగు సంవత్సరాలుగా పోరాడుతున్న రైతులపై లాఠీలు, తూటాలతో టీఆర్ గ్యాస్ ప్రయోగించి బయోత్పాతం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగ సమస్యలను, రుణమాఫీ, రైతు భరోసా పూర్తిగా అమలు చేయలేదని చెప్పారు. మండల కేంద్రంలో డిసెంబరు 20, 21 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఎఐకేఎంఎస్ రాష్ట్ర శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈసమావేశంలో పి.వెంకన్న, జి. వెంకన్న, జీవీ, నరసయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



హనుమకొండ



700 గ్రాముల గంజాయి పట్టివేత

నవతెలంగాణ-ధర్మసాగర్

అనుమానస్పద స్థితిలో తిరుగుతున్న వ్యక్తి దగ్గర నుంచి 700 గ్రాముల గంజాయి పట్టివేత ఘటన సోమవారం చోటు చేసుకుందని ఎస్సై ఇ.నరసింహారావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమవారం విధుల్లో భాగంగా తమ సిబ్బందితో స్టేషన్ పెండ్యాల ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తుండగా స్టేషన్ పెండ్యాల రైల్వే స్టేషన్ దగ్గరలో మునిగాల మనోహర్ తండ్రి రవీందర్, వయసు 23 నివాసం స్టేషన్ పెండ్యాల అను వ్యక్తి తన చేతిలో ఒక తెల్లటి సంచో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అతని ని పట్టుకొని విచారించగా అతను చేతిలో గల సంచిలో సుమారుగా 700 గ్రాముల గంజాయి దొరికిందని తెలిపారు. వెంటనే అతనిని అదుపులోకి తీసుకొని తగు చర్య నిమిత్తం అతనిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

పెండింగ్‌లో ఉన్న కార్యదర్శుల సమస్యలను పరిష్కరించండి

నవతెలంగాణ-ధర్మసాగర్

పెండింగ్‌లో ఉన్న కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని టీపీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకారపు సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అనిల్ కుమార్‌కి డిమాండ్లతో కూడిన మెమోరాండానిన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చేయూత పథకాన్ని ప్రారంభించాలని వినతి

నవతెలంగాణ-గార్ల:



అంబేద్కర్ చేయూత (దళిత బంధు) పథకం కింద అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాన్ని వర్తింపచేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గిన్నారపు మురళీ తారక రామారావు డిమాండ్ చేశారు. అంబేద్కర్ చేయూత పథకాన్ని అమలు చేయాలని దళిత సంఘాల అధ్వర్యంలో సోమవారం తహశీల్దారు కార్యాలయం ఎదుట అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో అంబేద్కర్ చేయూత పథకాన్ని బడ్జెట్‌లో ప్రతిపాదించి కూడా నేటికి లబ్ధిదారులు ఎంపిక చేయకపోవడం విచారకరమన్నారు. అంబేద్కర్ చేయూత పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న, నాయకులు రాజేందర్, డి.మురళీకృష్ణ, వి.రామకృష్ణ, విశ్వనాథం, ముత్యం, రాజయ్య, మైసయ్య, నాగరాజు, ప్రశాంత్, వంశీ, కృష్ణ, మణి, నవ్యశ్రీ, లక్ష్మి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా.. సోనియాగాంధీ జన్మదిన వేడుకలు..













నవతెలంగాణ-మహబూబాబాద్

సోనియా గాంధీ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని 60 ఏళ్ల తెలంగాణ ప్రజల కలలు, ఆకాంక్షలు తీరాయని కాంగ్రెస్ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడు గణపురం అంజయ్య అన్నారు. సోమవారం మహబూబాబాద్‌లో ఎఐసీసీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 79 వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంతం రామరాజు, ఆరేంద్ర, వెంకటేశ్వర్లు, పింద్రాల రామదాసు, అజ్మీర, సురేష్, స్వర్ణలత, బండారు చిరంజీవి, మందాటి శ్రీనివాస్, దేవిసింగ్, సిరిపురం వీరన్న, ఆవుల సతీష్, నాజర్, ప్రభాకర్, బండి ఎంకన్న, వీరన్న, సత్య మనోరమ, భూక్య విజయలక్ష్మిదేవిలు పాల్గొన్నారు.

కురవి:

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కురవి టౌన్ అధ్యక్షుడు రాజేందర్, నారాయణ, కురవి మండల కార్యదర్శి ఆవిరా మోహన్‌రావు, కురవి మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, కురవి మండల యూత్ అధ్యక్షులు డాక్టర్ శరత్, కురవి మండల సీనియర్ నాయకులు బానోతు తుకారాం నాయక్, మిర్యాల లక్ష్మయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కామెండ్ల వీరన్న, బానోతు లక్ష్మణ్ బత్తిని సత్తి, చిన్నం గణేష్, బెడద విశ్వనాథం, కురవి మండల ఉపాధ్యక్షులు కొర్ని అనిల్, కురివి టౌన్ యూత్ అధ్యక్షుడు తరాల వీరన్న బూర్గుల కృష్ణ, సంఘం నాగరాజు అశోక్‌లు పాల్గొన్నారు.

కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం కేసముద్రం విలేజ్‌లో కాంగ్రెస్ పార్టీ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి, అఖిలభారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్, గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, మండల పార్టీ ఓబీసీ అధ్యక్షులు చిట్ల సంపత్, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు బైరు వెంకన్న, మండల పార్టీ ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర రమేష్, యూత్ ఉపాధ్యక్షులు బోళ్ల అశోక్, పెండెల లక్ష్మణ్, బోళ్ళ కట్టయ్య, పెదబోయిన ఎల్లయ్య, బండి సత్యం, పందుల సారయ్య, కీర్తి సారయ్య, ఉట్కూరి రాజు, ఎస్కే.అమీర్, ఎన్ను ఎల్లయ్య, యాకూబి, హైమ, మైబూబి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం:

సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు:

రాజకీయాల్లో సోనియా గాంధీ అంకితభావం గల నాయకురాలని, ప్రధాని పదవిని సైతం త్యాగం చేసిన చరిత్ర ఆమేదేనని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లుఅన్నారు. ఎఐసీసీ అగ్రనేత, సోనియా గాంధీ జన్మదిన వేడుకలు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో, గాంధీ సెంటర్‌లో సోమవారం మండల అధ్యక్షుడు సంతోష్ కేక్ కట్ చేసి టపాకాలు కాల్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, సోమయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు తూనం రోజా ప్రభుదాస్, దొంగరి రేవతి శంకర్,ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి, సంధ్యరాణి భాస్కర్‌రెడ్డి, మహిళ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, గుండాల నర్సయ్య, టి.భిక్షంగౌడ్, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి:

మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురెల్లి సతీష్, టౌన్ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు









నవతెలంగాణ- నెల్లికుదురు

నెల్లికుదురు మండల కేంద్రంలో స్థానిక గెస్ట్ హౌస్ లో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ ఎఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ బర్త్ డే వేడుకలను ఘనంగానిర్వహించి అంబేద్కర్ సెంటర్‌లో టపాసులు పేల్చి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యాదవరెడ్డి, మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు మాజీ వార్డ్ మెంబర్లు మాజీ ఎంపీటీసీలు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 200 మంది పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయంలో...

నెల్లికుదురు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో ఉపాధ్యక్షుడు గుగులోత్ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో అఖిలభారత అగ్ర నేత మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తల్లి సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెరుమాండ్ల మల్లేశం, మౌనేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాకన్న, నరేందర్, ఎఎంసీ డైరెక్టర్ భాస్కర్ నాయక్, రావుల సతీష్, చెనబోయిన శ్రీనివాస్, చైర్మన్ జిలకర యాలాద్రి, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, క్రాంతి, నరేందర్, యాకన్న, రమేష్, సురేష్, వేణు, ప్రకాష్, శ్రీకాంత్, వీరన్న, జిల్లా యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తగూడ:

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు వజ్జ సారయ్య అధ్యక్షతన సోనియా గాంధీ 78జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్ల నారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ పులుసం పుష్పలత శ్రీనివాస్, సుంకరబోయిన మొగిలి, లావణ్య, వెంకన్న, వెల్దండి వేణు, మాజీ సర్పంచ్‌లు పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్తగూడ:

గంగారం మండల కేంద్రంలో తల్లి సోనియమ్మ 78వ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగాయి. మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వార్డు మెంబర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గార్ల:

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు, పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో కేక్ కట్ చేసి స్వీట్‌లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జాటోతు ఝాన్సీలక్ష్మీ, నాయకులు ఎ.బన్సీలాల్, ఎం.రాముగౌడ్, బి.నాగేశ్వరరావు, జి.శ్రీను, చిలక బాబు, జి.రాంసింగ్, బి.హతిరాం, యాకూబ్ పాష, బి.సుందర్, బి.రాంసింగ్, శ్రీను గౌడ్, గంగా తదితరులు ఉన్నారు.

పాఠశాల విద్యార్థులకు పెన్నులు పంపిణీ

కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా స్థానిక బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, స్వీట్లు పంపిణీ చేసి సోనియాగాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాలోతు వెంకట్ లాల్, కాంగ్రెస్ నాయకులు రావూరి వెంకట్రామయ్య, టి.కృష్ణ గౌడ్, కె.సత్యనారాయణరెడ్డి, షంషాద్ బేగం, ధీకొండ రాము, బి. రవి, ఎ.వెంకటేశ్వర్లు, పి. వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యలో ఉన్నతంగా ఎదగాలి

ప్రిన్సిపాల్ ఎం. స్వప్న

నవతెలంగాణ-మహబూబాబాద్

నూతనంగా ఫార్మసీలో చేరిన విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఫార్మసీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.స్వప్న అన్నారు. సోమవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఫార్మసీ మహిళా కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహబూబాబాద్ పట్టణంలోని అనంతారం శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ ఫార్మసీ మహిళా కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ సిద్ది వీరేశం, జిల్లా కోఆర్డినేటర్ జాక్వలైన్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.స్వప్న మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు కళాశాలలో సీటు సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఫార్మసీ విద్యలో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. అనంతరం ప్రొఫెసర్ సిద్ది వీరేశం, జిల్లా కో-ఆర్డినేటర్ జాక్వలైన్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఈసదవకాశాన్ని వినియోగించుకోవాలని, ఫార్మసీ విభాగం ప్రపంచంలోనే ప్రథమస్థానంలో ఉందని కొనియాడారు. విద్యార్థులు ఉత్సాహంగా అన్ని పోటీ పరీక్షలలో పాల్గొనాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



గంజాయి రవాణ చేస్తే కఠిన చర్యలు..

డీఎస్పీ కృష్ణ కిషోర్

80కేజీల ఎండు గంజాయి పట్టివేత

నవతెలంగాణ -మరిపెడ



నిషేధిత గంజాయి రవాణా చేసినా, విక్రయం చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని, అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచామని తొర్రూర్ డీఎస్పీ కె.కృష్ణకిషోర్ హెచ్చరించారు. సోమవారం మరిపెడ మండలంలో పట్టుబడిన గంజాయి కేసుకు సంబంధించిన వివరాలను పోలీస్ స్టేషన్‌లో వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మరిపెడ మండలంలోని పురుషోత్తమయగూడెం శివారులో మరిపెడ ఎస్‌హెచ్ వో బొలగాని సతీష్, సీరోల్ ఎస్ఐ నగేష్ సిబ్బందితో వాహన తనిఖీలు చేపట్టారు. ఈక్రమంలో అటుగా వస్తున్న టాటా మ్యాజిక్ ఆపి తనిఖీ చేయగా అందులో సుమారు 80కేజీల ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించటం జరిగింది. నిందితులు వైజాగ్‌లోని సీలేరులో గంజాయిని కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో విక్రయించేందుకు మరిపెడ మీదుగా తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందన్నారు. అనంతరం గంజాయి స్వాధీనం చేసుకుని నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి జిల్లా చింతూరు మండలానికి చెందిన కొర్ర నర్సింగ్, వంతల మోహన్ బాబు, వంతల సద్దు అనే ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టబడిన గంజాయి విలు సుమారు రూ.20లక్షలు ఉంటుందన్నారు. గంజాయి చాకచక్యంగా పట్టుకున్న సీఐ రాజ్ కుమార్‌గౌడ్, మరిపెడ ఎస్సై బొలగాని సతీష్, సీరోల్ ఎస్సై నగేష్, పీసీలు నరేష్, ఎం.అనిల్ కుమార్, సంజీవ రావు, డ్రైవర్ సందీప్‌లను డీఎస్పీ అభినందించారు.

మెడ్‌ప్లస్ ఎల్ఐసీలో ఉద్యోగావకాశాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో, హైదరాబాద్ మెడ్ ప్లస్ నందు, ఎలఐసీ మహబూబాబాద్ నందు వివిధ పోస్టులకు గాను అర్హత కల్గిన నిరుద్యోగ స్త్రీ, పురుష అభ్యర్థులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు డిసెంబర్ 11న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత తెలిపారు. అభ్యర్థులు ఎస్సెస్సీ, డీఫార్మసీ, బీఫార్మసీ, డిగ్రీ, ఆ పైన విద్యార్హతలు కలిగి 18-30 మధ్య వయసు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు డిసెంబర్ 11వ ఉదయం 10.30 గం. ల నుండి మధ్యాహ్నం 2.00 గం.ల వరకు జిల్లా కేంద్రంలోని కురవి రోడ్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(నూతన కలెక్టరేట్), రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, నందు గల జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్‌తో హాజరై ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం. 9666662481, ఎల్ఐసీ సాంబమూర్తి అసోసియేట్ 9440423949 మొబైల్ నెంబర్లలో సంప్రదించి వివరాలు పొందవచ్చునని ఈ సందర్భంగా ఆమె సూచించారు.


ఈనెల 11న జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-మహబూబాబాద్

భారతీయ గణిత శాస్త్రవేత్తలలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 11వ తేదీన ఉదయం 10 గంటలకు తొర్రూరు మండలం మాటేడు గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఫోరం అధ్యక్ష కార్యదర్శులు తాడూరి మాధవాచారి, దుర్గాక శ్రీధర్‌రెడ్డిలు తెలిపారు. జిల్లా గణితఫోరం ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈటాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయి గణిత టాలెంట్ టెస్టులో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన విద్యార్థిని విద్యార్థులను వారి గణిత ఉపాధ్యాయునితో పంపించవలసినదిగా తెలిపారు.

అనాథ పిల్లల జన్మదిన వేడుకలు..

నవతెలంగాణ-మరిపెడ



జన వికాస సంస్థ ఆధర్వంలో అనాథ బాలల పుట్టిన రోజు వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని స్థానిక బాల వికాస ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు మహిళాభివృద్ధి పథకం ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జన వికాసలో చేపడుతున్నటువంటి వివిధ కార్యక్రమాల గురించి మహిళలకు వివరించారు. అదేవిధంగా జని వికాసలో ఇప్పటి వరకు 1500 మంది అనాథ పిల్లలు ఉన్నారు. వారందరి విద్యకి అవకాశాన్ని అందిస్తూ సహాయం చేస్తూ చదివించడం ద్వారా చాలా మంది పిల్లలు చదువులు ముగించుకోని ఉన్నత సాయికి ఎదిగి స్థిరపడ్డారని లతాప్రతాప్ రెడ్డి వివరించారు. మహిళలకు సైబర్ నేరాల, మహిళా చట్టాలు, తదితర వాటి గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, ఎస్కే.అఫ్జల్, బోడ రవి, రాయల రవి, ఉప్పల కృష్ణమూర్తి సీతామహాలక్ష్మి, జి.జ్యోతి, అమ్యూల ఎం.భాగ్యరాజ్, వై.రమ, కె.సుకన్య, ఎం.శోభారాణి, జి.స్వరూప, సీహెచ్.యాకలక్ష్మీ, మరిపెడ ఏరియా కో-ఆర్డినేటర్స్ జి.ఉపేంద్ర, జె.ఉపేంద్ర, డి.ఉపేంద్ర, గ్రూపు లీడర్లు, సభ్యులు, రాయల ఉష, సన్మక్క తదితరులు పాల్గున్నారు.

రాజధానిలో అన్నదాతలపై ఉక్కు పాదం సరికాదు

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశ రాజధాని న్యూఢిల్లీలో హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల రైతాంగం గిట్టుబాటు ధర చట్టం కావాలని శాంతియుత పాదయాత్ర చేస్తుంటే మోడీ సర్కార్ వారిపై ఆంక్షలు విధించి ఉక్కు పాదం మోపటం సరికాదని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఎఐపీకేఎంఎస్)రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న ఖండించారు. గత నాలుగు సంవత్సరాల క్రితం 11 నెలల రైతాంగ పోరాటం తర్వాత దేశ ప్రధానిమోడీ రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను విస్మరించిన విషయాన్ని గుర్తు చేయడానికి వస్తున్న రైతులపై యుద్ధాన్ని ప్రకటించటం సిగ్గుచేటన్నారు. దేశానికి అన్నం పెడుతున్న రైతు తమ కష్టాలను, బాధలను ప్రపంచానికి తెలియజేయటానికి ఢిల్లీకి పాదయాత్రగా వస్తుంటే లాటి చార్జ్, టీఆర్ గ్యాస్ ప్రయోగిస్తూ రైతుల రక్తాన్ని కళ్ల చూస్తున్న మోడీ సర్కార్ తన విధానాలను మార్చుకోవాలన్నారు. రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నేటి పార్లమెంటు సమావేశాలలో చట్ట రూపంలో తీసుకురావాలని, లేదంటే దేశవ్యాప్త రైతాంగ ఉద్యమం తీవ్రతమవుతుందని,.అక్రమంగా అరెస్టు చేసిన రైతులను వారిపై పెట్టిన కేసులను భేషరతుగా ఎత్తివేయాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | డిసెంబర్ 10, 2024 | www.navatelangana.com

'అజర ఆసుపత్రి'లో ప్రత్యేక ఆఫర్లు

ఈనెల 9 నుండి14 ప్రజలకు అందుబాటులో సేవలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



అజర ఆసుపత్రి వారి 5వ వార్షికోత్సవం సందర్భంగా డిసెంబర్ 9 నుండి కొన్ని ప్రత్యేక ఆఫర్లు ఇవ్వడం జరిగింది. ఈ వార్షికోత్సవం సందర్భంగా సమగ్ర కన్సల్టేషన్ ప్యాకేజీని అందిస్తున్నాము. దీనిలో ప్రత్యేక డిపార్మెంట్ల వారీగా ఉచిత ల్యాబ్ పరీక్షలు, ప్రముఖ వైద్య నిపుణుల కన్సల్టేషన్ కేవలం500కే ఇవ్వడం జరిగింది.ఈ ఆఫర్ డిసెంబర్ 14 వరకు అందుబాటులో ఉంటుందని అలాగే ప్రివెంటివ్ హెల్త్ చెకప్- కేవలం రూ.6999లు మాత్రమే మహిళలు, పురుషుల కోసం డాక్టర్ కన్సల్టేషన్ తో పాటు 30 ల్యాబ్ పరీక్షలు ఈ ప్యాకేజీ అన్ని వయస్సుల వారికి అనుకూలంగా ఉంటుంది.గుండె, మధుమేహం, జనరల్ మెడిసిన్, నరాలు, ఇతర ప్రధాన వైద్య విభాగాలకు సంబంధించిన నిపుణుల సేవలు అందుబాటులో ఉంటాయి. మీ ఆరోగ్యాన్ని ముందుగానే పరిరక్షించుకోవడం ఇప్పుడు చాలా అవసరం దానికోసం ప్రివెంటివ్ హెల్త్ చెకప్ ద్వారా మీరు మీ ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవచ్చుని వివరించడం జరిగింది. మీ కుటుంబానికి మరియు మీ ఆరోగ్యానికి ఇది ఒక అమూల్యమైన అవకాశంగా భావించి అందరూ సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ ఎండీ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం తెలిపారు.

మీ ఆరోగ్యం మా కర్తవ్యమని భావిస్తూ ఈ వార్షికోత్సవం సందర్భంగా సమగ్ర కన్సల్టేషన్ ప్యాకేజీని పెట్టడం జరిగిందని తెలిపారు.

మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని కంఠాత్మకూరు, సర్వాపూర్, చర్లపల్లి గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కంఠాత్మకూర్ గ్రామం తడక స్వామి, సాధు కొమురయ్య, పల్లెబోయిన ఉపేంద్ర, సర్వాపూర్ గ్రామం బోగి కొమురమల్లు, చర్లపల్లి గ్రామం శీలం సారమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. చల్లా వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు : మండలంలోని కొత్తగట్టు,ఆత్మకూరు గ్రామాలలో ఇటీవలే మృతిచెందిన బొజ్జ సమ్మక్క, చిదురాల సూర్యమ్మ కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ పరామర్శలో వరంగల్ ఏఎంసీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకన్న, మాజీ వైస్ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు పాపాని రవీందర్, మాజీ ఎంపిటిసి నత్తి సుధాకర్, సీనియర్ నాయకులు డాక్టర్ బయ్య పైడి, మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడేపాక గ్రామానికి చెందిన బుట్టి లసవమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. లచ్చమ్మ కుమారుడు చంద్రమౌళితో పాటు 1996-97 లో పదవ తరగతి చదువుకున్న చిన్ననాటి మిత్రులు సోమవారం బాధిత కుటుంబాన్ని సందర్శించిలసవమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్వింటల్ బియ్యాన్ని అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శంకర్, కిరణ్, బిక్షపతి, శ్రీనివాస్, పి.శ్రీనివాస్, చెక్క ప్రసాద్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

సమగ్ర శిక్ష అభియాన్‌లో పని చేస్తున్న ఉద్యోగులదరిని రెగ్యులర్ చేయాలని గత మూడు రోజులుగా చేస్తున్న నిరసన దీక్షకు సోమవారం హన్మకొండ జిల్లా టిపి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోగేశ్వర్, జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి యాడాది గడుస్తున్నరెగ్యులర్ ఊసేలేదని ముఖ్యమంత్రి వెంటనే స్పందించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

జంతర్‌మంతర్‌లో బీఆర్ఎస్‌ధర్నా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే 60శాతంఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నార్లగిరి రమేష్, సంకు నర్సింగ్‌రావు, గబ్బేట శ్రీనివాస్, శిరుమల్ల దశరథం, దువ్వ కనుకరాజ్, అఫ్జాల్, కోంద్ర శంకర్, హుస్సేన్ సుంచు, అశోక్, బరిగేల వినయ్, రాబర్ట్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి జీవశాస్త్ర ప్రతిభాపరీక్ష

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి జీవశాస్త్ర ప్రతిభా పరీక్షను ఎంఈవో ఎం.చంద్రమౌళి, జెడ్పిహెచెస్ వేలేరు హెచ్ఎం జి.రాజన్నల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు దేవర సదానందం సోమవారం వేలేరులో నిర్వహించగా మొదటిస్థానంలో జెడ్పిహెచెస్ పీచర విద్యార్థి కె.కళ్యాణి బేగం, ద్వితీయస్థానంలో కెజిబివి విద్యార్థి కె.వర్షిత, తతీయస్థానంలో టిజిఆర్ఎస్ విద్యార్థి బి.గణేశ్ నిలువగా విజేతలను ఎంఈఓ, కాంప్లెక్స్ హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో గైడ్ టీచర్స్ టి.సుధాకర్, ఎం.చక్రపాణి, ఎస్.శ్రావణి, స్వజిని విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల అరెస్ట్ అక్రమం

నవతెలంగాణ-హసన్‌పర్తి

పెండింగ్ బిల్లుల కోసం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచ్ లను అరెస్ట్ చేయడం అక్రమం అని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజినీ కుమార్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల కోసం శాంతియూతంగా నిరసన తెలిపే ఉద్దేశ్యంతో అసెంబ్లీ ముట్టడికి వెళున్న మాజీ సర్పంచ్‌లను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ ను తరలించడం ఏమిటని ఆయన మండిపడ్డారు.

ఈ సమావేశంలో 66వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పా పిశెట్టి శ్రీధర్, నాయకులుచాతల్లా వేణుగోపాల్, మాజీ సర్పంచులు శరత్‌కుమార్, కందుకూరి సాంబరెడ్డి, తాగరం జెన్నయ్య, రాణి, తిరుపతమ్మ పాల్గొన్నారు.

'హలో బీసీ ఛలోఢిల్లీ'ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-ధర్మసాగర్

డిసెంబర్ 16, 17, 18తేదీల్లో జరిగే హలో బీసీ ఛలో ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర జరిగే ధర్నా విజయవంతం చేయాలని హనుమకొండ డిస్టిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాడిశెట్టి మహేందర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో బీసీలకు కరపత్రాలు వంచి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క బీసీ నాయకులు కార్యకర్తలు అందరిని తమ వంతు బాధ్యతగా భావించి అధిక సంఖ్యలను ప్రజలను తరలిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో బదూరి రవి, బొడ్డు సుధాకర్,కేశబోయిన రవి కుమార్, నగరబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పారిపోయిన గొర్రెల దొంగలు

నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోగల కోగిల్వాయి గ్రామంలో జంగిలి రవి ఆదివారం అర్ధరాత్రి 3.00 గంటల సమయంలో అతని ఇంటి ప్రక్కనే ఉన్న తన తమ్ముడి గొర్రెల మంద లో గోర్లు అరుస్తున్న శబ్దం వినపడగా వెంటనే దగ్గరికి వెళ్లి చూడగా ఒక గుర్తు తెలియని వ్యక్తి గొర్రెను కారులో వేసుకుంటుండగా వెంటనే అతని పట్టుకోగా అతడు రాయి తో సదరు జంగిలి రవి తల మీద కొట్టగా, జంగిలి రవి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు రాగా గుర్తుతెలియని వ్యక్తి మరియు అతనితో పాటు వచ్చిన మరికొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వారు తెచ్చిన నెంబర్ ప్లేట్ లేని నీలం రంగు బెలీనో కారును అక్కడే వదిలి పారిపోయినారు. జెంగిలి రవి ఫిర్యాదు మేరకు దామెర ఎస్. ఐ. కొంకా అశోక్ కేసు నమోదు చేసి, తన పోలీస్ సిబ్బందిని మూడు పార్టీలుగా చేసి నేరస్తుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

పేదలకు పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాలని కేవీపీఎస్ వినతి

నవతెలంగాణ-సుబేదారి

శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామంలో 130 కుటుంబాలకు పట్టాపాస్‌పుస్తకాలు అందించాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముందు సోమవారం ధర్నా నిర్వహించి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది.కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్,శాయంపేట మండల కార్యదర్శి మామిడి రమేష్ అధ్యక్షతన నిర్వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా 75 సంవత్సరాల స్వతంత్ర చరిత్రలో ఊరు చివరలో ఉన్న దళితులు ఇంకా వెనుకబాటు గానే జీవిస్తున్నారు .దానికి నిదర్శనం శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామంలో ఉన్న దళితులు 624, 669, 699, ప్రభుత్వ సర్వే నంబర్ లలో అప్పటి ప్రభుత్వాలు దళిత, గిరిజనులు కు వ్యవసాయ భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములను సాగు కోసం ఇవ్వడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు ఆయకట్ట కింద ఉన్న భూములని సాగు చేసుకుంటున్నా 130 కుటుంబాలకి పట్టా పాస్ బుక్కులు మంజూరు చేయలేని దుర్మార్గమైన వ్యవస్థలో దళితులు జీవిస్తున్నారన్నారు. హనుమకొండ జిల్లా జెసి ఆర్డీవో పర్యవేక్షణలో ప్రభుత్వ గైడ్ లైన్స్ రాగానే సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గుర్రం సుధాకర్, ఎర్రోళ్ల శంకర్, మామిడి కుమార్, కుమ్మరి మూగయ్య, మామిడి జంపయ్య,కనుకం సురేందర్, మామిడి రాజు, మామిడి సురేష్, కుమ్మరి కుమార్,మామిడి మహేష్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టీపీసీసీ కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు, నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వీరమల్ల రంజిత్ రెడ్డి, కట్ల రఘుపాల్ రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి, రహీమున్నీసా బేగం, జీడబ్ల్యుఎంసీ ఫ్లోర్ లీడెర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు సయ్యద్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ నసీం జహాన్, ఏ. నాగరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, నల్ల సత్యనారాయణ, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు బొంత సారంగం, తదితరులు పాల్గొన్నారు.



నయీంనగర్ : గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 60,61 డివిజన్ అధ్యక్షులు ఎనుకొంటి పున్నం చందర్, గజపాక రమేష్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఓయాసిస్ అనాథాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లలకు పండ్లు, బిస్కెట్స్ ప్యాకెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మండల సమ్మన్న, ఎండి.నెహల్, రవీందర్, ప్రసన్నకుమార్, మణీంద్రనాథ్, డివిజన్ ముఖ్య నాయకులు బుస నవీన్‌కుమార్, ఎండి.సాజిద్ కమల్‌కుమార్, ఎండి.అక్మల్, బోడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

56వ డివిజన్‌లో ...



నయీంనగర్ : గ్రేటర్ వరంగల్ మున్సి పాలిటీ 56వ డివిజన్ గోపాల్‌పూర్ కల్లు మండువ జంక్షన్ వద్ద డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొంకా హరి బాబు ఆధ్వర్యంలో ఏఐసీసీ గౌరవ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశుద్ధ్య కార్మికులకు మిఠాయి, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింత రమేష్‌గౌడ్, దూలంసదానందం, రుద్రోజు మణీంద్రనాథ్, భూక్యా శంకర్ నాయక్, భూక్యా విజయ్‌నాయక్, దూలంపరమేష్‌గౌడ్, లావుద్య శ్రీను నాయక్, మొహమ్మద్ హైదర్, లావుద్య రవినాయక్, పల్లకొండ విజయ్ సూర్య, మోరె అనిల్, మహిళా నాయకులు పల్లకొండ సరోజన, ఇమ్మడి ప్రసన్న పాల్గొన్నారు.

దామెర : తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ 79వ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో దామెర బస్ స్టేషన్ సెంటర్లో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, గుడిపాటి శ్రీధర్ రెడ్డి, దురిశెట్టి బిక్షపతి, సదిరం పోశయ్య, జక్కుల రవీందర్, పూనమల్ల రవీందర్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల సుధాకర్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష స్వరాష్ట్ర కలను సాకారం చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సోమవారం కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా చక్రపాణి, పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మారపెల్లి రవీందర్, చిందం రవి, మారపల్లి కట్టయ్య, నిమ్మల రమేష్, చింతల రవిపాల్, మారపల్లి రాజేందర్, మోత్కూరి భాస్కర్, మామిడిపల్లి సాంబయ్య పాల్గొన్నారు.

47వ డివిజన్లో



ఎన్జీవోస్ కాలనీ : పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండల్ 47 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సందెల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా సోమవారం బాబుజి నగర్ చౌరస్తా బ్రిడ్జి వద్ద సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ,పండ్లు పంపిణీ చేసి, పాలాభిషేకాలు చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోయిన కుమార్‌యాదవ్, వసుకుల శీను, ఇమ్మడిబాబు, రావుల విద్యాసాగర్ ,కాసర్ల నగేష్ , సత్యవరం మధుకర్ , గంగుల రాజిరెడ్డి , మహిళా నాయకురాలు అర్చన , కృప, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

62వ డివిజన్లో



కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా సోమవారం కేక్‌కట్ చేసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63 డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్లు గోల్కొండ రాంబాబు,గుంటి కుమర్, ఎండి అంకుస్, 47 డివిజన్ నాయకులు, సిరిల్ లారెన్స్, ఇప్ప శ్రీకాంత్ మెరుగు రాజయ్య, జయకర్, రవికుమార్,బర్ల రాజకుమార్, రమేష్ విజయ్ శివరాం శ్రీనివాస్ యాదవ్ కుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియా జన్మదిన వేడుకలు పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో, సోమవారం బస్టాండ్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సుఖినే సంతాజి, గొర్రె మహేందర్, గోలి రాజేశ్వరరావు, బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, కడారి రాజేందర్, కోరేపున్నం, శనిగరం వెంకటేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను నిజం చేసి, నాలుగు కోట్ల ప్రజల ఆశలకు ప్రాణం పోసిన తల్లి సోనియా గాంధీ అని ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర నష్టం జరిగినా, రాష్ట్ర ప్రజల కోరిక మేరకు వారి ఇచ్చిన మాట అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్న సోనియమ్మ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు వరుణ్ గాంధీ, ఏరుకొండ రవీందర్, ఎంఎ గఫూర్,పెద్దాపూర్ సొసైటీ వైస్ చైర్మన్ అంబటి రాజస్వామి, పరికరాల వాసు, కంచ రవికుమార్, పర్వతగిరి రాజు, జయపాల్ రెడ్డి, అల్వాల రవి, బయ్య తిరుపతి ,ఉడుత రాజేందర్, బోరిగం స్వామి, చిమ్మని దేవరాజ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గూడెప్పాడ్ సెంటర్‌లో

యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో మండలంలోని గూడెప్పాడ్ సెంటర్‌లో సోమవారం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు బానసంచ కాల్చి, స్వీట్లు,పండ్లు ప్రజలకు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు దామెర రాజు,కొమ్ము శ్రవణ్, మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, మడిపెల్లి రాజు,గుండెబోయిన అజయ్,ప్రధాన కార్యదర్శులు బండారి శివ,ఇమ్మడి పవన్,కార్యదర్శి రాజు, పోలేపాక వినోద్,గ్రామ అధ్యక్షులు కుక్కల రమేష్,షరీఫ్,శ్రీశైలం,కరీం, కమలాకర్,భాస్కర్, మురళి, దూరిశెట్టి శ్రవణ్ అధిక సంఖ్యలో యోజన నాయకులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : సోనియా గాంధీ కృషివల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బండెల రాజభద్రయ్య అన్నారు. సోమవారం హసన్ పర్తి మండల కేంద్రంలో రాజభద్రయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉసిల్ల నర్సింగరావు, బొడ్డు ప్రసాద్,సుంకరి రమేష్, పుల్ల శోభన్ బాబు, మహేశ ప్రవీణ్ కుమార్, ఆకారపు ప్రవీణ్ కుమార్, కొండల్ రెడ్డి, అల్లం విజయ్ కుమార్, శివ, ప్రణీత్, ప్రణయ్, మణికంఠ, అక్షయ్, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.





మత్స్య కారుల సమస్యలు పరిష్కరించాలి : టీఎంకేఎంకేఎస్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం కాజీ పేట మండల కమిటీ ఆధ్వర్యంలో బాపూజీ నగర్ రోడ్ పక్కన చేపల మార్కెట్‌ను నిర్మించాలని కోరుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్‌కి చేపలమార్కెట్ల విషయంపై వినతిపత్రాన్ని అందజేశారు. సమస్యలను పరి శీలించి పరిష్కారిస్తానని మత్స్యకారులకు కమిషనర్ హామీనిచ్చారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన టీకెంకేఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ కాజీపేట బాపూజీనగర్ మెయిన్ రోడ్డు పక్కన గత 20 ఏళ్లుగా చేపలు అమ్ముకుంట సుమారు 30మత్స్యకార కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. చేపల అమ్మకమే ప్రధాన జీవనాధారంగా జీవిస్తున్న మత్స్యకారులు/మహిళలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్ల వెంబడి పుట్‌పాత్‌లపై మండుటెండల్లో, వర్షంలో, చలిలో, కనీస మౌళిక వసతులైన మరుగుదొడ్డు, మంచినీటి సౌకర్యాలు లేకపోయినా, అనేక బెదిరింపులకు గురౌతూ పొట్టకూటి కోసం నానా యాతన పడుతూ మార్కెట్ సౌకర్యం లేక రోడ్డుపై చేపలు అమ్ముకుంటూ జీవిస్తున్నారన్నారు. వరంగల్ మహానగరంలో ఎక్కడైతే మత్స్య కార్మికులు చేపలు అమ్ముకుంటున్నారో అక్కడే చేపల మార్కెట్ లు నిర్మించి, మౌలిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణి చేయడంతోనే మత్స్యకారుల అభివృద్ధి జరగదు. ఉత్పత్తి అయిన చేపలను అమ్ముకోవడానికి మార్కెట్ సౌకర్యం కూడ కల్పించాలి. మార్కెట్ సౌకర్యం లేకపోవడం వలన మత్స్యకారులు మళ్లీ దళారులను ఆశ్రయించి దోపిడికి గురవుతున్నారు. వ్యవసాయ మార్కెట్స్ లాగే చేపల హెూల్‌సేల్ మార్కెట్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్ ముదిరాజ్, కాజీపేట మండల కార్యదర్శి నీలం భానుచందర్, జిల్లా ఉపాధ్యక్షురాలు దువ్వ సమ్మక్క, కాజీపేట చేపల మార్కెట్ నాయకులు కుక్కల రాజమణి, అన్నెబోయిన సునీత, లయి వారలక్ష్మి, యాట సంధ్య, కొంటాం సమ్మక్క, ముత్తారం సమ్మక్క, దువ్వ చంద్రకళ, దువ్వ కమలమ్మ రాధికా, కొంటాం లక్ష్మి, దువ్వ సుజాతలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం : ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్‌కుమార్

నవతెలంగాణ-ధర్మసాగర్



క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక బలాన్ని పెంచుతాయని స్థానిక ఎంపీడీవో అనిల్‌కుమార్ అన్నారు. ప్రజాపాలన ప్రజావిజయోత్సవంలో భాగంగా క్రీడ పోటీలు గురించి సమన్వయ సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహిం చారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఈనెల 10,11, 12 తేదీల్లో మండలంలోని సీఎంకప్ క్రీడా పోటీలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తు న్నట్లు ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో చెప్పా రు. ఈ క్రీడా పోటీలు 10న ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రారంభం అవుతాయని మండలములోని గ్రామాల్లో జరిగిన క్రీడ పోటీలలో సెలెక్ట్ అయిన బాల బాలికలు అందరు సమయపాలన పాటించి, తప్పకుండా హాజరు కావాల్సిందిగా కోరారు.

ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అన్ని సౌకర్యాలు సమకూర్చుకొని విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్, ఎంపీఓఅఫ్జల్, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఈటి, పిఇడిలు తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌పై చట్టపరంగా చర్య తీసుకోవాలి




నవతెలంగాణ-సుబేదారి

వెలమ సామాజిక వర్గాన్ని అసభ్య పదజాలంతో దూషించి బెదిరింపులకు పాల్పడిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ పై చట్టపరంగా తగిన చర్య తీసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటొరెడ్డిను కలసి వినతి పత్రాన్ని అందజేశారు. వెలమ సంఘం ప్రధాన కార్యదర్శి కాకులమర్రి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ షాద్‌నగర్ శాసన సభ్యుడు వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ వెలమ కులస్తులార ఖబర్దార్, వెలమ కులస్తులపై భౌతికదాడులకు పాల్పడుతామని, వెలమ కులస్తుల పని పడతామని, వీపు విమానం మోత మోగిస్తామని బహిరంగంగా వెలమ కులంపై బెదిరింపులకు పాల్పడ్డాడని, ఇతని బెదిరింపులపై వెలమ కుల సామాజిక వర్గం మొత్తం మనోభావాలు దెబ్బతిన్నాయి. వెలమ కులస్థుల అంతు చూస్తానని, వెలమ కులాన్ని లేకుండా చేస్తానని బెదిరింపులకు పాల్పడినాడు. ఒక శాసన సభ్యునిగా ఎన్నికై పౌరులందరిని కులమతాలకు అతీతంగా సమానంగా చూస్తానని రాజ్యంగంపై ప్రమాణంచేసి, దానికి విరుద్ధంగా ఒక సామాజిక వార్గాన్ని టార్గెట్‌చేస్తూ, సమాజంలో హింస చెలరేగే విధంగా బెదిరింపులకు పాల్పడిన అతను శాసన సభ్యునిగా కొనసాగే అర్హతను కోల్పోయినాడని అన్నారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి సమాజంలో కులాల మధ్యల వివాదాలు రేపే విధంగా హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడిన షాద్‌నగర్ ఎమ్మెల్యే పై సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో, ఇతర పోలీస్‌స్టేషన్లలో దరకాస్తు ఇచ్చినా కూడా చర్యలు తీసుకోవడం లేదని వారన్నారు. కావున తమరు సరియయిన విచారణ జరిపి సదరు షాద్‌నగర్ ఎమ్మెల్యే పై చట్ట పరంగా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తగిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని కోరామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పేరాల మధుసూదన్‌రావు, ఉపాధ్యక్షుడు టి.సోమేశ్వర్ రావు, గుజ్జ ప్రభాకర్ రావు, టి.శ్యాంసుందర్‌రావు, కోశాధికారి స్వామిరావు, సంయుక్త కార్యదర్శి టి.రవీందర్‌రావు, ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రావు, కార్యవర్గ సభ్యులు గోపాల్ రావు, కరిమిల్ల దేశనేని సత్యనారాయణరావు, వెంకటేశ్వరరావు, కోశాధికారి స్వామిరావు, అశోక్ రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.




నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | డిసెంబర్ 10, 2024 | www.navatelangana.com

ఎంజేఎఫ్ మండల అధ్యక్షుడిగా చుక్క సతీష్



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా ముఖ్య నాయకుల కమిటీ జిల్లా కార్యదర్శి కోడెపాక భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మాదిగ జర్నలిస్టు ఫోరం స్టేట్ కమిటీ మెంబర్ పెండ్యాల సుమన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఏ పార్టీకి అనుబంధం కాదని స్వాతంత్ర్య ప్రాతిపత్తి కలిగిన సంఘమని ఇది మాదిగ ఉపకులాల జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతుందని అన్నారు. అలాగే జర్నలిస్టులందరికీ జర్నలిస్ట్ బందు పేరుతో 10 లక్షల రూపాయలు ఇవ్వాలని సంఘం నుండి డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన మాదిగ ఉపకులాల జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే చిన్న పెద్ద పత్రికల తేడా లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-పాలకుర్తి

పంచాయతీ కార్యదర్శుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు యుగంధర్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో రాములు, ఎంపీ ఓ రవీందర్ లకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ

నూతన ఏసీపికి కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నడికూడ

పరకాల నూతన ఏసిపిగా బాధ్యతలు చేపట్టిన చిర్ర సతీష్ బాబు ను కాంగ్రెస్ నడికూడ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, సీనియర్ నాయకుడు సామ్రాట్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వీరి వెంట నర్సక్కపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడెపాక రాజయ్య, కలకొండ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

బావుల వద్ద నిలువ చేసిన నీటిని తాగవద్దు

నవతెలంగాణ-శాయంపేట

వ్యవసాయ బావుల వద్ద బాటిళ్లలో, కుండలలో నిలువ ఉన్న నీటిని ఎవ్వరు తాగవద్దని 108 టెక్నీషియన్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సాదోనిపల్లి గ్రామంలో ఎదునూరి సాంబయ్య తన మొక్కజొన్న పంట చేనుకు పురుగుల మందు కొట్టడానికి సోమవారం బాటిల్ నీటిలో మందు కలిపి పెట్టాడు. ఎండ తీవ్రత ఉండడంతో బాటిల్ను బావి వద్ద పెట్టి ఇంటికి వచ్చాడు. అదే గ్రామానికి చెందిన గొర్రెల కాపరి థైనంపల్లి ఐలయ్య గొర్రెలు కాపుకుంటూ వెళ్లి దాహం కావడంతో మంచి నీరు అనుకొని బాటిల్ లో నిల్వ ఉన్న నీటిని తాగాడు. దీంతో ఐలయ్య అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో గమనించిన చుట్టుపక్క రైతులు 108 కు సమాచారం అందించగా, 108 టెక్నీషియన్ శ్రీనివాస్, డ్రైవర్ రాజు ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వ్యవసాయ బావుల వద్ద రైతులు పురుగుల మందు కలిపిన నీటిని నిలువ చేసుకొని ఉంటారని, ఆ నీటిని ఎవరు తాగవద్దని, దీంతో ప్రాణం నష్టం జరిగే ప్రమాదం ఉందని టెక్నీషియన్ శ్రీనివాస్ తెలిపారు. దాహం వేస్తే బావిలోని నీటిని మాత్రమే తాగాలని సూచించారు.

అవకాశాలను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అవకాశాలు వాటంతట అవి రావని,వచ్చిన అవకాశలను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాలని,అపుడే దానికి సార్ధకత వస్తుందని ప్రముఖ స్త్రీవాద నాయకులు జ్యోతి, సుమాదేవి అభిప్రాయ పడ్డారు.తెలంగాణ రాష్ట్ర కవుల సంక్షేమ సంఘం,ఏకశిలా కరోకే క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన 12 వ సాహిత్య సంగీత సమ్మేళన కార్యక్రమం హనుమకొండలోని ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ జగదీష్ బాబు హాస్పిటల్ సెమినార్ హల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థల వ్యవస్థాపకులుసిరాజుద్దీన్,రాజకుమార్,విజయ్ కుమార్, పొడిశెట్టి విష్ణువర్ధన్, రేవతి, సుధారాణి, గాయకులు,కవులు, లక్ష్మినారాయణ, శ్రీమన్నారాయణ, రవి, కిషన్, చంద్ర ప్రభాకర్, రామేశ్వర చారి, సుధాకర్, శ్రీలత, స్వప్న, శిరీష, విజయ నిర్మల, రెహమాన్, ప్రియాంక, స్వరూప, శిల్ప, వకుళ, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నవతెలంగాణ-పాలకుర్తి

పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ పిలుపులో భాగంగా సోమవారం మాజీ సర్పంచులను పోలీసులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జరుపుల బాలు నాయక్, లావుడియా దేవా నాయక్ లు మాట్లాడుతూ చేసిన పనులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో భాస్కర్ రెడ్డి, సైదులు పాల్గొన్నారు.

మన హక్కులను మనమే కాపాడుకుందాం

ట్రెంగ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



మన హక్కులను మనమే కాపాడుకుందామని ట్రెంగ రాష్ట్ర అధ్యక్షుడు కొండమల్ల రవి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది ఉన్నతాధికారులు శాఖలో అందరం కలిసుందాం అంటూనే విడదేస్తున్నారు అని సంఘం బలపడకుండా చూస్తున్నారన్నారు. రెవెన్యూ నాన్ గెజిటెడ్ ఉద్యోగు లందరం అర్థం చేసుకొని మన సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని అని మన హక్కులను మనమే కాపాడుకోవాలని అన్నారు.

ఘనంగా కాంగ్రెస్ అధినేత సోనియా జన్మదిన వేడుకలు









నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సోనియా గాంధీ జన్మదిన వేడుకలను డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకు లు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, యూత్ కాంగ్రెస్, పట్టణ వార్డు అధ్యక్షులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, డాక్టర్ రాజమౌళి డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ గంగం నరసింహారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గణిపాక మహేందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జాఫర్‌షరీఫ్,జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదపాక రామచంద్రం, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనగామ : కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా లీగల్‌సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోనిగీతానగర్ లోని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కోర్టు ప్రాంగణంలోసీట్లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ గంగు నాగ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ కూరెళ్ళ శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రకటించి ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ లీగల్‌సెల్ నాయకులు బొట్ల వినోద్ కుమార్, చాట్ల నరసింగరావు, ఇట్టబోయిన జ్యోత్స్న, బిర్రు స్వప్న , ఎదునూరి రేఖ, కాడింగుల సౌమ్య , కాసర్ల పుష్ప ,చెరుకుచంద్రశేఖర్,బండి కర్నాకర్, బండి మధుసూదన్, పెండ్లి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

తరిగొప్పుల : మండల కేంద్రము లోని బస్ స్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగలబో యిన యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ జన్మదిన జరుపుకోవడం చాలా సంతోషాన్ని ఇస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కనకయ్య, నరసింహులు, సమ్మయ్య, బాలయ్య, శివన్న, ఎడ్ల నవీన్, మైకల్, సజన్ కుమార్,లూకా,అరుణ్, ఇంద్రారెడ్డి, సానాది పోశయ్య, శ్రీనివాస్, ప్రసాద్, రవి పాల్గొన్నారు.

కొడకండ్ల : సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆమె జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు మార్కెట్ డైరెక్టర్లు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ సహకారంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్ లతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ లు గడ్డం యాక సోమయ్య, కారుబోతుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ ఆదినారాయణ, జిల్లా నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, పెనుగొండ రమేష్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఐటి 5జి, వైర్‌లెస్ కమ్యూనికేషన్ టెక్నాలజీపై జిఐఎఎన్ కోర్సు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ఎన్ఐటి వరంగల్‌లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో 5జీ వైర్‌లెస్ కమ్యూనికేషన్ టెక్నాలజీ పై జిఐఏఎన్ కోర్సును సోమవారం ప్రారంభించారు. ఎన్ఐటి-వరంగల్ ఇంచార్జి-డైరెక్టర్ ప్రొఫెసర్ ఏ వేణు వినోద్, ఎన్ఐటి వరంగల్ జిఐఏఎన్ స్థానిక కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాసరావు, ఎన్ఐటివరంగల్‌లోని ఈసీఈ డిపార్ట్‌మెంట్ ఇంచార్జ్ హెచ్ఓడి ప్రొఫెసర్ ఎల్.ఆంజనేయులు, జిఐఏఎన్ కోర్సు కో-ఆర్డినేటర్ డాక్టర్ కల్పనానాయుడు, ప్రొఫెసర్ థర్మ్ రత్నరాజా, విదేశీ నిపుణులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ థర్మ్ రత్నరాజా ఈ కోర్సుకు రిసోర్స్ పర్సన్ వ్యవహరించగా, జిఐఏఎన్ కోర్సుకు ఎన్ఐటి వరంగల్ ఈసీఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కల్పనా నాయుడు కో-ఆర్డినేటర్ గ వ్యవహరించారు. భారతదేశం నలుమూలల నుండి పాల్గొనే 36 మంది ఈ జిఐఏఎన్ కోర్సు కోసం నమోదు చేసుకున్నారు.

అనంతరం ప్రొఫెసర్ ఎల్.ఆంజనేయులు మాట్లాడుతూ ఈసీఈ విభాగంలో జరుగుతున్న పరిణామాలు, 5జీ కమ్యూనికేషన్ టెక్నాలజీ పరిశోధన, అభివద్ధికి ఏవిధంగా దోహదపడుతోంది తెలిపారు. ప్రొఫెసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్ఐటివరంగల్ కి అనేక జిఐఏఎన్ కోర్సులు, స్పార్క్ ప్రాజెక్టులతో మంజూరు చేయబడ్డాయన్నారు. జిఐఏఎన్ కోర్సుల దశ-4 ఉపన్యాస సెషన్‌ల ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రారంభించిందని, ఇది జిఐఏఎన్ కోర్సుకు హాజరుకాని వ్యక్తులందరికీ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా, తమ వత్తిలో రాణించడానికి సమీప భవిష్యత్తులో విదేశీ నిపుణులతో పరిశోధన సహకారాన్ని కలిగి ఉండాలని కోర్సులో పాల్గొనే వారికి ప్రొఫెసర్ ఎ. వేణు వినోద్ సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | డిసెంబర్ 10 2024 | www.navatelangana.com

విద్యార్థులు సైన్స్ పై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-రాయపర్తి



విద్యార్థులు బయోలాజికల్ సైన్స్ పై అవగాహన పెంచుకోవాలని బయోలాజికల్ సైన్స్ ఫోరం సమన్వయకర్త రావుల భాస్కర్ రావు అన్నారు. సోమవారం తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులను, సృజనాత్మక శక్తిని పెంపొందించుటకు ఇలాంటి టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థి దశ నుండే బయోలాజికల్ సైన్స్ పట్ల అవగాహన ఉంటే ఆరోగ్యవంతమైన జీవనానికి కొనసాగించవచ్చున్నారు. సైన్స్ టాలెంట్ టెస్టులను జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు. నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయిలో సాయి వర్ధన్, వర్షిత్ రెడ్డి, తెలుగు మీడియంలో రామ్ చరణ్, వినయ్ కుమార్ లు ఎంపికైనట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రామిరెడ్డి, నాగార్జున, నరేందర్, రాధా, సుధాకరాచారి, పద్మశ్రీ, రమేష్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆశాల అక్రమ అరెస్టులను ఖండించండి

నవతెలంగాణ-నర్సంపేట

ఆశల అక్రమ అరెస్టులను ఖండించాలని బీఆర్ టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు కోరారు. సోమవారం ఒక ప్రకటనలో తెలుపుతూ ఆశాలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాంతి యుతంగా హైదరాబాద్ మహానగరంలో ధర్నా చేయడానికి వెళ్తుంటే అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆశ వర్కర్లను ధర్నాకు వెళ్లవద్దంటూ పోలీసులు బెదిరింపులకు పాల్పడుతున్నారని, మరో వైపు ఆశాలను సస్పెండ్ చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా పాలన అని చెప్పిన ప్రభుత్వం అరెస్టులతో బెదిరింపులు కొనసాగించడం సరికాదని వెంటనే అరెస్టు చేసిన ఆశాలను భేషరతుగా విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు.

స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చిన సోనియా గాంధీ

నవతెలంగాణ-నర్సంపేట



తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియా గాంధి నెరవేర్చి తెలంగాణ తల్లిగా నిరూపించారని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. పుట్టిన రోజు కేక్ కట్ చేసి సంబురాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా రామానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని నాడు సోనియా గాంధి గుర్తించి ఎన్నో ఆటంకాలు ఎదురైనా ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు, ఓబీసీ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్లు ఎలగంటి విజయకుమార్, ఓర్సు అంజలి, మలకల వినోద, మాజీ సర్పంచ్ చిలువేరు రజనీభారతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ పట్టణాధ్యక్షురాలు నూనె పద్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, చిలుకూరి జ్యోతి, ఇస్తావత్ పద్మబాయి, గాజుల రమేష్, నాడెం నగేష్, మోటం రవి కుమార్, బానాల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నియోజవర్గ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం

దోపిడికి గురవుతున్న రైతులు

ఎఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

నవతెలంగాణ-ఖానాపురం

ఆరుకాలం కష్టించి పండించిన రైతులను ప్రభుత్వం అన్యాయం చేస్తుందని, తాలు తరుగు పేరుతో రైతులను దోపిడీ చేస్తుందని ఎఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈసందర్భంగా వారు మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలులో రైతులకు పలు ఆంక్షలు విధించకుండా రైతు పక్షాన ఉండి రైతుకు అండగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి హంస రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుసుంబ బాబూరావు, మహమ్మద్ ఇస్మాయిల్, ఎఐసీటీయూ జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి గోనే రామచందర్, జిల్లా నాయకులు ఐతమ్ నాగేష్, పరిమళ గోవర్ధన్ రాజు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

సోనియా చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ - నెక్కొండ

తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాలవాంఛను నెరవేర్చి తెలంగాణ తల్లిగా, రాష్ట్ర ప్రధాతగా సోనియాగాంధీ చరిత్రలో నిలిచారని పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. నెక్కొండలో సోమవారం అంబేద్కర్ కూడలిలో సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఆమె చిత్రపటానికి పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం, కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, ఆవుల శ్రీనివాస్, బండి శివకుమార్, కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, బెజ్జంకి వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, సాయికృష్ణ, సుబ్బారెడ్డి, మహిపాల్ రెడ్డి, రత్నం, రమేష్ యాదవ్, ప్రశాంత్, తిరుమల్, శ్రీనివాస్, శ్రీకాంత్ నాయక్, తిరుపతిరెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు











నవతెలంగాణ - రాయపర్తి

తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోతు రమ్య నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి ఆర్టీసీ బస్ స్టాండ్ లో ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బేట బాబు, మండల ఉపాధ్యక్షుడు వల్లపు కుమార్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ.అఫ్రోజ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెరుకూరి నాగేశ్వర్ రావు, రాయపర్తి గ్రామ అధ్యక్షుడు మచ్చ రమేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంగెం:

సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోనీ అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగులోతు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టిపల్లి రమేష్, మండల సమన్వయ కమిటీ మెంబర్ ఆగపాటి రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండేటి రాజు, మండల సీనియర్ నాయకులు విలాసాగరం వెంకటేశ్వర్లు, నరసింహ నాయక్, లక్ష్మణ్ నాయక్, పులి సాంబయ్య, మహిళ అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్యరాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవిత, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గుండేటి శ్రీకర్, మందాడి అనిల్, గుండేటి రాజేష్, ఆగపాటి రామకృష్ణ, గోపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి:

తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ కి రాష్ట్ర ప్రజలు ఎప్పటికి రుణపడి ఉంటామని ఆమె చేసిన త్యాగం ఎంతో గొప్పదని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజక వర్గం సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ యాదవ్ అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్ లో సోమవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో భాగంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో సోనియా గాంధీ 78 వ జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పర్వత గిరి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట

మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్ధన్నపేట:

సోనియా గాంధీ జన్మదిన వేడుకలను వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు కర్ర మాలతి రెడ్డి, ఇల్లంద రాజరాజేశ్వర దేవస్థానం చైర్మన్ బుచ్చిమల్లు, మార్కెట్ డైరెక్టర్ ఎద్దు శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లె పాక సమ్మయ్య, అక్బర్, మాజీ సర్పంచ్ మరుపట్ల సాయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట:

వర్ధన్నపేట మండలంలో మాజీ యూపీపీ చైర్ పర్సన్ సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన సోనియాగాంధీ జన్మదిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈకార్యక్రమములో మున్సిపల్ కౌన్సిలర్స్ సమ్మెట సుదీర్, తుమ్మల రవీందర్, జిల్లా నాయకులు ఎండి ఆఫ్సర్, పట్టణ నాయకులు సిలివేరు శ్రీధర్ యాదవ్, ఎండి అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం

మండలంలో సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ముస్తఫా, మాజీ యూత్ అధ్యక్షులు సాగర్ రావు, మాజీ ఎంపీటీసీ వేణు, సెంటర్ ఇన్ చార్జ్ లు గిరగాని నర్సయ్య, చెడిపాక ఉపేందర్, గట్ల సుదర్శన్, సింగు రాజయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ లాలు పాషా, మాజీ వార్డ్ మెంబర్ షేక్ చాంద్ పాషా లతోపాటు పలువురు పాల్గొన్నారు.

పర్వతగిరి:

మండలం లోని జమాల్ పురం,సోమారం గ్రామాల్లో సోమవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భానోత్ భాస్కర్ నాయక్ జమాల్ పురం గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్, లచ్చు నాయక్, ఎస్.కె అక్బర్ పాషా, చల్ల వెంకన్న, చౌటపల్లి సొసైటీ డైరెక్టర్ శ్రీనగర్ శ్రీనివాస్, శ్యామల నాయక్, శ్రీనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గరికపాటి రామారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్వతగిరి:

రాష్ట్రం లో ఇందిరమ్మ రాజ్యాన్ని పునర్నిర్మాణం చేసే దిశగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం సోనియా గాంధీ 78 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రావు, టౌన్ అధ్యక్షులు కూసం రామచందర్, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు,ఆయా అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు, బీసీ సెల్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కాశిబుగ్గ:

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం 14వ డివిజన్ బాలాజీ నగర్ జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ లు హాజరై కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులిచేరు రాధాకృష్ణ, వివిధ శాఖల అధ్యక్షులు సొరం చిన్ని, కడెం కుమార్, త్రికోవెల శ్రీను, ఈర్ల రాజేందర్, మచ్చర్ల స్టాలిన్, లింగస్వామి పార్టీ నాయకులు సొరం అభిలాష్, పత్రి రాజేష్, ఖిల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు..